# సూర్య


జాతీయ తెలుగు దినపత్రిక

తెలుగు

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | గురువారం 28 నవంబర్, 2024 | సంపుటి : 03 / సంచిక : 301/ పేజీలు : 8 / వెల : రూ.5/-




తుఫాన్‌గా మారనున్న తీవ్ర వాయుగుండం..



## పరవాడ ప్రమాదంపై సీఎం చంద్రబాబు ఆరా..

విచారణకు ఆదేశం

బాధితులకు మెరుగైన వైద్యం అందించి ప్రాణాపాయం లేకుండా చూడాలి

- ప్రభుత్వ పరంగా అన్ని రకాలుగా వారికి సాయం చేయాలి
- బాధితులకు అందుతున్న సాయంపై జిల్లా యంత్రాంగం,
- సంబంధిత మంత్రులు స్వయంగా పర్యవేక్షించాలి
- ప్రమాద స్థలంలో సీసీ టీవీ ఫుటేజ్ సేకరిస్తున్నాం: కలెక్టర్
- రియాక్టర్ కమ్ రిసీవర్ ట్యాంక్ నుంచి లిక్విడ్ హెచ్‌సీఎల్ లీకైంది
- తొమ్మిది మంది కార్మికులకు శ్వాస, దగ్గు సమస్యలు వచ్చాయి

అనకాపల్లి జిల్లా పరవాడ జవహర్‌లాల్ నెహ్రూ ఫార్మాసిటీలోని మరో పరిశ్రమ నుంచి విషవాయువు లీకై కార్మికుడు మృతి చెందిన విషయం ఆలస్యంగా వెలుగు చూసింది.

**పరవాడ:** అనకాపల్లి జిల్లా పరవాడ జవహర్‌లాల్ నెహ్రూ ఫార్మాసిటీలోని మరో పరిశ్రమ నుంచి విషవాయువు లీకై కార్మికుడు మృతి చెందిన విషయం ఆలస్యంగా వెలుగు చూసింది. ఠాగూర్ ల్యాబొరేటరీస్ కంపెనీలో మంగళవారం విషవాయువు లీకై 9 మంది కార్మికులు అస్వస్థతకు గురయ్యారు. వారిని గాజువాకలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఒడిశాకు చెందిన కార్మికుడు అమిత్(22) మృతి చెందాడని, మరొకరి పరిస్థితి విషమంగా ఉందని కార్మిక సంఘాలు తెలిపాయి.

**బాధితులకు మెరుగైన వైద్యం అందించాలి: సీఎం చంద్రబాబు**

మరో వైపు ఠాగూర్ ల్యాబొరేటరీస్ ప్రమాద ఘటనపై సీఎం చంద్రబాబు ఆరా తీశారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించి ప్రాణాపాయం లేకుండా చూడాలని ఆదేశించారు. ప్రభుత్వ పరంగా అన్ని రకాలుగా వారికి సాయం చేయాలన్న ముఖ్యమంత్రి... బాధితులకు అందుతున్న సాయంపై జిల్లా యంత్రాంగం, సంబంధిత మంత్రులు స్వయంగా పర్యవేక్షించాలని సూచించారు.

**ప్రమాద స్థలంలో సీసీ టీవీ ఫుటేజ్ సేకరిస్తున్నాం: కలెక్టర్**

ఠాగూర్ ల్యాబ్స్ ప్రమాదంపై దర్యాప్తు జరుగుతోందని కలెక్టర్ విజయ్‌కృష్ణన్ తెలిపారు. రియాక్టర్

## ఆ ఒప్పందాలను....
# రద్దు చేస్తారా..?

నాన్‌స్టాప్ భేటీలతో బిజీబిజీగా ఏపీ డిప్యూటీ సీఎం

క్లారిటీ ఇచ్చిన ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్..

## రాష్ట్రానికి సంబంధించిన కీలక అంశాలపై చర్చలు

- ఎర్రచందనం అమ్మకాలు, ఎగుమతుల ప్రక్రియను సింగల్ విండో విధానానికి మార్చాలి
- అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించే 'ఈ -వేలం'లో మెరుగైన ఫలితాలు వస్తాయి
- గత ప్రభుత్వం అనేక అవకతవకలకు పాల్పడింది
- అదానీ సోలార్ ప్రాజెక్టు విషయంలో సీఎం చంద్రబాబు పరిశీలిస్తున్నారు
- అదానీ పవర్ విషయంలో లోతుగా పరిశీలించి నిర్ణయం తీసుకోవాలి
- ఈ విషయంలో అంతర్జాతీయ స్థాయిలో ఏం జరిగింది అన్నది తెలుసుకోవాలి
- బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న హింస చాలా బాధాకరం
- రూ.110 కోట్ల ఎర్ర చందనం దుంగలను కర్ణాటకలో దొరికితే, ఆ రాష్ట్రం అమ్మేసింది
- అదే ఎర్ర చందనం ఇతర దేశాల్లో దొరికితే తిరిగి తెప్పించుకోవచ్చు
- ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్‌కల్యాణ్..



ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో భేటీకి ముందు పవన్ కల్యాణ్ సంచలన వ్యాఖ్యలు చేశారు.. మీడియాతో మాట్లాడిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. గత ప్రభుత్వం అనేక అవకతవకలకు పాల్పడిందంటూ పేర్కొన్నారు. దీంతోపాటు.. ఆదానీ కేసు గురించి కూడా మాట్లాడారు..

ఢిల్లీ పర్యటనలో ఉన్న ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్‌కల్యాణ్.. నాన్‌స్టాప్ భేటీలతో బిజీబిజీగా గడుపుతున్నారు.. మంగళవారం కేంద్రమంత్రులు గజేంద్రసింగ్ షెకావత్, సీఆర్ పాటిల్, అశ్విని వైష్ణవ్, నిర్మలా సీతారామన్ ఇలా పలువురు నేతలతో భేటీ అయిన పవన్ కల్యాణ్.. రాష్ట్రానికి సంబంధించిన కీలక అంశాలపై చర్చలు జరిపారు.. కాగా.. పవన్ కల్యాణ్ బుధవారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో భేటీ కానున్నారు. దానికి ముందు పలువురు కేంద్ర మంత్రులతో భేటీ అవుతున్నారు. ఈ క్రమంలో కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి భూపేంద్ర యాదవ్‌ను పవన్‌కల్యాణ్ కలిశారు.. ఎర్రచందనం అమ్మకాలు, ఎగుమతుల ప్రక్రియను సింగల్ విండో విధానానికి మార్చాలని, దీని ద్వారా అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించే 'ఈ -వేలం'లో మెరుగైన ఫలితాలు వస్తాయని తెలియచేశారు. ఎర్రచందనం రక్షణ, స్మగ్లింగ్ నిరోధం, దుంగల అమ్మకం విషయంలో అనుసరిస్తున్న

## భారాస కాజేసిన భూముల వివరాలు
# బయటకు తీస్తాం

డిప్యూటీ సీఎం భట్టి

- రాష్ట్ర కాంగ్రెస్ నేతల మధ్య ఎలాంటి విభేదాలు లేవు
- మంత్రివర్గ విస్తరణపై పార్టీ నిర్ణయం తీసుకుంటుంది
- పసలేని విమర్శలతో ప్రతిపక్షాలకు ఎలాంటి ప్రయోజనం ఉండదు
- అభివృద్ధి చూసి ఓర్వలేక కొందరు కాకుల్లా అరుస్తున్నారు
- హైడ్రా, మూసీ విషయంలో ఆలోచన చేశాకే ముందుకు పోతున్నాం
- మూసీ విషయంలో హైకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం
- మూసీ నిర్వాసితులు వ్యాపారాలు చేసుకునేందుకు రుణ సదుపాయం కల్పిస్తాం

**హైదరాబాద్:** ధరణి పోర్టల్‌ను అడ్డుపెట్టుకొని భారాస నేతలు వేలాది ఎకరాల భూమిని కాజేశారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆరోపించారు. భారాస కాజేసిన భూముల వివరాలు బయటకు తీస్తామని స్పష్టం చేశారు. బుధవారం మీడియాతో ఆయన ఇష్టాగోష్టిగా మాట్లాడారు. "రాష్ట్ర కాంగ్రెస్ నేతల మధ్య ఎలాంటి విభేదాలు లేవు. మంత్రివర్గ విస్తరణపై పార్టీ నిర్ణయం తీసుకుంటుంది. పసలేని విమర్శలతో ప్రతిపక్షాలకు ఎలాంటి ప్రయోజనం ఉండదు. అభివృద్ధి చూసి ఓర్వలేక కొందరు కాకుల్లా అరుస్తున్నారు. హైడ్రా, మూసీ విషయంలో ఆలోచన చేశాకే ముందుకు పోతున్నాం. మూసీ విషయంలో



హైకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం. మూసీ నిర్వాసితులు వ్యాపారాలు చేసుకునేందుకు రుణ సదుపాయం కల్పిస్తాం" అని భట్టి విక్రమార్క తెలిపారు.



## త్వరలో సాగునీటి సంఘాలు, కో-ఆపరేటివ్ ఎన్నికలు

: సీఎం చంద్రబాబు

**సభ్యత్వ నమోదులో మొదటి పది స్థానాల్లో ఉన్న ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, నేతలను ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందించారు.**

**అమరావతి :** పార్టీ సభ్యత్వ నమోదులో మొదటి పది స్థానాల్లో ఉన్న ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, నేతలను ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందించారు. అనతికాలంలోనే సభ్యత్వాలను 52 లక్షలకు చేర్చడంపై హర్షం వ్యక్తం చేశారు. గత నెల 26న పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టగా.. ఇప్పటివరకు 52.45 లక్షల మంది సభ్యత్వం తీసుకున్నారని.. ఇదొక చరిత్ర అని అన్నారు. ఈ విషయంలో ప్రత్యేకంగా మంత్రి లోకేశ్‌ను చంద్రబాబు అభినందించారు. పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, పార్లమెంట్ నియోజకవర్గాల అధ్యక్షులు, గ్రామస్థాయి కార్యకర్తలతో సీఎం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. అన్ని విధాలుగా దెబ్బతిన్న రాష్ట్రాన్ని గాడినపెడుతూనే పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలకు నామినేటెడ్ పదవులు ఇచ్చామని గుర్తు చేశారు. సరైన వ్యక్తిని సరైన చోట ఉంచుతామన్న

..2వ పేజీలో

# ఇక అమరావతే శాశ్వతం..!!


చంద్రబాబు సర్కార్ మాస్టర్ ప్లాన్.. డైరెక్ట్ గెజిట్ వచ్చేలా ప్రయత్నాలు..

- రాజధాని అమరావతిలో అభివృద్ధి పనులు వేగం పుంజుకున్నాయి
- మంత్రి నారాయణ దగ్గరుండి రాజధాని పనులు పర్యవేక్షిస్తున్నారు
- భవిష్యత్తులో తలెత్తే అన్ని రకాల వివాదాలకు ముగింపు పలికేలా
- చట్టబద్ధమైన నిర్ణయం తీసుకునేలా కేంద్రంపై ఒత్తిడి తెస్తోంది ఏపీ ప్రభుత్వం
- ఇకపై ఏపీ రాజధాని అమరావతిపై ఎలాంటి అపోహలు లేకుండా ఉండేలా..
- శాశ్వత రాజధానిగా అమరావతే ఉండేలా ప్రయత్నాలు చేస్తోంది
- కేంద్రం నుంచి గెజిట్ రప్పించే యత్నాలు చేస్తున్నారు
- గెజిట్ అంశంపై పురపాలక శాఖ మంత్రి నారాయణ క్లారిటీ ఇచ్చారు
- రాజధాని నిర్మాణం రుణానికి కేంద్రం గ్యారంటీ...

2లో

ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటినుంచి రాజధాని అమరావతిలో అభివృద్ధి పనులు వేగం పుంజుకున్నాయి. మంత్రి నారాయణ దగ్గరుండి రాజధాని పనులు పర్యవేక్షిస్తున్నారు. ఈనేపథ్యంలోనే ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న ప్రత్యేక రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో భవిష్యత్తులో తలెత్తే అన్ని రకాల వివాదాలకు ముగింపు పలికేలా చట్టబద్ధమైన నిర్ణయం తీసుకునేలా కేంద్రంపై ఒత్తిడి తెస్తోంది ఏపీ ప్రభుత్వం. ఇకపై ఏపీ రాజధాని అమరావతిపై ఎలాంటి అపోహలు లేకుండా ఉండేలా.. శాశ్వత రాజధానిగా అమరావతే ఉండేలా ప్రయత్నాలు చేస్తోంది. గతంలో సమస్య మళ్లీ ఉత్పన్నం కాకుండా ఉండేలా కేంద్ర ప్రభుత్వం అధికారికంగా గెజిట్ విడుదల చేసేలా ప్రయత్నాలు మొదలుపెట్టారు సీఎం చంద్రబాబు. కేంద్రం నుంచి గెజిట్ రప్పించే యత్నాలు చేస్తున్నారు. గెజిట్ అంశంపై పురపాలక శాఖ మంత్రి నారాయణ క్లారిటీ ఇచ్చారు.

**రాజధాని నిర్మాణం రుణానికి కేంద్రం గ్యారంటీ...** రాష్ట్ర విభజన తర్వాత ఉమ్మడి రాజధాని గడువు జూన్2తో పూర్తైన నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాజధాని వివాదానికి ముగింపు పలకాలనే యోచనలో కేంద్ర ప్రభుత్వం ఉంది. ఇప్పటికే అమరావతి రాజధాని నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌లో ఈ ఏడాది దాదాపు 15వేల కోట్ల రుపాయలను అంతర్జాతీయ సంస్థల ద్వారా రుణంగా ఇప్పించేందుకు గ్యారంటీ ఇస్తోంది. విభజన చట్టం ప్రకారం ఉమ్మడి రాజధాని గడువు ముగియడంతో ఏపీ రాజధానిని నోటిపై చేయాలనే షరతు విధించే అవకాశమున్నట్టు




ఇకపై రాజధాని విషయంలో అపోహలు తొలగిపోయేలా ఏపీ ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. భవిష్యత్తులో ఇకపై ఎలాంటి అవరోధాలు లేకుండా చర్యలు తీసుకుంటోంది. రాజధానిపై కేంద్రం నుంచి గెజిట్ వచ్చేలా ప్రయత్నాలు ముమ్మరం చేస్తోంది ఏపీ ప్రభుత్వం.

# ఆ ఒప్పందాలను రద్దు చేస్తారా..?

(మొదటిపేజి తరువాయి) విధానాల మీద కేంద్ర మంత్రితో చర్చించారు. అయితే.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో భేటీకి ముందు పవన్ కల్యాణ్ సంచలన వ్యాఖ్యలు చేశారు.. మీడియాతో మాట్లాడిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. గత ప్రభుత్వం అనేక అవకతవకలకు పాల్పడిందంటూ పేర్కొన్నా రు. దీంతోపాటు.. ఆదానీ కేసు గురించి కూడా మాట్లాడా రు.. అదానీ సోలార్ ప్రాజెక్టు విషయంలో సీఎం చంద్రబాబు పరిశీలిస్తున్నారంటూ పేర్కొన్నారు. అదానీ పవర్ విషయంలో లోతుగా పరిశీలించి నిర్ణయం తీసుకోవాలన్నా రు. ఈ విషయంలో అంతర్జాతీయ స్థాయిలో ఏం జరిగింది అన్నది తెలుసుకోవాల్సి ఉందని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. బంగ్లాదే శ్‌లో హిందువులపై జరుగుతున్న హింస చాలా బాధాకర మని.. తీవ్ర ఆవేదన చెందుతున్నామంటూ పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. బంగ్లాదేశ్ ఏర్పడిందే భారత సైన్యం



త్యాగాలతో అని.. భారత్ లో మైనార్టీలను ఎలా చూస్తున్నాం, అక్కడ మైనార్టీ హిందువులను ఎలా చూస్తున్నారు..? అంటూ ఆవేదన వ్యక్తంచేశారు. పాలస్తీనాలో ఏదైనా జరిగితే స్పందించే ప్రముఖులు, బంగ్లాదేశ్‌లో జరిగే అంశాలపై ఎందుకు స్పందించరన్నారు. రూ.110 కోట్ల ఎర్ర చందనం దుంగలను కర్ణాటకలో దొరికితే, వాటిని ఆ రాష్ట్రం అమ్మేసిందని. అదే ఎర్ర చందనం ఇతర దేశాల్లో దొరికితే తిరిగి తెప్పించుకో వచ్చంటూ పేర్కొన్నారు.. నేపాల్ నుంచి కూడా అలాగే రప్పించామన్నారు.. విదేశాల విషయంలో ట్రీటీ ఉన్నట్టు పొరుగు రాష్ట్రాల్లో దొరికినప్పుడు ఎక్కడి నుంచి తెచ్చారో అక్కడికి చేరవేసే విధానం లేదని పేర్కొన్నారు. దీనిపై కేంద్ర పర్యావరణ శాఖ మంత్రితో మాట్లాడానని.. సొంత రాష్ట్రానికి అప్పగించేలా చర్యలు చేపట్టాలని కోరానని తెలిపారు.

## ఇక అమరావతే శాశ్వతం..!!

(మొదటిపేజి తరువాయి) తెలుస్తోంది. మరోవైపు రాజధాని అమరావతి నిర్మాణంలో భాగంగా పలు భవనాలకు టెండర్ల ప్రక్రియ కూడా పూర్తిచేశారు. 5 ఐకానిక్ టవర్లకు సంబంధించి డిజైన్ కాంట్రాక్ట్ నారిమన్ ఫాస్టర్ కంపెనీకి ఇచ్చినట్లు మంత్రి నారాయణ వెల్లడించారు. మరోవైపు అమరావతి పనులపై వరుస సుదీర్ఘ సమీక్షలు నిర్వహిస్తున్నారు సీఎం చంద్రబాబు. భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఉండేలా కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఏపీకి అమరావతే రాజధాని అని కేంద్ర ప్రభుత్వం నుంచి అఫీషియల్ గా గెజిట్ తెప్పించే ప్రయత్నం చేస్తున్నారు.


## పరవాడ ప్రమాదంపై సీఎం చంద్రబాబు ఆరా..

(మొదటిపేజి తరువాయి) కమ్ రిసీవర్ ట్యాంక్ నుంచి లిక్విడ్ హెచ్‌సీఎల్ లీకైందని వెల్లడించారు. తొమ్మిది మంది కార్మికులకు శ్వాస, దగ్గు సమస్యలు వచ్చాయని తెలిపారు. అస్వస్థతకు గురైన వారిని గాజువాకలోని పవన్‌సాయి ఆసుపత్రికి, ముగ్గురిని విశాఖ షీలానగర్‌లోని కిమ్స్ ఆసుపత్రికి తరలించినట్టు చెప్పారు. చికిత్స పొందుతూ అమిత్ అనే కార్మికుడు మృతి చెందాడని, మరో ఇద్దరు కార్మికులకు వెంటిలేటర్‌పై చికిత్స అందిస్తున్నారని పేర్కొన్నారు. ఆరుగురి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందన్నారు. ఘటనా స్థలాన్ని పరిశీలించాలని ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్‌ను ఆదేశించామని కలెక్టర్ వివరించారు. ప్రమాద స్థలంలో సీసీ టీవీ ఫుటేజ్ సేకరిస్తున్నామన్నారు.

## త్వరలో సాగునీటి సంఘాలు, కో-ఆపరేటివ్ ఎన్నికలు

**సీఎం చంద్రబాబు**

(మొదటిపేజి తరువాయి) మాటకు కట్టుబడి.. పార్టీ కోసం శ్రమించిన వారిని పదవుల్లో నియమిస్తున్నామని వెల్లడించారు. "గత అరాచక పాలనలో మన కార్యకర్తలు ప్రాణాలు,



ఆస్తులు పోగొట్టుకున్నారు. అయినా భయపడకుండా పోరాటం చేయడం వల్లే 57 శాతం ఓట్లతో 93 శాతం స్ట్రైక్‌రేట్‌తో కూటమి విజయం సాధించింది. కోల్పోయిన ఆ 11 స్థానాల్లోనూ స్వల్ప ఓట్లతేడాతో ఓడిపోయాం. కొత్తగా పొలిటికల్ గవర్నెన్స్ విధానం తీసుకొచ్చాం. పార్టీని ప్రభుత్వంతో అనుసంధానం చేసి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్దాం. కొద్ది రోజుల్లోనే సాగునీటి సంఘాలు, కో-ఆపరేటివ్ ఎన్నికలు జరగనున్నాయి. వీటిల్లోనూ కూటమి అభ్యర్థులే విజయం సాధించేలా పని చేయాలి. రాజంపేట, కుప్పం, కళ్యాణదుర్గం, పాలకొల్లు, ఆత్మకూరు, మంగళగిరి, కనిగిరి, కోడూరు, వినుకొండ, కావలి నియోజకవర్గాలు టాప్ 10లో ఉన్నాయి. అక్కడి నాయకత్వాన్ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా. రోడ్ల మరమ్మతులకు రూ.1400 కోట్లు మంజూరు చేశాం. సంక్రాంతి నాటికి రాష్ట్రంలో ఎక్కడా రోడ్లపై గుంతల్లేకుండా చేస్తాం. యువతకు ఉద్యోగ కల్పనే ప్రధాన లక్ష్యంగా ముందుకెళ్తున్నాం. మనం చేసే రాజకీయం కేవలం ప్రజల కోసమే. ప్రజలను చైతన్యపరుస్తూ మనం చేస్తున్న మంచి కార్యక్రమాలను వారికి వివరించాలి. మనది సంక్షేమానికి పెద్ద పీట వేసే ప్రభుత్వం. అధికారాన్ని అడ్డంపెట్టుకుని తప్పులు చేసిన వారికి చట్టపరంగా శిక్షలు పడేలా చేస్తాం. త్వరలోనే రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూసమస్యలు పరిష్కరిస్తాం"అని చంద్రబాబు తెలిపారు.

## దడపుట్టిస్తోన్న తుఫాన్.. బాబోయ్.!

**ఏపీలో ఉరుములతో అతి భారీ వర్షాలు..**

**నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం గత 6 గంటల్లో గంటకు 13 కిలోమీటర్ల వేగంతో ఉత్తర వాయవ్య దిశగా కదులుతూ ఈ రోజు 27 నవంబర్ 2024 భారత కాలమానం ప్రకారం ఉదయం 08.గం.30 ని .లకు,ఉత్తర అక్షాంశం 8.5ళీ, తూర్పు రేఖాంశం 82.3ళీవద్ద కేంద్రీకృతమై ఉంది.**



నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం గత 6 గంటల్లో గంటకు 13 కిలోమీటర్ల వేగంతో ఉత్తర వాయవ్య దిశగా కదులుతూ ఈ రోజు 27 నవంబర్ 2024 భారత కాలమానం ప్రకారం ఉదయం 08.గం.30 ని .లకు ,ఉత్తర అక్షాంశం 8.5ళీ, తూర్పు రేఖాంశం 82.3ళీవద్ద కేంద్రీకృతమై ఉంది. ఇది ట్రింకోమలీ(శ్రీ లంక )కి తూర్పు ఆగ్నేయంగా 120 కి.మీ, నాగపట్టణానికి ఆగ్నేయంగా 370 కి.మీ., పుదుచ్చేరికి ఆగ్నేయంగా 470 కి.మీ, చెన్నైకి దక్షిణ ఆగ్నేయంగా 550 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఇది ఉత్తర వాయవ్య దిశగా కదిలే అవకాశాలు మరింత ఎక్కువగా వున్నాయి. రాగల 12 గంటల్లో మరింత బలపడి తుఫానుగా మారే అవకాశం ఉంది. ఆ తర్వాత రెండు రోజులలో ఈ తుఫాను,శ్రీలంక తీరం చుట్టూ కదులుతూ, ఉత్తర వాయవ్య దిశగా తమిళనాడు తీరం వైపు ప్రయాణిస్తుంది.

## గుండె నొప్పి నివారణకు క్యాప్సూల్

**పేటెంట్ దక్కించుకున్న బాపట్ల వాసి**

గుండె నొప్పితో చాలా మంది ప్రాణాలు కోల్పోతున్నారు. ముఖ్యంగా తెల్లవారుజామున గుండె నొప్పితో చనిపోతున్న వారి సంఖ్య ఎక్కువగా ఉంది. తెల్లవారుజామున గుండెనొప్పి



నివారణకు క్యాప్సూల్ రూపొందించిన బాపట్ల వాసికి పెటెంట్ దక్కింది.గుండె నొప్పి కారణంగా ప్రపంచ వ్యాప్తంగా అత్యధిక శాతం మంది ప్రాణాలు కోల్పోతున్నారు. గుండెనొప్పికి కారణాలు కనుగొని చికిత్స చేసేందుకు అనేక విధానాలను అమలు చేస్తున్నారు. అయితే సాధారణంగా గుండెనొప్పి తెల్లవారు జామున వస్తున్నట్లు గుర్తించారు. ఇందుకు ప్రత్యేక మందులను కనుగొన్నారు. అయితే అవి గుండెనొప్పిని తగ్గించేందుకు సమర్థవంతంగా పనిచేయడం లేదన్న విషయాన్ని గుర్తించి అందుకు తగిన విధంగా క్యాప్సూల్‌ను రూపొందించిన బాపట్ల వాసికి పెటెంట్ దక్కింది. తెల్లవారుజామున గుండె నొప్పి రావడానికి ప్రధాన కారణం కాటెకోలమైన్%ొ%. మానసిక, శారీరక ఒత్తిళ్లకు లోనైనప్పుడు కాటెకోలమైన్ విడుదలవుతున్నట్లు గుర్తించారు. అయితే కాటెకోలమైన్‌ను సమర్థవంతంగా ఎదుర్కొనే మందులు కూడా ఉన్నాయి. కాటెకోలమైన్‌ను ఎదుర్కొనేందుకు డిల్టియాజెమ్ హైడ్రోక్లోరైడ్, ప్రొప్రానాలోల్ హైడ్రోక్లోరైడ్ మందులను ఉపయోగిస్తున్నారు. అయితే ఇవి తీసుకున్న కొద్దీ గంటల్లోనే శరీరంలోకి విడుదల అవుతాయి. కానీ కాటెకోలమైన్ మాత్రం తెల్లవారుజామునే విడుదల అవుతోంది. దీంతో మందు తీసుకున్న కాటెకోలమైన్ కారకాన్ని సమర్థవంతంగా ఎదుర్కోలేకపోతుంది. దీంతో తెల్లవారుజామున గుండెనొప్పితో చనిపోయే వారి సంఖ్య పెరుగుతోంది. ఈ నేపథ్యంలోనే బాపట్ల ఫార్మసీ కాలేజ్‌కు చెందిన ప్రొఫెసర్ సాయి కిషోర్, పరిశోధన విద్యార్థులు వంశీక్రిష్ణ, వాణీ ప్రసన్నలతో కలిసి ఒక క్యాప్సూల్‌ను తయారు చేశారు. డిల్టియాజెమ్ హైడ్రోక్లోరైడ్, ప్రొప్రానాలోల్ హైడ్రోక్లోరైడ్ మందులను పిల్లెట్ల రూపంలోకి మార్చి వాటిని జీరో సైజ్ క్యాప్సూల్లో నింపారు. ఈ క్యాప్సూల్ కు హైడ్రోజెల్ ప్లగ్ ను అమర్చారు. ఈ ప్లగ్ క్యాప్సూల్ తీసుకున్న ఐదు గంటల తర్వాత మందును విడుదల చేస్తోంది. దీంతో రాత్రి తొమ్మిదిగంటల సమయంలో భోజనం తిన్న తర్వాత క్యాప్సూల్ తీసుకొంటే రాత్రి రెండు గంటల తర్వాత క్రమంగా మందు విడుదల అవుతోంది. దీంతో తెల్లవారుజామునే విడుదలయ్యే కాటెకోలమైన్‌ను ఈ మందులు సమర్థవంతంగా ఎదుర్కొంటాయి. తద్వారా తెల్లవారుజామున వచ్చే గుండెనొప్పి మరణాలను తగ్గించవచ్చు. ఈ క్యాప్సూల్ రూపొందించిన వీరికి పెటెంట్ కూడా దక్కింది. ఈ నెల 25న పెటెంట్‌ను కేంద్ర ప్రభుత్వం అందజేసింది. దీంతో వీరిని బాపట్ల ఎడ్యుకేషన్ ట్రస్ట్‌కు చెందిన పలువురు అభినందించారు.

## తుఫాన్‌గా మారనున్న తీవ్ర వాయుగుండం..

**ఏపీలోని ఈ జిల్లాలకు బిగ్ అలెర్ట్**

**శనివారం(30వ తేది) వరకు మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్ళరాదని అధికారులు సూచించారు. దక్షిణకోస్తా తీరం వెంబడి గంటకు 55-65 కి.మీ గరిష్టంగా 75 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీస్తాయన్నారు. లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.**

ఐఎండి సూచనల ప్రకారం తీవ్రవాయుగుండం గడిచిన 6 గంటల్లో గంటకు 10 కి.మీ వేగంతో ఉత్తర-వాయువ్య దిశగా కదులుతూ ప్రస్తుతానికి ట్రింకోమలీకి తూర్పుగా 1100



కిమీ, నాగపట్నానికి ఆగ్నే యంగా 350 కి.మీ, పుదుచ్చేరికి ఆగ్నేయంగా 450 కి.మీ, చెన్నైకి ఆగ్నేయంగా 530 కి.మీ దూరంలో కేంద్రీకృతమైం దని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ తెలిపా రు. ఇది ఉత్తర-వాయువ్య దిశగా కదులుతూ బుధవారం రాత్రికి తుపానుగా బలపడే అవకాశం ఉందని వెల్లడించారు. ఆ తదుపరి 2 రోజులలో ఉత్తర-వాయువ్య దిశగా కదులుతూ శ్రీలంక తీరాన్ని దాటి తమిళనాడు తీరం వైపు వెళ్ళేందుకు అవకాశం ఉందన్నారు. దీని ప్రభావంతో గురు,శుక్ర,శనివారాల్లో (28-30) కోస్తాంధ్రలో అక్కడక్కడ భారీ నుంచి అతిభారీ వర్షాలు, రాయలసీమలో అక్కడక్కడ భారీవర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. ఈ మూడు రోజులు మిగిలినచోట్ల విస్తారంగా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని వివరించారు. భారీ వర్షాల నేపథ్యంలో వరి కోతలు, ఇతర వ్యవసాయ పనుల్లో రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రైతులు పంట పొలాల్లో నిలిచే అదనపు నీటిని బయటకు పోయేలా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. పండించిన ధాన్యాన్ని సురక్షిత ప్రదేశాలలో ఉంచాలని, ఉద్యానవన పంట మొక్కలు/చెట్లు పడిపోకుండా నిలబడేందుకు కర్రలు/బాదులతో సపోర్ట్ అందించాలని కోరారు. రానున్న నాలుగు రోజులు వాతావరణం క్రింద విధంగా ఉండే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ వివరించారు.

**నవంబర్ 28, గురువారం:** నెల్లూరు, శ్రీ సత్యసాయి, వైఎస్ఆర్, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లోని కొన్నిప్రాంతాల్లో మోస్తరు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ౧ కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, కృష్ణా జిల్లాల్లోని కొన్నిప్రాంతాల్లో తేలికపాటి నుండి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉంది. ౧ అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, గుంటూరు, బాపట్ల మరియు ప్రకాశం జిల్లాల్లోని కొన్నిప్రాంతాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉంది.

**నవంబర్ 29, శుక్రవారం :** ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు, వైఎస్ఆర్, అన్నమయ్య, తిరుపతి జిల్లాల్లోని కొన్నిప్రాంతాల్లో భారీ నుండి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ౧ కాకినాడ, అనకాపల్లి మరియు విశాఖపట్నం జిల్లాల్లోని కొన్నిప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ౧ శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, గుంటూరు మరియు బాపట్ల జిల్లాల్లోని కొన్నిప్రాంతాల్లో తేలికపాటి నుండి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉంది.

**నవంబర్ 30,శనివారం :** నెల్లూరు, అనంతపురం, శ్రీ సత్యసాయి, వైఎస్ఆర్, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లోని కొన్నిప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ౧ శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురంమన్యం, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, గుంటూరు, బాపట్ల, పల్నాడు, నంద్యాల, అనంతపురం మరియు శ్రీ సత్యసాయి జిల్లాల్లోని కొన్నిప్రాంతాల్లో తేలికపాటి నుండి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉంది.

**డిసెంబర్ 1, ఆదివారం :** శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, కాకినాడ, కోనసీమ, ప్రకాశం, నెల్లూరు, నంద్యాల, అనంతపురం, శ్రీ సత్యసాయి, వైఎస్ఆర్, అన్నమయ్య, చిత్తూరు మరియు తిరుపతి జిల్లాల్లోని కొన్నిప్రాంతాల్లో మోస్తారు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ౧ అల్లూరి సీతారామ రాజు, అనకాపల్లి, కృష్ణ, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, మరియు ఏలూరు జిల్లాల్లోని కొన్నిప్రాంతాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు.

## సముద్రంలో ఛేజింగ్ సీన్ కాకినాడలో సింగం-2 సీన్ రిపీట్

పైన వీడియోలో మీరు చూస్తున్న షిప్పులో పీడీఎస్ బియ్యం తరలిస్తున్నారు అక్రమార్కులు. ఈ ఓడలో 5కంటైనర్లు ఉన్నాయి. కంటైనర్లలో మొత్తం 38 వేల టన్నుల బియ్యం రవాణా చేస్తున్నారు. ఇందులో 640 టన్నుల రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్నారు. షిప్పులో పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా తరిస్తున్నారన్న సమాచారం అందుకున్న కలెక్టర్, రెవెన్యూ అధికారులతో కలిసి యాంకరేజ్ పోర్ట్‌కు వెళ్లారు. అక్కడ కస్టమ్స్ అధికారులతో కలిసి స్టెల డెల్ షిప్పులో బియ్యాన్ని తరలిస్తోన్న ఓడను వెంబడించారు. సినీఫక్కీలో సముద్రంలో ఛేజింగ్ చేశారు. ఓడను సముద్రంలోనే అడ్డగించి తనిఖీలు చేశారు. స్పాట్ లోనే కెమికల్స్‌తో టెస్ట్ చేసి 640 టన్నుల రేషన్ బియ్యాన్ని గుర్తించారు. ఆ షిప్పును గొలుసులతో కస్టమ్స్ అధికారుల బోట్‌లకు జతచేసి పోర్ట్‌కు తీసుకొచ్చారు. పీడీఎస్ బియ్యం అక్రమ తరలింపుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు కలెక్టర్ సగిలి సన్మోహన్.

## రాజ్యసభకు నాగబాబు..? రేసులో కీలక నేతలు..

**సీఎం చంద్రబాబు నిర్ణయంపై ఉత్కంఠ**

**ఆంధ్రప్రదేశ్ కూటమి నేతల్లో రాజ్యసభ రేస్ మొదలైంది. ఈ పంపకం ఎలా జరగబోతోంది..? తెలుగుదేశం పార్టీయే ఈ మూడు స్థానాలనూ తీసుకుంటుందా..? లేక జనసేన, బీజేపీలతో షేర్ చేసుకుంటుందా..? గతంలో 2014 ఎన్నికల తర్వాత ఏపీలో బీజేపీతో కలిసి అధికారం పంచుకున్నప్పుడు ఆ పార్టీకి రెండు రాజ్యసభ సీట్లను ఇచ్చింది.. అనే చర్చ నడుస్తోంది.**

ఆంధ్రప్రదేశ్ కూటమి నేతల్లో రాజ్యసభ రేస్ మొదలైంది. ముగ్గురు వైసీపీ రాజ్యసభ సభ్యుల రాజీనామాతో ఖాళీ అయిన స్థానాలకు ఉపఎన్నిక నోటిఫికేషన్ జారీ చేసింది ఎలక్షన్ కమిషన్. దాంతో, కూటమి పార్టీల మధ్య వేడి రాజుకుంది. మరి, మూడు సీట్లను సమానంగా ముగ్గురూ పంచుకుంటారా? లేక లెక్కల ప్రకారం ముందుకెళ్తారా?. అసలు, రాజ్యసభ రేస్‌లో ఎవరున్నారు?. ఏ పార్టీ నుంచి ఎవరు సీటు ఆశిస్తున్నారనేది హాట్ టాపిక్ గా మారింది.. ఏపీలో రాజ్యసభ రేస్ ఉత్కంఠ రేపుతోంది. రాజ్యసభ సభ్యత్వం కోసం పోటీపడుతున్నారు కూటమి నేతలు.. అయితే, మూడు స్థానాల్లో ఒకటి టీడీపీకి దాదాపు ఖరారైనట్టు చెబుతున్నారు.. మిగతా రెండు సీట్లలో ఒకటి జనసేనకు ఇచ్చే అవకాశం ఉందని.. మూడో స్థానం కోసం టీడీపీ, బీజేపీ మధ్యే పోటీ ఉందని అంటున్నారు. ఇక.. టీడీపీ నుంచి బీద మస్తాన్‌రావు, సానా సతీష్, కంభంపాటి రామ్మోహన్‌రావు, గల్లా జయదేవ్ పోటీపడుతున్నట్టు సమాచారం..! అలాగే, జనసేన నుంచి నాగబాబు.. బీజేపీ నుంచి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి రేస్‌లో ఉన్నట్టు చెబుతున్నారు. అయితే.. ఖాళీ అయిన మూడు స్థానాల్లో రెండింటికి నాలుగేళ్ల చొప్పున పదవీకాలం ఉండగా.. ఒక్కదానికి మాత్రం కేవలం రెండేళ్ల టర్మ్ మాత్రమే మిగులుంది. దాంతో, నాలుగేళ్లు పదవీకాలం ఉన్న సీట్ల కోసమే పోటీ ఎక్కువగా కనిపిస్తోంది. నాలుగేళ్ల టర్మ్ ఉన్న సీట్లలో ఒకటి టీడీపీకి ఖరారైందట. రీసెంట్‌గా రాజ్యసభకు రాజీనామా చేసిన బీద మస్తాన్‌రావే.. మళ్లీ ఈ సీటును దక్కించుకోబోతున్నట్టు సమాచారం.

# విద్యార్థులు ఎగిరి గంతేసే వార్త..

**ఏపీ, తెలంగాణలోని స్కూళ్లకు డిసెంబర్ సెలవులు ఇవే**

**విద్యార్థులు ఎగిరి గంతేసే వార్త.. ఏపీ, తెలంగాణలోని స్కూల్స్‌కు డిసెంబర్ సెలవులు ఇవిగో మీకోసమే.. నార్మల్ హాలిడేస్‌తో పాటు పండుగ సెలవులు ఏయే తేదీల్లో ఉన్నాయో ఇప్పుడు తెలుసుకుందామా..**

దసరా నుంచి పాఠశాలలకు సెలవుల సీజన్ స్టార్ట్ అయినట్లే భావిస్తారు పిల్లలు. అక్టోబర్ తర్వాత నవంబర్ అంతా బడికి వెళ్లిన స్టూడెంట్స్ కు డిసెంబర్ మళ్లీ సెలవుల సంతోషాన్ని తీసుకొచ్చిందనే చెప్పాలి. డిసెంబర్ నెలలో దాదాపు 9 రోజులు హాలీడేస్ వస్తున్నాయి. అందులో 7 పక్కా కాగా.. రెండు మాత్రం కొన్ని స్కూల్స్ వాటి ప్రాధాన్యతను బట్టి ఇచ్చుకునే ఛాన్స్ ఉంది. ఇక మిషనరీ స్కూల్స్ మాత్రం 10 రోజులు హాలీడేస్ వస్తున్నాయి. డిసెంబర్ నెలలో స్కూల్ పిల్లలకు ఎగిరి గంతేసేలా సెలవులు వస్తున్నాయి. క్రిష్టమస్ పండుగతో మిషనరీ స్కూల్స్ అదనంగా హాలీడేస్ ఉన్నాయి. సాధారణ పాఠశాలలకు 5 ఆదివారాలతో పాటు రెండు క్రిష్టమస్ హాలీడేస్ ఉన్నాయి. కొన్ని ప్రాంతాల్లో క్రిష్టమస్ తర్వాతి రోజు కూడా హాలీడేస్ ను పాఠశాలలు ఇస్తాయి, దీంతో 8 రోజులు డిసెంబర్ నెలలో పాఠశాలలు మూతపడనున్నాయి. డిసెంబర్ 6వ తేదీన మతపరమైన




స్కూల్క్ కొన్ని పాఠశాలలను ఏరియాను బట్టి మూసివేసే ఛాన్స్ ఉంది. ఇక క్రిష్టమస్ సందర్భంగా విద్యాశాఖ అకాడమిక్ కాలేండర్ లోనే మిషనరీ స్కూల్స్ కు 5 రోజులు సెలవులు ప్రకటించారు. డిసెంబర్ 23 నుంచి డిసెంబర్ 27 వరకు విద్యాశాఖ మిషనరీ పాఠశాలలకు సెలవులు మంజూరు చేసింది. మరో ఐదు ఆదివారాలు డిసెంబర్ నెలలో ఉన్నాయి, మొత్తం 10 రోజులు మిషనరీ స్కూల్స్ విద్యార్థులకు సెలవులు రానున్నాయి. దసరా తర్వాత పిల్లలంతా సంక్రాంతి హాలీడేస్ కోసం ఆశగా ఎదురుచూస్తుంటారు. కానీ సంక్రాంతికి ముందే డిసెంబర్ లో అధిక సెలవులు రావడంతో బడి పిల్లల సంతోషం అంతా ఇంతా కాదు. జనవరిలో సాధారణ పాఠశాలలకు సంక్రాంతికి 5 రోజుల హాలీడేస్ విద్యా శాఖ ఇచ్చింది. జనవరి 13 నుంచి జనవరి 17 వరకు సంక్రాంతి సెలవులు రానున్నాయి. మొత్తంగా సెలవుల సందడి రెండు నెలల పాటు కొనసాగునుండగా.. ఆ తర్వాత పరీక్షల మోడ్ లో విద్యార్థులు వెళ్లనున్నారు.

### మండలంలో రెగ్యులర్ ఆధార్ సెంటర్‌ను

# నియమించాలి

**ఇంఛార్జి ఎంపీడీవోకు వినతి పత్రం అందించిన ఎస్డీపీఐ**


**హొళగుంద నవంబర్ 27సూర్య న్యూస్:** మండలంలో రెగ్యులర్ ఆధార్ సెంటర్ ను నియమించాలని మండల ఎస్ డి పి ఐ ఆలూరు అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి ఎన్.సుబాన్, ఉపాధ్యక్షులు కె.అబ్దుల్ రెహమాన్ లు స్థానిక ఎంపీడీవోకు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హొళగుంద మండలంలో మొత్తం 16 పంచాయతీలలో 26 గ్రామాలు కలిగిఉన్నా కూడా ఒకటి కూడా రెగ్యులర్ ఆధార్ సెంటర్ లేదనీ, ఆధార్ కార్డులో మార్పులు చేర్పులు కొరకు ఆదోని లేదా ఆలూరుకు వెళ్లాల్సిన పరిస్థితి ఉందని ఎద్దేవ చేశారు.ఇక్కడ నుండి అక్కడికి వెళ్లినా కూడా ఒక్క రోజుల్లో పని జరగక ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం సచివాలయంలో రెండు మూడు నెలకొకసారి ఆధార్ కార్డు క్యాంపులు పెడుతున్నా ప్రజలకు అవగాహన కల్పించడంలో అధికారులు విఫలమవుతున్నారనీ ,దీని ద్వారా రోజులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. అంతేకాక ఆధార్ కార్డు క్యాంప్ లో 100% అర్జీలు వస్తే సచివాలయంలో 30% వరకే పరిష్కరిస్తున్నారని మండిపడ్డారు.సమస్య ఉందనీ, నెట్వర్క్ రావడం లేదని సమస్యగా వుందని చెబుతూ కాలాయాపన చేస్తూ ప్రజలకు అంతరాయంగా ఆధార్ సేవలను కొనసాగిస్తున్నారని అన్నారు. అందువలన 100% పరిష్కార దిశగా హొళగుంద మండలంలో రెగ్యులర్ ఆధార్ సెంటర్ స్థానిక ఎంపిడిఓ ఆఫీస్ లో కాని, స్థానిక మీసేవ కేంద్రాల ద్వారా కానీ ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తనయుడు ఈసా, ఎస్డీపీఐ ఆలూరు కార్యదర్శి ఎం హఫీజ్ ,కమిటీ సభ్యులు వజిద్, రహమతుల్లా, అస్లాం,ఫాజిల్, బాషా, జఫ్రుల్ల తదితరులు పాల్గొన్నారు.



### సీఎం పర్యటన ప్రదేశాన్ని పరిశీలించిన

# జిల్లా కలెక్టర్ -ప్రభుత్వ విప్

**రాయదుర్గం నవంబర్ 27 సూర్య న్యూస్** పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో 30వ తేదీన శుక్రవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, పాల్గొంటున్నారని, ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు పేర్కొన్నారు. బుధవారం బొమ్మనహాళ్ మండ లం లోని నేమకల్లు గ్రామంలో సీఎం చంద్రబాబు పర్యటన ప్రదేశాన్ని జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు పరిశీలించారు. సీఎం పర్యటన ఏర్పాట్లపై, అధికారులతో సమీక్షించారు. సీఎం హెలిపాడ్ గ్రౌండ్ అధికారులతో కలిసి పరిశీలించారు, సీఎం పర్యటన ఏర్పాట్లపై అధికారులతో చర్చించి ఏర్పాట్లలో ఎటువంటి లోటు,పాట్లు లేకుండా జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్, ఎమ్మెల్యే అధికారులకు సూచించారు, అనంతరం ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు మాట్లాడుతూ, ప్రతినెల పింఛన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఈ నెల పింఛన్ల పంపిణీ సిఎం చంద్రబాబు నాయుడు రాయదుర్గాన్ని ఎంపిక చేసినట్లు తెలిపారు. స్వయంగా పింఛన్ లబ్ధిదారులకు సీఎం చేస్తారన్నారన్నారు. పింఛన్ల పంపిణీ అనంతరం నేమకల్లు ఆంజనేయ స్వామి గుడి ఎదురుగా గ్రామ సభ పేరుతో ప్రజా వేదిక నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ గ్రామసభలో కేవలం అదే గ్రామానికి సంబంధించిన ప్రజలు, గ్రామ పెద్దలు మాత్రమే పాల్గొంటారని తెలిపారు. ఆ గ్రామంలో తెదేపా హయంలో జరిగిన అభివృద్ధి జరగబోయే అభివృద్ధిపై, జీవన ప్రమాణాలు మెరుగుపరచడానికి గల నిర్ణయాలు తీసుకుని గ్రామస్తులు, ప్రజలతో నేరుగా చర్చించి గ్రామస్తులు చెప్పే అభివృద్ధి విషయాలపై అధికారులతో సీఎం చర్చించి ఆదేశాలు జారీచేస్తామన్నారు.





# బాల్య వివాహాలు లేని దేశం కావాలి

**ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి శ్రావణి**

**ఎన్టీఆర్ బ్యూరో నవంబర్ 27 సూర్య న్యూస్** జగ్గయ్యపేట మండల లీగల్ సెల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక విజ్ఞాన్ విద్యాసంస్థల లో హై స్కూల్ విద్యార్థులకు పలు రకాల చట్టాలపై అవగాహనా సదస్సు నిర్వహించటం జరిగింది.



ముఖ్య అతిధులుగా పాల్గొన్న ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి శ్రావణి మరియు అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి శోభారాణి పాల్గొన్నారు.ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి శ్రావణి మాట్లాడుతూ బాల్య వివాహాలను అరికట్టాల్సిన భాద్యత మైనారిటీ తీరని బాలబాలికలకు వారి తల్లిదండ్రులకు స్కూల్ యాజమాన్యాలతో పాటు సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరి పై ఉందని వాటి వలన కలిగే అనర్థాలపై అవగాహన కలిగి ఉండాలని 8, 9, 10 తరగతుల విద్యార్థులకు తెలియజేసారు.బాల్య వివాహాలు జరిపినట్లయితే ఇరుపక్షాల తల్లిదండ్రులకు వివాహం జరిపే పురోహితుడు పైన కూడా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేసారు. అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి శోభారాణి మాట్లాడుతూ బాలికలు వివిధ ప్రదేశాలలో ఎదుర్కొను లైంగిగ వేధింపులను ఎలా ఎదుర్కోవాలి తమను తాము ఎలా కాపాడుకోవాలి అనే విషయాలను మరియు పోక్సో చట్టం గురించి విద్యార్థులకు తెలియజేసారు. స్కూల్ డైరెక్టర్ తన్నీరు సుధారాణి మాట్లాడుతూ బాల్య వివాహాలను అరికట్టటానికి తమ విద్యార్థులతో పాటు తల్లిదండ్రులను కూడా చైతన్య పరుస్తామని, ఏదైనా జరుగుతున్నట్లు తమ దృష్టికి వస్తే తప్పనిసరిగా అడ్డుకుంటామని రేపటి ఆరోగ్యకరమైన సమాజం కోసం మండల లీగల్ సెల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో ఎంతో ఉన్నత హోదాలో ఉన్న న్యాయమూర్తులు ఇటువంటి అవగాహన సదస్సు ఏర్పాటు చేయటం, దానికి తమ విద్యాసంస్థను ఎంచుకోవటం చాలా సంతోషంగా ఉందని తెలియజేసారు. అనంతరం విద్యార్థులతోను, ఉపాధ్యాయులతోను బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు అన్నెపాగ సుందరరావు , మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షులు పి.సత్యశ్రీనివాస్ న్యాయవాదులు బూడిద నరసింహారావు దాసరి నాగేశ్వరరావు, దేసింగు రాజు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# విద్య బలోపేతానికే ఉద్దీపకం వర్క్ బుక్

**ఆశ్రమ పాఠశాల జిపిఎస్ పాఠశాలల్లో చదువుతున్న గిరిజన విద్యార్థులకు ఇంగ్లీష్, గణితంలో కనీస సామర్థ్యాలు లేవని గుర్తింపు**

**ఉద్దీపకం వర్క్ బుక్స్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే, ఐటీడీఏ పీఓ**

**మణుగూరు నవంబర్ 27 సూర్య న్యూస్:** గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాల జిపిఎస్ పాఠశాలల్లో చదువుతున్న గిరిజన విద్యార్థిని విద్యార్థుల ఇంగ్లీష్, గణితంలో కనీస సామర్థ్యాలు ఇంగ్లీషులో చదవడం రాయడం గణితంలో చతుర్విధ ప్రక్రియలు చేసి విద్య పరంగా విద్యార్థులు బలోపేతం కావడానికి ఐటీడీఏ పీవో బి. రాహుల్ పట్టుబట్టి ఈ ఉద్దీపకములు రూపొందించడం జరిగిందని దానిని ఉపాధ్యాయులు క్రమ పద్ధతిలో విద్యార్థులకు బోధించి గిరిజన విద్య బలోపేతం కావడానికి కృషి చేయాలని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం మణుగూరు మండలంలోని గుట్ట మల్లారం గ్రామంలోని జిపిఎస్ పాఠశాలల్లో ఐటీడీఏ ద్వారా రూపొందించిన ఉద్దీపకము ఇంగ్లీష్, గణితం విద్యార్థుల వర్క్ బుక్ ను ఐటీడీఏ పీవో తో కలిసి విద్యార్థిని, విద్యార్థులకు పంపిణీ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ మారుమూల ప్రాంతాలలోని గిరిజన విద్యార్థినీ విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనేక వసతి సౌకర్యాలతో ఆశ్రమ పాఠశాలలు వసతి గృహాలు, గురుకుల పాఠశాల, కళాశాలలు నెలకొల్పిందని, ఈ సంవత్సరం ప్రైవేట్ కళాశాలకు పాఠశాలలకు దీటుగా ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టిందన్నారు. గిరిజన విద్యార్థిని విద్యార్థుల విద్య బలోపేతం కావడానికి ఈ ఉద్దీపకములు ఎంతో ఉపకరిస్తాయని సంబంధిత ఉపాధ్యాయులు తప్పనిసరిగా ప్రతిరోజు పిల్లలకు వారికి అర్థమయ్యే రీతిలో బోధించాలని అన్నారు. అనంతరం ఐటీడీఏ పీవో బి రాహుల్ మాట్లాడుతూ



ముఖ్యంగా జిపిఎస్ పాఠశాలలో చదువుతున్న పిల్లలు ఇంగ్లీషులో చదవడం రాయడం గణితంలో చతుర్విధ ప్రక్రియలు చేయడంలో వెనుకబడుతున్నట్లు ఆకస్మిక తనిఖీలలో గ్రహించడం జరిగిందని, నిష్ణాతులైన ఉపాధ్యాయులచే వంద రోజుల ప్రణాళిక ద్వారా ఈ ఉద్దీపకములు రూపొందించడం జరిగిందని అన్నారు. విద్యార్థిని విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే రీతిలో ఈ వర్క్ బుక్స్ ను రూపొందించామని గణితంలో గణిత ప్రాథమిక స్థాయి సంఖ్యల నుండి కూడికలు గుణకారాలు తీసివేతలు బాగాహారాలు వాటికి సంబంధించిన అంశాలను బొమ్మల ద్వారా రూపొందించామని, ఉపాధ్యాయులు విద్యార్థులకు బొమ్మల ఆధారంగా చదువుకొని దానిలోని కృత్యాలను చేసుకోవడానికి అనుకూలంగా శ్రద్ధతో బోధించడానికి వంద రోజుల ప్రణాళికను వీటిలో సూచించామని, గిరిజన విద్యార్థులు వీటిని పూర్తిస్థాయిలో నేర్చుకోవడం ద్వారా ప్రాథమిక స్థాయిలోని ఇంగ్లీష్ గణిత సామర్థ్యాలను నేర్చుకోవడంలో సఫలీకృతులు అవుతారని అన్నారు. గిరిజన సంక్షేమ శాఖ ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని జిపిఎస్ పాఠశాలల్లో 5,598 మంది చదువుతున్న విద్యార్థుల్లో విద్య ఊహించలేనంతగా లేకపోవడంతో విద్యార్థులు వెలుగు నింపేందుకే ఈ ఉద్దీపక పుస్తకం రూపొందించామని, ఈ ఉద్దీపకం పుస్తకం వలన విద్యార్థుల్లో దీపం వెలుగు నింపడానికి ఈ పుస్తకం పుట్టుకొచ్చిందని, డిడి ఎ టి డి ఓ కొంతమంది టీచర్లు సహకారంతో 10 రోజుల కష్ట ఫలితమే ఈ ఉద్దీప పుస్తకం అని విద్యార్థినీ విద్యార్థులు శ్రద్ధగా చదువుకొని విద్యను బలోపేతం చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఏటీడీఓ అశోక్ కుమార్, ఎంఈఓ స్వర్ణ జ్యోతి, ఎస్ సి ఆర్ పి గాంధీ, తాసిల్దార్ రాఘవరెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్, హెచ్ఎం ముత్తయ్య, కార్యదర్శి దుర్గాభవాని తదితరులు పాల్గొన్నారు.

### జడ్పి స్కూల్లో మిడ్ డే మిల్స్ ను

# తనిఖీ చేసిన అధికారులు

**మణుగూరు నవంబర్ 27 సూర్య న్యూస్:** మండల పరిధిలోని రామానుజవరం గ్రామపంచాయతీలో గల కొండాయిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తహశీల్దార్



రాఘవరెడ్డి, మండల విద్యాశాఖ అధికారి స్వర్ణలత, ఎంపీడీఓ తేళ్ళూరి శ్రీనివాసరావు, మండల పంచాయితీ అధికారి పల్నాటి వెంకటేశ్వర్లు, స్థానిక ప్రధానోపాధ్యా యులతో కలిసి మిడ్ డే మిల్స్ తయారీ, వడ్డించే విధానాన్ని బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆహారం సరిగ్గా వండటం లేదని, వారానికి మూడు రోజులు పెట్టవలసిన గుడ్డు ఒక్కసారి మాత్రమే పెడుతున్నట్లు ఫిర్యాదులు రావడంతో అధికారులు వంటవండే వారిని హెచ్చరించారు. విద్యార్థులకు మధ్యాహ్నం అందించే భోజనం మెనూ ప్రకారం కూరలు, నాణ్యమైన ఆహారం, రుచికరంగా అందించాలని ఆదేశించారు. విద్యార్థులకు ఆహారం అందించే విషయంలో పద్ధతి మార్చుకోకపోతే వడ్డించే ఏజెన్సీ కూడా మారుస్తారని హెచ్చరించారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనం విషయమై రికార్డులు సరిగా రాయటం లేదని గమనించిన అధికారులు ప్రధానోపాధ్యాయులను హెచ్చరించారు. మధ్యాహ్నం భోజనం వడ్డించే ఏజెన్సీలకు ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్నం భోజనం వండటం, వంట పాత్రల శుభ్రత తీసుకోవలసిన జాగ్రత్తలపై తగు సూచనలు సలహాలను తెలిపారు.

### మహిళలతో అసభ్యకరంగా ప్రవర్తించిన వ్యక్తికి


# 7 రోజుల జైలు శిక్ష

**నంద్యాల టౌన్ నవంబర్ 27సూర్య న్యూస్** నంద్యాల పట్టణానికి చెందిన ఎస్.కరీముల్లా, తండ్రి అబ్దుల్ ఖాదర్ అను వ్యక్తి మహిళలతో అసభ్యంగా ప్రవర్తించినదున పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి అతని పై కేసు నమోదు చేసి గౌరవ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ వద్ద హాజరు పరచగా అతనికి గౌరవ కోర్ట్ వారు 7 రోజుల జైల్ శిక్ష విధించగా అతన్ని నంద్యాల జైల్ లో అప్పగించడమయినది.సమాజములో ఎవరైనా మహిళల మరియు బాలికల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన వారిపై నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేసి చట్ట ప్రకారము కఠినమయిన చర్యలు తీసుకుంటాము.



**నిమ్మల యువ శేఖర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన టిడిపి నాయకులు**

**గోరంట్ల నవంబర్ 27 సూర్య న్యూస్** గోరంట్ల తెలుగుదేశం యువ నాయకులు నిమ్మల యువ శేఖర్ కి తెలుగుదేశం నాయకులుజన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. బుధవారం నిమ్మల యువ శేఖర్ స్వగృహంలో బర్త్డే కేకును కట్ చేసి పూలమాలతో సత్కరించి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం వారు మాట్లాడు తూ నిమ్మల యువసేన పై భగవంతుని ఆశీస్సులు ఉండాలని ఆయురా రోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గిరిధర్ గౌడ్, పార్లమెంట్ మైనార్టీ కార్యదర్శి అజంతుల్లా, సీనపల్లి రవి మోహన్,డీలర్ రమేష్,షామీర్, చాంద్ బాషా తదితరులు పాల్గొన్నారు



# ప్రజా సమస్యల పరిష్కారం కోసమే సర్వసభ్య సమావేశం

**ప్రజల సమస్యలను వినే ఓపిక కూడా అధికారులకు లేదా...?**

**సభ మధ్యలో అధికారులు వెళ్లడం ఏంటి అని ఎంపీడీవో ను ప్రశ్నించిన ఎంపీపీ జుటూరు హేమలత**

**ఏపీ స్టేట్ బ్యూరో నవంబర్ 27 సూర్య న్యూస్** ప్రజా సమస్యలను పరిష్కరించుకోవడం కోసం ప్రతి మూడు నెలలకు ఒకసారి



మండలంలోని ఎంపీటీసీలు,గ్రామ సర్పంచులు మరియు మండల అధికారులతో కలుపుకుని సర్వేసభ్య సమావేశం నిర్వహిస్తున్నామని ఎంపీపీ జూటూరు హేమలత అన్నారు. బుధవారం మండల కేంద్రమైన చిప్పగిరిలోని మండల కార్యాలయంలో ఎంపీపీ జూటూరు హేమలత అధ్యక్షతన ఎంపీడీవో అల్లాబకాష్ ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో అన్ని శాఖల అధికారులు వారి వారి శాఖలలో గత మూడు నెలల్లో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు మరియు రాబోయే మూడు నెలల్లో జరగబోయే అభివృద్ధి పనుల గురించి శాఖల వారీగా వివరించారు.ప్రజా సమస్యలపై చర్చ జరుగుతుండగా ట్రాన్స్కో ఏఈ జమ్మన్న మాట్లాడుతుండగా సర్పంచులు గోవిందరాజులు,నీలకంఠ, పురుషోత్తం లు మండలంలో విద్యుత్ సమస్యలు చాలా ఉన్నాయని,గ్రామాల్లో ట్రాన్స్కో లైన్మెన్లు సర్పంచుల మాటలకు కూడా విలువ ఇవ్వడం లేదని సర్పంచులు నిలదీశారు. ట్రాన్స్కో ఏఈ జమ్మన్న నిర్లక్ష్యంగా తాను ఇన్చార్జినని రెగ్యులర్ కాదని సమాధానమిచ్చారు.దీంతో అలాంటప్పుడు ప్రభుత్వం ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే సర్వసభ్య సమావేశానికి ఎందుకు వచ్చినట్లు అని సభ్యులు నిలదీశారు. సభ్యుల ప్రశ్నలకు



సమాధానం ఇవ్వలేక ట్రాన్స్కో ఏఈ ఇబ్బంది పడుతుంటే,ఎంపీడీవో అల్లా బకాష్ కలగజేసుకుని సర్పంచుల ప్రశ్నలకు సభలో సమాధానం ఇవ్వాలని,ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రభుత్వ అసెంబ్లీ ఏవిధంగా జరుగుతుందో అదే విధంగా మండల స్థాయిలో మూడు నెలలకు ఒకసారి సర్వసభ్య సమావేశం ఉంటుందన్నారు.ఈ సమావేశం సమస్యలు పరిష్కరించడం కోసమని ప్రతి అధికారి గుర్తు చేసుకోవాలన్నారు. అధికారులు నిర్లక్ష్య సమాధానాలు చెప్పకూడదని, ప్రతి సమస్య పరిష్కారానికి అధికారులు సహకరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షురాలు దేగులపాడు జూ టూరు హేమలత మాట్లాడుతూ అధికారులు సమావేశాలకు సమయపాలన లేకుండా, సమావేశ సమయానికి హాజరుకా కుండా వచ్చి వెళ్ళిపోవడం ఏంటంనీ ప్రశ్నించారు. అలాగే మండలంలో ఐసిడిఎస్ శాఖలలో నకిలీ సర్టిఫికెట్లతో ఉద్యోగాలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని,సంబంధిత అధికారులు నకిలీలను తొలగించి అర్హత గల వారికి అవకాశం ఇవ్వాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ ను ఉద్దేశించి పేర్కొన్నారు. చిప్పగిరిలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా, సమయపాలన పాటించకుండా, ప్రజలకు



అందుబాటులో లేకుండా విధులకు హాజరయ్యే అధికారులపై సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇప్పటికైనా ఉద్యోగులు విధుల పట్ల నిర్లక్ష్య వైఖరిని వదిలి ప్రజలకు సమయానికి అందుబాటులో ఉండాలని కోరారు. అధికారులు నిర్లక్ష్య వైఖరిని మార్చుకోకపోతే అటువంటి వారిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తూ కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఇజాజ్ అహ్మద్, ఎంఈఓ శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ అధికారి జయలక్ష్మి,ఏపీఎం నాగార్జున, ఏపిఓ జుబేర్ అహ్మద్,వైద్యాధికారి అఫ్రోజ్ బేగం, ఐసిడిఎస్ సూపర్వైజర్ ప్రసున్న,వెటర్నరీ డాక్టర్ ప్రసన్న భాయ్, పిఓపిఆర్డి బాలన్న, హౌసింగ్ ఏఈ భవ్య, ట్రాన్స్కో ఏఈ జమ్మన్న, పిఆర్ఏఈ సోమప్ప, ఎంపీటీసీలు సంఘాల భీమిలింగ,సుంకన్న, బిల్డోన భీమలింగ, సుమలత, సర్పంచులు గోవిందరాజులు, నీలకంఠ, పురుషోత్తం, భీమన్న, వెంకటలక్ష్మి,మల్లమ్మ, సావిత్రమ్మ, రమాదేవి, పంచాయతీ కార్యదర్శులు సురేంద్ర, నరసింహులు, జయరాం నాయక్, ప్రమీల, సుధీర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సాహస విద్యలో శిక్షణతో మనోస్థైర్యం

**చల్లపల్లి నవంబర్ 27 సూర్య న్యూస్** బాలలు సాహస విద్యలో శిక్షణ పొంది మనోస్థైర్యం పొందాలని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు.అవనిగడ్డలోని తమ కార్యాలయంలో



7వ స్వే రాష్ట్ర స్థాయి మార్షల్ ఆర్ట్స్ పోటీల్లో పతకాలు సాధించిన ఈశ్వర్ మార్షల్ ఆర్ట్స్ అండ్ డాన్స్ అకాడమీ బాలలను ప్రశంసించారు.ఈ నెల 24న విజయవాడలో జరిగిన పోటీల్లో స్వర్ణ పతకాలు సాధించి డిసెంబర్ 7,8,9 తేదీల్లో హర్యానాలో జరిగే స్వే మార్షల్ ఆర్ట్స్ జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించిన బాలలను అభినందించారు.మార్షల్ ఆర్ట్స్ శిక్షణ ద్వారా దివిసీమ ఖ్యాతిని జాతీయ స్థాయికి తీసుకెళుతున్న ఈశ్వర్, విశ్వలను అభినందించారు.రాష్ట్ర స్థాయిలో స్వర్ణ, రజత, కాంశ్య పతకాలు సాధించిన బాల బాలికలు బీ.శ్రీ కౌషిక్, కే.రిషాంక్, ఎం.హనీషా, కే.ప్రతీక్, టీ.విఖ్యాత్ రాయ్, టీ.అభిషిక్త్, బీ.అమృత, బీ.లీలాకృష్ణ సాయిలను ఎమ్మెల్యే బుద్ధప్రసాద్, నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ అభినందించారు.రాష్ట్ర స్థాయి పోటీల్లో ఓవర్ ఆల్ టీమ్ ఛాంపియన్ షిప్ సాధించిన సందర్భంగా ఈశ్వర్, విశ్వలను అభినందించారు.

## పశువులు షెడ్డు నిర్మాణం పనులు
# పూర్తి చేయాలి

**ఆలూరు అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ డ్వామా పద్మావతి**

**హలహర్వి నవంబర్ 27 సూర్య న్యూస్:** మినీ గోకులం పశువులు షెడ్డు నిర్మాణం పనులు వెంటనే పూర్తి చేసుకోవాలని అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ డ్వామా పద్మావతి



అన్నారు.బధవారం హలహర్వి మండలం మేదేహల్ గ్రామంలో భారీ వర్షాలకు పూడిక పోయిన రైతు హరినాథ్ రెడ్డి పంట పొలాలను,పాడి పశువులు మిని గోకులం షెడ్డు నిర్మాణం పనులు పరిశీలించారు.ఈ సందర్భంగా అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ డ్వామా పద్మావతి మాట్లాడుతూ మినీ గోకులం కింద పాడి పశువులు షెడ్డు నిర్మాణం పనులు చేసుకోవడానికి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా లబ్దిదారులు అవకాశం కల్పించిందిన్నారు.షెడ్డు నిర్మాణం పనులు పూర్తయిన వెంటనే ఎప్పటికప్పుడు ఏం బుక్కులు తయారుచేసి బిల్లు అందించాలని పేర్కొన్నారు.భారీ వర్షాల వల్ల పంట పొలాల్లో భారిగా పూడిక ఏర్పడిందిని రైతు హరినాథ్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే పూడిక తొలగించి ఆదుకోవాలని అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో సి ఎల్ ఆర్ సి సిడి సురేష్ బాబు,ఏపీఓ చక్రవర్తి,ఈసీ దేవదాసు,టెక్నికల్ అసిస్టెంట్, క్లస్టర్ టి ఏ లు ఉలిగప్ప ,సురేష్ రాముడు,ఫీల్డ్ అసిస్టెంట్ ఏకాంత పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు వ్యవసాయంలో ఆధునిక
# మెళుకువలు తెలుసుకోవాలి

**ఏడిఏ సునీత, ఏవో జయలక్ష్మి**

**ఏపీ స్టేట్ బ్యూరో నవంబర్ 27 సూర్య న్యూస్** ఆదునిక వ్యవసాయ పద్ధతిలో పొలాలను సాగు చేసుకోవడానికి అలవాటు చేసుకోవాలని ఏడిఏ సునీత, ఏవో జయలక్ష్మి రైతులకు



తెలిపారు.బుధవారం నేమకల్లు గ్రామంలో అగ్రికల్చర్ అసిస్టెంట్ ప్రతాప్ నాయుడు, జ్యోతిర్మయి ఆధ్వర్యంలో పొలం పిలుస్తుం కార్యక్రమం నిర్వహించారు. పొలాలలో రైతులు దగ్గరకు వెళ్లి పంటలను పరిశీలించి, అధిక దిగుబడులు కోసం తీసుకోవలసిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంట మార్పిడి తప్పనిసరిగా చేసుకోవాలన్నారు. మట్టి నమూనాలు పరీక్షించుకోవడం వలన భూమిలో ఏ లోపం ఉన్నదో తెలుసుకోవడానికి వెసులుబాటు కలుగుతుందన్నారు. కృత్రిమ ఎరువులు వాడడం మంచిదని రైతులకు తెలిపారు. రబీ పంటలకు ఇన్సూరెన్స్ ను చెల్లించుకోవాలని రైతులను కోరారు. అగ్రికల్చర్ అసిస్టెంట్లు రంగస్వామి, కుమార్, రంగయ్య, లక్ష్మి పాల్గొన్నారు.

## తప్పులు చేసినవారే రెడ్ బుక్ అంటే
# భయపడుతున్నారు

**ప్రత్తిపాటి పుల్లారావు**

**చిలకలూరిపేట నవంబర్ 27సూర్య న్యూస్** పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు టీడీపీలో గుర్తింపు ఉంటుందనీ, దానికి ఉదాహరణ దేగల ప్రభాకర్ కి ఏపీఐడీసీ ఛైర్మన్



పదవి ఇవ్వటమే అని మాజీ మంత్రి, చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. (APIDC) ఛైర్మన్ గా దేగల ప్రభాకర్ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా గుంటూరులో సిద్ధార్థ గార్డెన్స్ లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ప్రత్తిపాటి పుల్లారావు మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు, లోకేష్ నాయకత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు పెడుతోందని, ప్రపంచవ్యాప్తంగా పారిశ్రామికవేత్తల చూపు ఇప్పుడు ఆంధ్ర ప్రదేశ్ పైనే ఉందన్నారు. తప్పులు చేసినవారే రెడ్ బుక్ అంటే భయపడుతున్నారనీ తెలిపారు. ఏ తప్పూ చేయని చంద్రబాబుగారిని 53 రోజులు జైల్లో పెట్టారని, అలాగే తన కుమారుడు శరత్ నీ గత సైకో ప్రభుత్వం 20 రోజులు జైల్లో పెట్టిందని విమర్శించారు. వైసీపీ ప్రభుత్వంలోవలె తమ ప్రభుత్వంలో కక్ష సాధింపులు, అక్రమ కేసులు ఉండవని, అలాగే తప్పు చేసిన వారిని చట్ట ప్రకారమే శిక్షిస్తామని ప్రత్తిపాటి చెపటం జరిగింది. అమెరికాలో బయటపడ్డ జగన్ 1750 కోట్ల లంచం కేసు అతని అవినీతిలో కొంత భాగం మాత్రమేనని, గత ఐదేళ్ల హయాంలో అంతకు పదింతల అవినీతి జరిగింది, త్వరలోనే మొత్తం అన్నీ బయటకు వస్తాయన్నారు. టీడీపీలో సీనియర్లకు గుర్తింపు తగ్గుతుందనే ప్రచారం కరెక్ట్ కాదన్నారు. మిమ్మల్ని భవిష్యత్తులో మళ్ళీ మంత్రిగా చూసే అవకాశం ఉందా అంటూ ఒక విలేఖరి అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ.. అవకాశాన్ని బట్టి చంద్రబాబు, లోకేష్ అందరికీ న్యాయం చేస్తారని, ప్రతి ఒక్కరి సేవలు పార్టీ ఉపయోగించుకుంటుందనీ ప్రత్తిపాటి స్పష్టం చేశారు.

# శ్రీశైలం రిజర్వాయర్ నుండి విద్యుత్ ఉత్పత్తిని వెంటనే ఆపండి

**నంద్యాల నవంబర్ 27 సూర్య న్యూస్:** ప్రకృతి కనికరించినా శ్రీశైలం రిజర్వాయర్ ను ఖాళీ చేస్తున్న పాలకుల వైనంపై రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామి రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ ఉత్పత్తి పేరుతో శ్రీశైలం ప్రాజెక్టు నుండి దిగువకు నీళ్ళు వదలుతున్న అంశంపై బుధవారం నంద్యాల రాయలసీమ సాగునీటి సాధన సమితి కార్యాలయంలో దశరథరామిరెడ్డి మాట్లాడారు.. ఈ సందర్భంగా త్రాగు, సాగు నీటి రక్షణకు రూపొందించిన శ్రీశైలం రిజర్వాయర్ విధివిధానాలను వివరిస్తూ వందలాది టీఎంసీ ల నీళ్ళు శ్రీశైలం దాటి దిగువకు వెళ్ళినప్పటికీ రాయలసీమలోని ప్రాజెక్టుల ఆయకట్టుకు పూర్తి స్థాయిలో నీటిని అందించడంలో రాష్ట్ర జలవనరుల శాఖ విఫలమయిందని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి విమర్శించారు. ఈ వర్ష సంవత్సరంలో జూన్ మొదటి నుండి నేటి వరకు కృష్ణా, తుంగభద్ర నదుల పరవళ్ళతో 1532 టీ యం సి లనదీ జలాలు శ్రీశైలం రిజర్వాయర్ కు చేరాయి. దాదాపు 100 రోజుల పాటు నిరంతర ప్రవాహం కొనసాగినప్పటికీ కృష్ణా, పెన్నా జలాల సంరక్షణలో పాలకుల వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోంది. తెలుగుగంగ, గాలేరు – నగరి, హంద్రీ – నీవా, వెలుగొండ ప్రాజెక్టుల నిర్మాణాలకు, నీటి వినియోగానికి రాష్ట్ర విభజన చట్టం అనుమతులు ఇచ్చిందన్న విషయాన్ని ఆయన గుర్తు చేస్తూ నేటికి కూడా ఆయా ప్రాజెక్టుల కింద ఉన్న ఆయకట్టకు నీరు లభించడం లేదని ఇది జలవనరుల శాఖ వైఫల్యం కాదా అని ప్రశ్నించారు. సుమారు 885 టీ యంసిల కృష్ణా నదీ జలాలు సముద్ర గర్భంలో కలిసినప్పటికీ, లక్షల ఎకరాల సాగునీరు, అనేక ప్రాంతాలలో త్రాగునీరు



లభించని దుర్భర పరిస్థితులు నెలకొన్నాయని దశరథరామిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. త్రాగునీరు, సాగునీరు అవసరాలు తీరిన తరువాతనే విద్యుత్ శక్తి ఉత్పత్తి చేపట్టాలని రాష్ట్ర విభజన చట్టంలో స్పష్టంగా పేర్కొన్నప్పటికీ, ఈ విధివిధానాలలో ఏ ఒక్కటి కూడా అమలు పరచడంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఘోరంగా విఫలమవుతోందని విమర్శించారు. నీటి పారుదల ప్రయోజనాలను ఏ విధంగానూ భంగం కలగకుండా విద్యుత్ ఉత్పత్తి చేయాలనీ, నాగార్జున సాగర్ ఆయకట్టుకు కేటాయించిన నీటి పరిమాణానికి లోబడే విద్యుత్ ఉత్పత్తి చేయాలని ప్రాజెక్టు అనుమతులలో పొందుపరిచినప్పటికీ వాటిని కాలరాచి నీటిని దిగువకు తోడేయడం శోచనీయమన్నారు. వచ్చే ఖరీఫ్ సీజన్ వరకు 150 టీ యం సి ల నీటిని నిల్వ చేసుకునే విధంగా శ్రీశైలం రిజర్వాయర్ లో 854 అడుగుల పైన 60 టీ యం సి ల నీటిని "క్యారీ ఓవర్" గా నిలువ వుంచాలని బచావత్ ట్రిబ్యునల్ స్పష్టంగా పేర్కొందనీ, ఏదైనా అవసరం కోసం విద్యుత్ ఉత్పత్తి చేసిన నాన్ పీక్ అవర్స్ లలో " రివర్సబుల్ అర్బైన్లు " ఉపయోగించి నీటిని తిరిగి శ్రీశైలం రిజర్వాయర్ లోకి ఎత్తిపోసే వెసలుబాటు కూడా వున్న విషయాన్ని ఆయన గుర్తు చేసారు. కృష్ణా, తుంగభద్ర నదులపై నిర్మించిన ప్రాజెక్టులు తుంగభద్ర డ్యాం, జూరాల ప్రాజెక్టు, నాగార్జునసాగర్, పులిచింతల రిజర్వాయర్లు, ప్రకాశం బ్యారేజిలు అన్నీ జలకళలతో ఉంటే కేవలం శ్రీశైలం రిజర్వాయర్ లో మాత్రం నీరు అడుగంటే పరిస్థితి దాపురిస్తోందనీ, ఈ అంశంపై దృష్టి సారించడంలో ప్రభుత్వం విఫలమైనట్లుగా రాయలసీమ సమాజం భావిస్తోందన్నారు. కృష్ణా జలాలను ఒడిసిపట్టి, వాటి సంరక్షణకు చేపట్టవలసిన కీలక అంశాలను దాటవేస్తూ గోదావరి కృష్ణా నదిని అనుసంధానం చేస్తే రాయలసీమలో ప్రతి ఎకరానికి నీళ్ళు ఇస్తామని "ఏమార్చే" మాటలను విస్తృతంగా ప్రచారం చేయడం బాధాకరంగా ఉందన్నారు. పాలకుల అలక్ష్యం వలన వెనుకబడిన ప్రాంతాలు అభివృద్ధికి నోచుకోక కరువు, వలసలతో సహజీవనం చేస్తున్నాయని, ఇప్పటికైనా ప్రభుత్వం శ్రీశైలం ప్రాజెక్టులో విద్యుత్ ఉత్పత్తిని తక్షణమే నిలుపుదల చేసి, శ్రీశైలం ప్రాజెక్టు విధివిధానాలను కఠినంగా అమలుచేసి శ్రీశైలం రిజర్వాయర్ అడుగంటకుండా కాపాడి రాయలసీమ ప్రాంత త్రాగు, సాగునీటికి ఇబ్బందులు కలుగకుండా కాపాడాలని ప్రభుత్వానికి దశరథరామిరెడ్డి విజ్ఞప్తి చేసారు. సమావేశంలో సమితి ఉపాధ్యక్షులు వై.యన్.రెడ్డి పాల్గొన్నారు.

## కొత్తపేట కోర్టు ఏజీపీగా విద్యా ప్రసన్న

**ఆత్రేయపురం నవంబర్ 27సూర్య న్యూస్ :** కొత్తపేట సీనియర్ సివిల్ జడ్జ్ కోర్టు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ గా ఆలమూరు కోర్టు ఏజీపీగా పనిచేస్తున్న బూసి విద్యా ప్రసన్నకు



ఇంచార్జ్ బాధ్యతలు అప్పగిస్తూ జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి ఉత్తర్వులు విడుదల చేశారు. ఆలమూరు కోర్టు ఏజీపీగా పనిచేస్తున్న విద్యా ప్రసన్నను కొత్తపేట కోర్టు ఏజీపీగా (ఇంచార్జ్) బాధ్యతలు నిర్వహించాలని, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా రెవిన్యూ ఆఫీసర్ వి మదన్ మోహన్ రావు ఉత్తర్వులు జారీ చేశారు. కొత్తపేట కోర్టు ఏజిపి ని ప్రభుత్వం నియమించేంతవరకు కొత్తపేట ఏజీపీగా కొనసాగాలని విద్యా ప్రసన్నను ఆదేశిస్తూ ఉత్తర్వులు వెలుపడ్డాయి. ఆలమూరు కోర్టు ఏజీపీతోపాటు కొత్తపేట కోర్టు ఏజీపీగా విద్యా ప్రసన్నను నియమించడం పట్ల పలువురు అధికారులు, నాయకులు హర్షం వ్యక్తంచేశారు.

## విశాఖ లా విద్యార్థి కు
# న్యాయం చేయాలి

**దోషులను కఠినంగా శిక్షించాలి :ఎస్ఎఫ్ఐ డిమాండ్**

**ఎన్టీఆర్ బ్యూరో నవంబర్ 27 సూర్య న్యూస్** విశాఖ లా విద్యార్థి కు న్యాయం చేయాలని దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ స్థానిక కంచికచర్లలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిరసన నిర్వహించారు ఈ




సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా అధ్య క్షుడు గోపి నాయక్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల అభివృద్ధి కోసం చేసిన వాగ్దా నాలు వాస్తవాల్లోకి రావడం లేదన దాని నిదర్శనమే మహిళలపై జరుగు ఒరిస అత్యా చారాలని ఆవేదన వ్యక్తం చేశారు.భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామిక దేశం అయినప్పటికీ మహిళల హక్కులకి ఏమాత్రం ప్రాధాన్యత ఇవ్వడం లేదని అన్నారు.ఇటీవల కాలంలోనే జరుగు అత్యాచారాలు కేవలం పత్రికా ప్రకటన వరకే ప్రజాప్రతినిధులు స్పందిస్తున్నారు గాని బాధితులకి న్యాయం చేయడంలో చిత్తశుద్ధి లేదని విమర్శించారు.ప్రభుత్వాలు మహిళలకు రక్షణ కల్పించినందుకు కొత్త చట్టాలను ఏర్పాటు చేయాలని ఇంకొకసారి ఎవరైనా మహిళలపై అత్యాచారం చేయాలన్న ఆలోచన కూడా రాకూడదనేట్టుగా శిక్షను కఠినంగా అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రేమ్ కుమార్ గోపి ఇందు మహాలక్ష్మి,తులసి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప భక్తుల అన్నదాన కార్యక్రమానికి
# విరాళం అందజేత

**గోరంట్ల నవంబర్ 27 సూర్య న్యూస్** మండల పరిధిలో గల బూడిదగడ్డ పల్లి గ్రామానికి చెందిన కీర్తిశేషులు జయ చంద్రారెడ్డి తనయుడు ఎన్నారై శేషాద్రి రెడ్డి పట్టణ కేంద్రంలో గల బస్టాండ్ సమీపంలో ఉన్న దామర ఒడ్డులో వెలసిన అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ సభ్యులకు బుధవారం 100116 ను తల్లి ఓబులమ్మ ద్వారా విరాళాన్ని అందజేశారు. ఈ మొత్తాన్ని అయ్యప్ప మాలదారుల అన్నదాన కార్యక్రమానికి ఉపయోగించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ గురుస్వామి రుషేంద్ర,ఆలయ కమిటీ సభ్యులు బాల రంగయ్య,రాజశేఖర్ రెడ్డి, ఆలయ అకౌంటెంట్ వెంకటరెడ్డి, నర్సింపల్లి సర్పంచ్ లక్ష్మీ గంగాధర మరియు అయ్యప్ప భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ఆడపిల్ల భవిష్యత్తును కాపాడటం సామాజిక బాధ్యత

**బాల్యవివాహరహిత భారతదేశంపై అవగాహన సదస్సు**

**చల్లపల్లి నవంబర్ 27సూర్య న్యూస్** ఆడపిల్ల భవిష్యత్తును కాపాడడం సామాజిక బాధ్యతగా భావించి ప్రతి ఒక్కరూ బాల్యవివాహాల నిర్మూలనకు కృషి చేయాలని, అలాగే కిషోరి బాలికలు ఎటువంటి ఆకర్షణలకులోను కాకుండా శ్రద్ధగా చదువుకొని మంచి భవిష్యత్తుకు పునాది వేసుకోవాలని చల్లపల్లి సచివాలయం-1 మహిళా పోలీస్ వేమూరి లావణ్య సూచించారు. బాల్యవివాహ రహిత భారతదేశం కార్యక్రమంలో భాగంగా చల్లపల్లి ఎస్ ఆర్ వై ఎస్ పి హైస్కూల్ ఆవరణలో బుధవారం ఉదయం కిషోరీ బాలికలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా లావణ్య మాట్లాడుతూ ఆడపిల్లల అభివృద్ధికి ఆటంకం కలిగించే బాల్య వివాహాలు నేరమని వాటిని అరికట్టేందుకు ప్రతి ఒక్కరు సహకారం అవసరమని అన్నారు. వేగంగా విస్తరిస్తున్న సోషల్ మీడియా ప్రభావం ప్రస్తుతం ప్రతి ఒక్కరిపై పడుతుందని వాటి బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ఎక్కడైనా బాల్యవివాహాలు జరుగుతున్నట్లు మీ దృష్టికి వస్తే వెంటనే స్థానికంగా ఉన్న అంగన్వాడీ వర్కర్కి గాని, మహిళా పోలీసుకు గాని పోలీస్ స్టేషన్లో గాని లేదా చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098కి గాని తెలియపరిచి బాల్య వివాహాన్ని అడ్డుకోవాలని పేర్కొన్నారు.చివరగా బాల్యవివాహానికి వ్యతిరేకంగా అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో స్కూలు ప్రధానోపాధ్యాయులు ఎస్ సుదర్శన్, అంగన్వాడి కార్యకర్తలు సిహెచ్ గంగాభవాని, ఈశ్వరి, పద్మజాకుమారి, రమణకుమారి, సత్యవతి, హేమలత, కిషోరి బాలికలు తదితరులు పాల్గొన్నారు.



# కె. ఏ. పాల్ వేసిన కేసు కొట్టేసిన సుప్రీం కోర్టు

## జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్

**పాడేరు నవంబరు 27సూర్య న్యూస్:** భారత్లో ఫిజికల్ బ్యాలెట్ ఓటింగ్ నిర్వహించాలని కోరుతూ మత ప్రచారకుడు డా. కె. ఏ. పాల్ దాఖలు చేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని సుప్రీకోర్టు ధర్మాసనం ఈనెల 26 వతేదీన కొట్టేసిందని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలియ జేసారు. పిటిషనర్ కె. ఏ. పాల్ తొలుత జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ పి.బి. పరలేలతో కూడిన ధర్మాసనం ముందు బ్యాలెట్ ఓటింగ్ పై పిల్ వేసారని చెప్పారు. రాజకీయ రంగంలో ఎందుకు జోక్యం చేసుకోవాలనుకుంటున్నారని జస్టిస్ నాథ్ కె. ఎ.పాల్ను ప్రశ్నించగా ప్రపంచంలో 155 దేశాలలో పర్యటించానని అన్ని చోట్ల బ్యాలెట్ పేపరు విధానం ఉందని పాల్ సమాధాన మిచ్చారు. తనను ఆర్టికల్ 32 కోర్టును ఆశ్రయించడానికి మరియు వాస్తవాలను కోర్టు వారికి సమర్పించడానికి అనుమతి సుందని డాక్టర్ పాల్ తన వాదనను కొనసాగించారు. ఎ ప్రపంచం కంటే భారత్ భిన్నంగా ఉండాలని మీరు కోరుకోవడం లేదా అని జస్టిస్ నాథ్ మౌఖికంగా ప్రశ్నించగా అవినీతి ఉంది కాబట్టి అని పాల్ పేర్కొన్నారు. ఈవాదనను తోసిపుచ్చిన జస్టిస్ నాథ్ ఎలాంటి అవినీతి లేదు అవినీతి అని ఎవరు చెప్పారని ప్రశ్నించారు. తనవద్ద అవినీతి సంబంధించిన ఆధారాలు ఉన్నాయని డాక్టర్ పాల్ పేర్కొన్నారు. తొమ్మిది వేల కోట్లు, వందల కోట్ల డాలర్లకు పైగా నగదు బంగారాన్ని



స్వాధీనం చేసుకున్నట్లు ఎన్నికల సంఘం ఈ ఏడాది జూన్ లో ప్రకటించిందని దాని పర్యవసానం ఏమిటని ? ఇప్పటికే గతి ముగ్గురు ఎన్నికల కమిషనర్లను కలిసి ఆధారాలు అందజేసా మన్నారు. దీనిపై జస్టిస్ నాథ్ స్పందిస్తూ వ్యవస్థలో రాజకీయ పార్టీలకు ఎలాంటి సమస్యా లేదని మీకే సమస్యగా ఉందన్నారు. అన్ని రాజకీయ పార్టీలు కౌంటర్ దాఖలు చేయాలని జస్టిస్ సూచించారు. వాదోప వాదనలు విన్న జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ పి.బి. వరలే దర్మాసనం డా.కె. పాల్ వేసిన ఫిల్ కొట్టి వేస్తూ తీర్పును వెలువరించారని జిల్లా కలెక్టర్ స్పష్టం చేసారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

### రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న...

## తహసిల్దార్ కార్యాలయంపై దృష్టి..!

ఎన్టీఆర్ బ్యూరో నవంబర్27 సూర్య న్యూస్ రెవిన్యూ శాఖలపై రాష్ట్ర తెలుగుదేశ పార్టీ కార్యాలయంలో భారీగా ఫిర్యాదులు అసిస్టెంట్లు ద్వారా డబ్బులు వసూలు చేస్తున్నారని సమాచారంసంబంధిత తహసిల్దార్ లు ను వెంటనే వారిని గుర్తించి కార్యాలయం నుంచి వెంటనే పంపించాలని ఇప్పటికే సీఎంఓ కార్యాలయం ను%శీ%చి ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం ప్రతి అర్జీలను సకాలంలోనే స్పందించి చర్యలు తీసుకోవాలని సూచించారు కార్యాలయంలో చిన్న పొరపాట్లు జరిగిన సంబంధించిన తాసిల్దార్ బాధ్యత వహించాల్సిందే అని స్పష్టంగా తెలిపారు కార్యాలయంలో మధ్య వ్యక్తులు ఎవరైనా సరే గుర్తించి వెంటనే చర్యలు తీసుకోవాలి ఫోటో కాల్ పేరుతో రెవెన్యూ సిబ్బంది కొందరు అర్జీల దారుణం నుంచి వసూలు చేస్తున్నట్లు గుర్తించారు.రెవెన్యూ శాఖ అధికారులు మరియు మంత్రులు కార్యాలయాలు తనిఖీలు నిర్వహించేందుకు రంగం సిద్ధం అధికారులకు కానీ మంత్రులు కానీ ఒక ఫిర్యాదు అందిన వెంటనే చర్యలు తీసుకోవాలని సీఎంగా కార్యాలయం నుంచి ఆదేశాలు జారీ చేశారు.

### ఘనంగా జిల్లా పోలీసుశాఖ కార్తీక మాస

## వనభోజన మహోత్సవం

కర్నూలు బ్యూరో నవంబర్ 27 సూర్య న్యూస్: కార్తీక మాసం పురస్కరించుకొని జిల్లా పోలీసు శాఖ పరిపాలనా విభాగం ఉద్యోగులు బుధవారం మధ్యాహ్నం స్థానిక జిల్లా పోలీసు కార్యాలయం ఆవరణంలో కార్తీక వనభోజన మహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కర్నూలు జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ హాజరై ఉసిరి చెట్టుకు పూజలు నిర్వహించారు.అనంతరం జిల్లా ఎస్పీ పోలీసు మినిస్టీరియల్ సిబ్బంది అందరితో కలిసి ఉసిరి చెట్టు క్రింద వనభోజనం చేశారు.కార్తీక మాసంలో ఉసిరి చెట్టు కింద భోజనం చేస్తే మంచి జరుగుతుందని, అందరూ ప్రతి సంవత్సరం ఈ విధంగా కుటుంబసభ్యులతో కలిసి ఇటువంటి కార్యక్రమాలను జరుపుకొని సంతోషంగా ఉండాలని జిల్లా ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీఅడ్మిన్ జి .హుస్సేన్ పీరా, డిపిఒ కార్యాలయ సిబ్బంది, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.





### రమాదాల నివారణపై అపరమ్మత్తత అవసరం

## ఎన్‌డిఆర్‌ఎఫ్ సిబ్బంది

విడవలూరు నవంబర్ 27 సూర్య న్యూస్ మండలం ఊటుకూరు జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో పకృతి వైపరీత్యాలు, అనుకొని ప్రమాదాలు జరిగినప్పుడు మన అపర మత్తతే మన ప్రాణాలను కాపాడుతుందని వీటిపై అందరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ ఎస్ ఎస్ కుమార్ అన్నారు. బుధవారం పాఠశాలలో ఎన్డీఆర్ఎఫ్ ఆధ్వర్యంలో ప్రమాదాల నివారణకై అవగాహన సదస్సు నిర్వహించారు ఎన్డీఆర్ఎఫ్ ఇన్స్పెక్టర్ రాజీవ్ దరివ మాట్లాడుతూ తుఫాను, భూకంపం, అగ్ని ప్రమాదాలు, గుండెపోటు వంటి అత్యవసర సమయాల్లో తీసుకోవలసిన జాగ్రత్తలను విద్యార్థులకు వివరించారు తగనంతరం అత్యవసర సమయాల్లో వినియోగించే వీటను పాఠశాలకు అందజేశారు. అలాగే ఎటువంటి జాగ్రత్తలు తీసుకో వాలో ఎలా చెయ్యాలో చేస్తూ చూపించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నాగ పద్మజ,సర్పంచ్ వెంకటశేషయ్య,ఎస్ఎంసి చైర్మన్ వైవి సుబ్బారావు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సిబ్బంది, ఎన్డీఆర్ ఎఫ్ సిబ్బంది, పిల్లలు పాల్గొన్నారు.





### పార్టీ కు చెడ్డ పేరు తీసుస్తున్న నాయకులపై

## చర్యలు తీసుకుంటారా...?

పామిడి నవంబర్ 27 సూర్య న్యూస్ పట్టణం మండలంలో కొంతమంది తెలుగుదేశం పార్టీ నాయకులు కనీసం సభ్యత్వ నమోదు చేయలేకున్నా నాయకులమని చెప్పుకుంటూ చలామణి అవుతూ అటు పార్టీకి ఎమ్మెల్యేకు చెడ్డ పేరు తీసుస్తున్న నాయకులపై చర్యలు తీసుకుంటారా లేదా అని కార్యకర్తలు ఆరోపిస్తున్నారు వివరాల్లో వెళితే పామిడి మండలం పట్టణంలో చాలా మంది పార్టీ సిద్ధాంతాలను పక్కనపెట్టి కేవలం వారి స్వార్థ ప్రయోజనాల కోసం అధికారాన్ని అడ్డం పెట్టుకొని వడ్డీల వ్యాపారాలు చేస్తూ కొంత మంది పచ్చని గ్రామాలలో చిచ్చు రేపుతూ భూతగాధాలు సృష్టిస్తూ మేమే అధికారంలో ఉన్నాము మాదే జరుగుతుందనే విధంగా ఎమ్మెల్యేకు చెడ్డ పేరు తెచ్చే విధంగా వ్యవహరించడంపై కార్యకర్తలు గుసగుసలాడుతున్నారు ఎందుకంటే గతంలో గుంతకల్లు నియోజకవర్గం లో ఎప్పుడూ పని చేయకుండా ఒకేసారి గుమ్మనూరు జయరాం ఎమ్మెల్యేగా కార్యకర్తలు ప్రజలు కలిసికట్టుగా పనిచేసే గెలిపిస్తే దీన్ని ఆశలుగా తీసుకొని మీమే గెలిపించామని కొంతమంది ఎమ్మెల్యే పేరు చెప్పుకొని చెడ్డ పేరుతో కొంతమంది అధికారులు నాయకులు చెడ్డపేరు తీసుస్తున్నారు అలాంటి వారిపై ఫిర్యాదులు చేస్తామని ఎవరైనా ఎమ్మెల్యే దగ్గరికి వెళితే కార్యకర్తలపై నాయకులు లేనిపోని ఆరోపణలు చేస్తూ పార్టీకి చెడ్డ పేరు తీసుస్తూ ఏ విమైనా పార్టీ కోసం కష్టపడకుండా డబ్బు సంపాదించుకున్న దానిని దాచుకోవడానికి కొంతమంది పార్టీని అడ్డం పెట్టుకున్నారు పార్టీలోకి కొత్తగా వచ్చినవారు పని చేస్తుంటే వారికి ఎందుకు పెత్తనాలు కదుతున్నారు. మేము కష్టపడ్డామని చెబుతుండటం గమనార్హం గతం నుంచి కొంతమంది పార్టీ పేరు చెప్పుకొని పార్టీ కోసం ఏ ఒక్కరు లక్షల్లో వేల రూపాయలు ఖర్చు చేయకుండా ఉన్నా గాని మాదే పెత్తనాలు జరగాలని చూస్తున్నారు ఇప్పటికైనా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మండల ఇన్చార్జ్ కార్యకర్తలతో మాట్లాడి సమస్యలు పరిష్కరించి అవినీతి చేసే నాయకులపై చర్యలు తీసుకొని పార్టీ పరువు కాపాడాలని కార్యకర్తలు కోరుతున్నారు.

# మహిళలకు కుట్టు శిక్షణ ఒక విలువైన నైపుణ్యంగా ఉంటుంది

### కొల్లు ఫౌండేషన్ అధినేత కొల్లునీలిమ

మచిలీపట్నం నవంబర్ 27సూర్య న్యూస్ మహిళలు ఏదైనా సాధించాలి అనే తపన, పనిచేయాలి అనే భావన ఉంటే జీవితంలో ఎందులోనైనా ఈజీగా రాణించగలరు అని మంత్రి కొల్లు రవీంద్ర సతీమణి, కొల్లు ఫౌండేషన్ అధినేత, శ్రీమతి కొల్లు నీలిమ అన్నారు. బుధవారం మచిలీపట్నం నగర కార్పొరేషన్ 45వ డివిజన్ పరిధిలోగల రోటరీ క్లబ్ హాలులో జరిగిన సమావేశంలో కొల్లు నీలిమ ముఖ్యఅతిథిగా పాల్గొని సుమారు 6 లక్షల రూపాయల విలువచేసే 25 కుట్టు మిషన్లను ఉచితంగా రోటరీ క్లబ్ వారి ఆధ్వర్యంలో పేద మహిళలకు శ్రీమతి కొల్లు నీలిమ, రోటరీ క్లబ్ గవర్నర్ రావూరి సుబ్బారావు దత్త లు అందజేసి నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి కొల్లు రవీంద్ర సతీమణి, కొల్లు ఫౌండేషన్ అధినేత, కొల్లు నీలిమ మీడియాతో మాట్లాడుతూ ఒక కుటుంబం ముందుకు రావాలి అంటే మహిళపాత్ర ఎంతో ఆదర్శంగా పోషించాలి అన్నారు. కుటుంబంలో మహిళ ఎంతో ఉన్నతంగా ఆలోచిస్తూ పిల్లలను, ఆ కుటుంబాన్ని ఎలా వృద్ధిలోకి తేవాలి అని ప్రతినిత్యం ఆలోచిస్తూ పేదరికంతో సరిపోయి సరిపోని డబ్బులతో కుటుంబ గౌరవం కోసం ప్రతినిత్యం పోరాటం చేసే మహిళలకు అండగా ఉండాలి అనే ఉద్దేశంతో రోటరీ క్లబ్ వారు చక్కటి ఆలోచన చేసి 15 రోజులపాటు రోటరీ హాలులో ఉచిత కుట్టు శిక్షణ ఇప్పించి ఉచితంగా ఈరోజు 25 కుట్టు మిషన్లు పేద మహిళలకు అందిస్తున్న రోటరీ క్లబ్ వారి సేవలు మరువలేనివి అన్నారు.మహిళలకు కుట్టు శిక్షణ ఒక




విలువైన నైపుణ్యంగా ఉంటుంది. కుట్టు శిక్షణ ద్వారా మహిళలకు ఆర్థిక స్వలంబన, స్వయం నిర్భరం, మరియు అవగాహన పెంచేందుకు సహాయపడుతుంది అన్నారు. అన్ని వర్గాల మహిళలకు ప్రాథమిక కుట్టు మరియు టైలరింగ్ నైపుణ్యాలు అందించడం, మహిళలను ఒక ఉపాధి అవకాశంగా కుట్టు నేర్పించడం, వస్త్ర తయారీ, ఫ్యాషన్ మరియు కుట్టు వ్యాపారం ప్రారంభించడానికి మహిళలను ప్రోత్సహించడం, మహిళలు తమ కళాత్మకతను ఉపయోగించి ఆర్థిక స్వాలంబన సాధించడంలో విశ్వాసాన్ని పెంచడం. వ్యాపార సంబంధాలు, ధర నిర్ణయం, మార్కెటింగ్ వంటి కటింగ్, అమ్మకాలు నేర్చుకునే అవకాశాలు మహిళలకు వారి సామర్థ్యాలను అభివృద్ధి చేయడం ద్వారా వారి ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచుకోవచ్చు అన్నారు.రోటరీ క్లబ్ హాల్ లో గత 15 రోజుల నుంచి కుట్టు మిషన్ల ద్వారా శిక్షణ ఇచ్చి మహిళలను తీర్చిదిద్ది వారి ఆర్థిక అభివృద్ధికి సహకరిస్తున్న రోటరీ క్లబ్ సేవలు ఎనలేనివని కొల్లు నీలిమ అన్నారు.గత 15 రోజుల నుంచి రోటరీ క్లబ్బులో వివిధ డిజైన్లతో మహిళలు కుట్టిన వస్త్రములను శ్రీమతి కొల్లు నీలిమ పరిశీలించి కుట్టు శిక్షణ నేర్చుకున్న మహిళలను మెచ్చుకున్నారు.రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో కొల్లు నీలిమ ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, గొర్రెపాటి గోపీచంద్, 45వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్, పి. వి. ఫణి కుమార్, రోటరీ ఎన్ ,గవర్నర్, రావూరి సుబ్బారావు దత్త (దత్త), రొటేరియన్ ఎం. భాస్కరరావు, సీనియర్ రోటరీ ఎన్, డాక్టర్ బి. ధనవంతరి ఆచార్య, రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్, శ్రీమతి ఏ .జ్యోతి, మహేష్ చంద్ జాజు, జి. కృష్ణారెడ్డి, మచిలీపట్నం రోటరీ క్లబ్ అధ్యక్షుడు, లింగం మోజెస్, చల్లపల్లి ప్రసాద్, శివ బాబు, అబ్దుతున్నీసా , సాయి ప్రసాద్, డాక్టర్ రావి శ్రీనివాస్, ప్రైజెల్ రవిశంకర్, గౌరవపన్ కుమార్, ఏ. సాయి ప్రసాద్ సూర్యహాస్, శంషాద్ బేగం, పి. వి. గాయత్రి, బదుగు ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

### పవర్ లిఫ్టింగ్ విజేతను అభినందించిన

## ఎమ్మెల్యే తాతయ్య

జగ్గయ్యపేట నవంబర్27 సూర్యన్యూస్ పట్టణంలోని చెరువు బజారునకు చెందిన ముద్దా తిరపతమ్మ ఈనెల 21 నుండి 24 వరకు తమిళనాడు రాష్ట్రం శేలం లో జరిగిన సౌత్ ఇండియా పవర్ లిఫ్టింగ్ పోటీలలో 63 కేజీల జూనియర్స్ విభాగంలో ప్రథమ స్థానం గోల్డ్ మెడల్ సాధించారు. ఓవరాల్ గా స్ట్రాంగ్ ఉమెన్ గా నిలిచారు. బుధవారం శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)ను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా తాతయ్య తిరుపతమ్మను అభినందించారు. తిరుపతమ్మ మాట్లాడుతూ వివిధ టోర్నమెంట్లకు పాల్గొనడానికి అన్ని విధాల, ఆర్థికంగా సహాయ సహకారాలు అందిస్తున్నటువంటి ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్యకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తాళ్లూరి వెంకటేశ్వర్లు,గుడిసె నాగేశ్వరరావు,గాలం శ్రీను,చిలుకూరి కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యేకి అభినందనలు తెలిపిన కర్లపాటి

ఎన్టీఆర్ బ్యూరో నవంబర్ 27 సూర్య న్యూస్ ఇటీవల ముగిసిన అసెంబ్లీ సమావేశాలలో స్థానిక శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ కృషి అభినందనీయమని కర్లపాటి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు సామాజికవేత్త కర్లపాటి వెంకట శ్రీనివాసరావు పేర్కొన్నారు. శాసనసభలో 22 ఏ నిషేధిత భూ సమస్య, టిడ్కో గృహ సముదాయాల సమస్య, ముక్త్యాల లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ మునేరు డాం కు అవసరమైన నిధుల సమస్యలపై అలాగే వ్యవసాయ రంగానికి ఎంజీఎన్ఆర్ఇజీఎస్ నిధుల కేటాయింపుకై ప్రసంగించిన తీరు జగ్గయ్యపేట నియోజకవర్గ ప్రజల ఆకాంక్షలు గా ప్రతిధ్వనించాయని తెలిపారు. దశాబ్ద కాలంగా చట్టసభలో వారికి ఉన్న అనుభవం, నాయకత్వ పటిమ ఈ ప్రాంత అభివృద్ధికి తన నిబద్ధత, పాలనశక్తికి నిదర్శనంగా ఉన్నాయన్నారు.ఈ ఈ సందర్భంగా బుధవారం కర్లపాటి తన కార్యాలయంలో బహిరంగ లేఖను పత్రికా విలేకరులకు ప్రజలకు సామాజిక మాధ్యమం ద్వారా విడుదల చేశారు.



### నిమ్మల యువ శేఖర్ కు జన్మదిన వేడుకలలో జనసేన నాయకులు

గోరంట్ల నవంబర్ 27 సూర్య న్యూస్ తెలుగుదేశం యువ నాయకులు నిమ్మల యువసేన జన్మదిన వేడుకలలో గోరంట్ల జనసేన నాయకులు పాల్గొన్నారు. బుధవారం యువ శేఖర్ నివాసంలో జనసేన ఆధ్వర్యంలో బర్త్ డే కేకులు కట్ చేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి అనంతపురం జిల్లా కార్యదర్శి సురేష్,జిల్లా సంయుక్త కార్యదర్శి వెంకటేష్, జిల్లా కార్యక్రమాల కమిటీ సభ్యుడు పాగు తోట వెంకటేష్,మండల అధ్యక్షుడు సంతోష్, నియోజకవర్గ నాయకుడు అనిల్ కుమార్, మండల నాయకులు రాఘవేంద్ర, నరేష్, నాగేష్, శ్రీనివాసులు, తిరుపాలు, శ్రీరాములు, మల్లికార్జున,రమణ తదితరులు పాల్గొన్నారు.



### పి. ఎం. ఎఫ్. ఎం. ఇ పథకంలో

## కాఫీ ఉపకరణాలు

ఐటిడి ఏ పి.ఓ. వి. అభిషేక్

పాడేరు నవంబర్ 27సూర్య న్యూస్: స్వయం సహాయ సంఘాలలో సభ్యులుగా ఉన్నగిరిజన కాఫీ రైతులకు ప్రధాన మంత్రి ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్ప్రైజెస్ పథకం (పి. ఎం. ఎఫ్. ఎం. ఇ ) లో కాఫీ ఉప కరణాలు మంజూరు చేయడానికి తగిన చర్యలు చేపట్టాలని ఐటిడి ఏ పి. ఓ. వి. అభిషేక్ పేర్కొన్నారు. బుధవారం ఆయన కార్యాలయంలో కాఫీ బోర్డు అధికారులు, ఐటిడి ఏ కాఫీ విభాగం అధికారులు, డి. ఆర్. డి. ఏ, బ్యాంకు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన కాఫీ రైతులకు కాఫీ ప్రాసెసింగ్కు అవసరమైన కల్లాలు, బేబీ పల్పర్లు, అల్యూమినియం నిచ్చెనలు, టార్పాలిన్లు 35 శాతం రాయితీపై లబ్దిదారులకు అందిస్తామన్నారు. కల్లం రూ.55 వేలు, బేబీ పల్పలర్లు రూ.42 వేలు, అల్యూమినియం నిచ్చెన రూ.15 వేలు, టార్పాలిన్ రూ. 5 వేలు రాయితీపై అందిస్తామని చెప్పారు. పథకానికి మొత్తం రూ.1 లక్ష 33 మూడు వేలు వ్యయం అవుతోందన్నారు. రాయితీ పోను మిగిలిన మొత్తాన్ని బ్యాంకుల నుండి రుణం అందిస్తారని చెప్పారు. పి. ఎం. ఎఫ్. ఎం. ఇ పథకం గురించి మండల స్థాయిలో స్వయం సహాయక సంఘాల సభ్యులతో సమావేశం నిర్వహించి అవగా హన కల్పించాలని సూచించారు. లబ్దిదారులకు రుణాలు అందించడానికి బ్యాంకులు సహకారం అందించాలని కోరారు. పథకాన్ని పారదర్శకంగా అమలు చేసి లబ్దిదారులకు కాఫీ ఉపకరణాలను అందించాలని అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో ఐటిడి ఏ సహాయ ప్రాజెక్టు అధికారి ఎం. వేంకటేశ్వరరావు, కాఫీ బోర్డు డి. డి. ఎస్.రమేష్, కాఫీ సహాయ సంచాలకులు ఎన్. అశోక్, డి. ఆర్.డి.ఏ.పి.డి. వి.మురళి, యూనియన్ బ్యాంకు మేనేజర్ ఎల్. భాను చందర్, ఫీల్డు అధికారి ఎస్.రఘు కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## సభ్యత్వ నమోదు వల్ల ఎన్నో ప్రయోజనాలు

పామిడి నవంబర్ 27 సూర్య న్యూస్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతి ఒక్క కార్యకర్త సభ్యత్వ నమోదు చేసుకున్న ప్రతి ఒక్కరికి తెలుగుదేశం పార్టీ సభ్యత్వం ఉంటే అందరూ ఒకటే సమానంగా చూసుకొనే బాధ్యత తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు అందులో భాగంగానే గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యుడు గుమ్మనూరు జయరాం మండల ఇన్చార్జి ఈశ్వర్ ఆదేశాల మేరకు పామిడి పట్టణంలో 9వ వార్డు నందు బి మోహన్ కృష్ణ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు కాలనీవాసులు స్వచ్ఛందంగా వచ్చి మాకు సభ్యత్వం చేయిస్తే మాతోపాటు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడానికి కూడా మా బాధ్యతగా పని చేస్తాము అందుకోసం ప్రతి ఒక్కరు సభ్యత్వ నమోదు చేయించుకుంటామని స్వచ్ఛందంగా ముందుకు రావడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రంగనాయకులు, సుంకప్ప నల్లబోతుల శ్రీనివాసులు ,వెంకటరమణ, హనుమంతు ,కేశవాచారి ,తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# రైతుల సమస్యలు తీర్చడానికే పొలం పిలుస్తోంది

రాయదుర్గం నవంబర్ 27 సూర్య న్యూస్ గ్రామాల్లో పొలం పిలుస్తుంది అనే కార్యక్రమం ఏర్పాటు చేశారు, బుధవారం రాయదుర్గం మండలంలోని సదం, వడ్రవనూరు, గ్రామాల్లో సహాయ వ్యవసాయ సంచాలకులు వారి అధ్యక్షతన పొలం పిలుస్తుంది కంది, పంటను, పరిశీలించారు,శనగపచ్చ పురుగు, మారుకా, మచ్చల, పురుగులు, ఉధృతిని గమనించారు, తదుపరి సమావేశం నందు వీటి నివారణ చర్యల నిమిత్తం పురుగు ఉధృతి గమనించిన వెంటనే ఐదు శాతం పేపర్ నూనెను పిచికారీ చేసుకోవాలని, పురుగు ఉధృతి అధికంగా ఉన్న యెడల నావల్యూరాల్ ఇమామెక్టిన్ బెంజోయేట్ ఒక గ్రామ ఒక లీటర్ నీటికి కలిపి 15 రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారీ చేసుకోవాలని తెలియజేశారు, ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కింద రబి లో సాగు చేసిన పంటలకు కామన్ సర్వీస్ సెంటర్ లేదా డిజిటల్ అసిస్టెంట్, పోస్ట్ ఆఫీస్ నందు పంట బీమాకు సంబంధించిన ప్రీమియంను చెల్లించాలని తెలిపారు, ఈ నెల 30వ తేదీన శుక్రవారం వర్ష సూచన ఉన్నందువలన వరి




కోతలను నిలుపుదల చేయాలని కోసిన ధాన్యాన్ని భద్రపరుచుకోవాలని తెలియజేశారు, ఆర్ ఎ డి పథకం కింద ఎఫ్ పి ఓ సంఘాల కింద ఉన్న రైతులకు రాయితీ కింద వివిధ రకాల యాంత్రికరణ పరికరాలను మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు, ఇందులో అత్యధికంగా రెండు లక్షల రూపాయలను రాయితీ వర్తిస్తుందని తెలియజేశారు, ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కింద రైతుల ప్రీమియం చెల్లించుకోవడానికి డిసెంబర్ 15వ తారీకు చివరి దాకా ఉంటుందని తెలిపారు, రబి లో సాగుచేసిన ప్రతి ఒక్క రైతు సేవ కేంద్రం సిబ్బందిని సంప్రదించి డిజిటల్ పంట నమోదును చేయించుకోవాలని అన్నారు, ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు లక్ష్మానాయక్, మండల వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారి, రైతు సేవా కేంద్రం సిబ్బంది, గ్రామ రైతులు పాల్గొన్నారు

సూర్య

గురువారం 28 నవంబర్, 2024

## విద్యార్థులకు ఏరీస్ కంపెనీ వారిచే

# లంచ్ బాక్స్‌ల వితరణ

**ఏరీస్ 56వ వ్యవస్థాపక దినోత్సవాన్ని జరుపుకున్న కంపెనీ, మరియు ఎరువుల దుకాణదారులు, రైతులు**

**హొళగుంద నవంబర్ 27 సూర్య న్యూస్:** రైతులకు ఎల్లప్పుడూ అండదండలా ఉండే ఏరీస్ ఎరువుల మందుల కంపెనీ యొక్క 56 వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా



హొలగుంద మం డల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కంపెనీ నిర్వాహకులు, ఎరువుల దుకాణ దారులు, రైతులు వ్యవస్థాపక దినోత్సవాన్ని ఘనంగా జరుపు కున్నారు. ఈ వేడుకలల్లో భాగంగా ఏరీస్ బృందం వారు విద్యార్థులకు ఏరీస్ కంపెనీ యొక్క ఉత్పాదనలు మరియు వాటి యొక్క విశిష్టతను విద్యార్తులకు అవగాహన కల్పించి పంటలో వచ్చే సమస్యలను మరియు సమగ్ర పోషక యాజమాన్యం యొక్క విశిష్టతను,మట్టి పరీక్ష పరికరం, ఉపయోగాలను విశిష్టతను వేడుకలకు హాజరైన విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం పదవ తరగతి చదువుతున్న 250 మంది విద్యార్థులకు లంచ్ బాక్సులను బహుమ తులుగా అందజేశారు. ఏరీస్ ప్రతినిధులు జయప్రదీప్, సుబ్రమణియన్ మరియు సురేష్ ప్రసంగిస్తూ ఏరీస్ నాణ్యతకు,చాలా ఎక్కువ ప్రాదాన్యతనిస్తుందని, రైతులకు మునిపటి వలె మునుముందు కూడా సహాయసహకారాలను అందిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏరీస్ కంపెనీ బృందం హెడ్ మాస్టర్ నజీర్ అహ్మద్, స్తానిక డీలర్ బిస్మిల్లా ఫర్టిలైజర్స్ షాపు యజమాని సైఫుల్లా , ఏరీస్ బృందం ఎస్ వో గణేష్, ఎక్సటెన్షన్ ఆఫీసర్ హస్వంత్ రెడ్డి, మరియు ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 35 వేల హెక్టార్లలో...

# ఆయిల్ ఫామ్ సాగు లక్ష్యం

**రాష్ట్ర అడిషనల్ డైరెక్టర్ బాలాజీ నాయక్**

**ఆయిల్ ఫామ్ పంటల సాగుకు రైతులు ముందుకు రావాలి**

**ఒక హెక్టారుకు 22 మెట్రిక్ టన్నుల పంటను తీసుకోవచ్చు**

**రైతుకు రెండు లక్షల లాభసాటి ఆదాయం**

**రుద్రవరం నవంబర్ 27 సూర్య న్యూస్** రాష్ట్రంలో 35 వేల హెక్టార్లలో ఆయిల్ ఫామ్ పంటను పండించే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగడం జరుగుతుందని రాష్ట్ర





అడిషనల్ డైరెక్టర్ బాలాజీ నాయక్ అన్నారు. బుధవారం మండలంలోని చిన్న కంబాలూరు గ్రామ సమీపంలో త్రీ ఎఫ్ కంపెనీవారు థాయిలాండ్ దేశానికి చెందిన సిరాడ్ పొట్టి రకానికి చెందిన మొక్కలతో ఏర్పాటుచేసిన ఆయిల్ ఫామ్ నర్సరీని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన నర్సరీ పరిసరాలను ప్రాథమిక దశలో పెంచే మొక్కల పరిసరాలను , మొక్కలను, మొక్కలకు అందించే పోషకాలను తెలిపే యంత్రాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అన్ని మండలాలలో ఆయిల్ ఫామ్ పంటల సాగుకు మొక్కలను సరఫరా చేసే విధంగా చిన్న కంబాలూరు గ్రామంలో దాదాపు నాలుగు హెక్టార్లలో ఉద్యాన శాఖ వారి ఆధ్వర్యంలో ఆయిల్ ఫామ్ నర్సరీని ఏర్పాటుచేసి మంచి నాణ్యమైన మొక్కలను పెంచడం ఎంతో హర్షించదగ్గ విషయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 24 , 25 సంవత్సరానికి గాను ఆయిల్ ఫామ్ పంటల సాగుకు 380 కోట్ల రూపాయలను ఇవ్వడం ఒక సంచలన నిర్ణయం అన్నారు. ఇతర దేశాలపై ఆధారపడకుండా మనదేశంలో మనమే మన రైతుల చే ఉత్పత్తి చేయడం ప్రొడక్షన్, రక్షణను కల్పిస్తూ రెండు లక్షల 27 వేల హెక్టార్లలో ఆయిల్ ఫామ్ పంటను సాగు చేయడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగానే ఈ ఏడాది 35 వేల హెక్టార్లలో ఆయిల్ ఫామ్ పంట సాగును చేయాలన్న లక్ష్యంతో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో ముందుకు సాగడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలోని ప్రతి రైతు భావితరాలను దృష్టిలో ఉంచుకొని మన ప్రజలకు సరిపోయే విధంగా మనమే ఆయిల్ ఫామ్ పంటను సాగు చేసేందుకు ముందుకు రావాలని రైతులను ఆయన కోరారు. ఈయన వెంట జిల్లా అడిషనల్ డైరెక్టర్ నాగరాజు, త్రీ ఎఫ్ కంపెనీ రాష్ట్ర జనరల్ మేనేజర్ విజయ ప్రసాద్, జిల్లా జోనల్ అధికారి వెంకట ప్రసాదు , ఉద్యాన శాఖ అధికారి శ్రీధర్ బాబు, త్రీ ఎఫ్ కంపెనీ సిబ్బంది ఉన్నారు.

## ప్రతి మండలంలోను...

# వంద ఫారంపాండ్స్ నిర్మాణం

**ఐటిడి ఏ పి.ఓ. వి. అభిషేక్**

**పాడేరు నవంబరు 27 సూర్య న్యూస్:** మహాత్మా గాంధి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ప్రతీ మండలంలో వంద ఫారంఫాండ్స్ నిర్మాణానికి అవసరమై పనులు




గుర్తించాలని ఐటిడి ఏ పి . ఓ. వి. అభిషేక్ పేర్కొన్నారు. పనులు వచ్చేనెల 25 నాటికి పూర్తి చేయాలని చెప్పారు. బుధవారం ద్వమా ఆధ్వర్యంలో స్థానిక కాఫీ హౌస్లో ఎంజి ఎన్ ఆర్ జి ఎస్ పథకం క్షేత్ర స్థాయి అధికారులు, సిబ్బందికి నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి పనులు నిర్వహణలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఎంతగానో దోహద పడుతుందన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో చేయడానికి అవసరమైన పనులు గుర్తించాలని చెప్పారు. ఉపాధి హామీ జాబ్ కార్డు కలిగిన ప్రతీఒక్కరికి పనులు కల్పించాలని సూచించారు. ఎగ్రామీణ ప్రజలకు ఉపాధిపొందడానికి జాబ్ కార్డులు ఉపయోగ పడతాయన్నారు. అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికి జాబ్ కార్డులు మంజూరు చేయాలని ఆదేశించారు . క్షేత్ర స్థాయిలో ఉపాధి హామీ పనులపై ఎన్ ఆర్ ఇ జి ఎస్ సిబ్బందికి అవగాహన ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ద్వా మా పి.డి. విద్యాసాగర్ ఇంజినీరింగ్ కన్సల్టెంట్లు, ప్లాంటేషన్ సూపర్వైజర్లు, సాంకేతిక సహాయకులు, ద్వమా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి సౌందర్యం కలిగిన పర్యాటక ప్రాంతం..

# విజయవనం పుల్లయ్య పార్క్

**రూ.1.4 కోట్లతో విజయవనం అభివృద్ధి**

**కార్తీక వన మహోత్సవం లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు నవంబర్ 27 సూర్య న్యూస్ :** ప్రకృతి సౌందర్యం కలిగిన పర్యాటక ప్రాంతం..విజయవనం (పుల్లయ్య పార్క్)



అని,రూ. 1.4 కోట్లతో విజయవనం అభివృద్ధి చేయడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు.బుధవారం కర్నూలు నగర శివార్లలోని వెంకన్న బావి దగ్గర గల విజయవనం (పుల్లయ్య పార్క్) లో జిల్లా అటవీ శాఖ అధికారి శ్యామల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్తీక వన మహోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, జాయింట్ కలెక్టర్ డా. బి.నవ్య, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విజయవనం పచ్చదనం, ఆహ్లాదకరమైన వాతావరణంతోఅలరారుతోందన్నారు..విజయవనం రూ. 1.4 కోట్లతో అభివృద్ధి జరుగుతోందని, ప్రస్తుతం కోటి రూపాయలతో అభివృద్ధి పనులు పూర్తయ్యాయని, మరో రూ.40 లక్షలతో యోగా పార్క్, పిల్లల ఆటలు ఆడే ప్రాంతాన్ని అభివృద్ధి చేయడం జరుగుతోందని కలెక్టర్ తెలిపారు. ఈ పార్కు ను పర్యాటక పరంగా మరింత అభివృద్ధి చేస్తామని కలెక్టర్ తెలిపారు..పట్టణీకరణ నేపథ్యంలో అటవీ ప్రాంతం తగ్గిపోతోందని, అటవీ శాఖ ఆధ్వర్యంలో నగరవనాలను అభివృద్ధి చేయడం జరుగుతోందన్నారు..



ప్రజలు సెలవు సమయాలలో కాలుష్య ప్రాంతాలకు దూరంగా ఉన్న ఇలాంటి ప్రాంతాలకు వచ్చి సమయాన్ని



గడపడానికి అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు.. నిత్యం పని ఒత్తిడితో గడిపే అధికారులకు మానసిక ప్రశాంతత కూడా అవసరమన్నారు..అధికారులు ఒత్తిడి ని అధిగమించి, మరింత ఉత్సాహంగా పని చేసేందుకు ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనడం ఎంతగానో అవసరమని కలెక్టర్ పేర్కొన్నారు. పర్యాటకులు ప్రకృతి సౌందర్యం కలిగిన



విజయవనాన్ని సందర్శించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు..

**ఆట,పాటలతో ఉల్లాసంగా గడిపిన అధికారులు...** నిత్యం పని ఒత్తిడి తో ఉండే కలెక్టర్, జాయింట్ కలెక్టర్, జిల్లా అధికారులు కాసేపు వాటిని మర్చిపోయి ఆట,పాటలతో ఉల్లాసంగా గడిపారు.., మ్యూజికల్ చైర్స్, టగ్ ఆఫ్ వార్, వాలీ బాల్ ఆటల్లో పాల్గొన్నారు..జిల్లా కలెక్టర్ టగ్ ఆఫ్ వార్, వాలీ బాల్ ఆటల్లో, జాయింట్ కలెక్టర్ మ్యూజికల్ చైర్స్ లో అధికారులతో కలిసి ఆడారు.. టగ్ ఆఫ్ వార్, వాలీ బాల్ ఆటల్లో కలెక్టర్ టీం గెలుపొందింది.. తొలుత కలెక్టర్, జాయింట్ కలెక్టర్ విజయవనం లో మొక్కలు నాటారు... అనంతరం ఉసిరి చెట్టు వద్ద పూజాదికాలు నిర్వహించారు. కార్యక్రమంలో కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, సిపిఓ హిమ ప్రభాకర్ రాజు, జడ్పీ సీఈవో నాసర రెడ్డి,ఆర్ అండ్ బి ఎస్ఈ మహేశ్వర రెడ్డి, పంచాయతీ రాజ్ ఎస్ఈ రామచంద్రారెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వరలక్ష్మి, ఏపీ ఎం ఐ పి పిడి ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# ఏసీపీ డమ్మీ...బాబీయే అన్నీ..!

**పశ్చిమ నియోజకవర్గం ప్లానింగ్లో చక్రం తిప్పుతున్న నాయకులు**

**విశాఖపట్నం/కంచరపాలెం నవంబర్27సూర్య న్యూస్** జీవీఎంసీ,జోన్5,97వ వార్డులో సుభాష్ నగర్,తుమ్మడపాలెం కంచరపాలెం సచివాలయం సంఖ్య,301,302,అనాధికారిక



అక్రమ నిర్మాణాలు కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత సరవేగంగా జరుగుతున్నాయని నాయకులు అక్రమ నిర్మాణాలకు వెన్నుదన్నుగా ఉన్నారు టౌన్ ప్లానింగ్ నియమ నిబంధనలకు చట్టాలకు జీవోలకు వ్యతిరేకంగా అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారు అక్రమ నిర్మాణాలు నిర్మించే వారికి సహకరిస్తూ భారీగా ముడుపులను వసూలు చేస్తూ వీరు జేబులు నింపుకుంటున్నారు ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్నారని స్థానికులు వాపోతున్నారు చిన్న నిర్మాణాలు అయితే సెటిల్మెంట్లు పెద్ద నిర్మాణాలు అయితే అపార్ట్మెంట్లో అడుగుతున్నారని విశ్వసనీయ సమాచారం ఏదేమైనప్పటికీ టౌన్ ప్లానింగ్ అధికారులు కుర్చీలకే పరిమితం చేసి కొంతమంది చోటా నాయకులు టౌన్ ప్లానింగ్ వ్యవస్థలోనే కీలకమైన పాత్ర పోషిస్తూ ప్రభుత్వ ఆదాయానికి 100శాతం నష్టం చేకోరే దిశగా అడుగులు వేస్తున్నారన్నది వాస్తవ సత్యం అని స్థానికులు బాహాటంగానే విమర్శలు చేస్తున్నారు ఈ నిర్మాణాలపై సిపి మీనా ఇప్పటికే వివరణ కోరినప్పటికిని నాయకులు పలుకుబడి దగ్గర ఈమె చర్యలు తీసుకోవడానికి ముందుకు వస్తారా అన్న ప్రశ్న కూడా ప్రజల మధ్యలో మెదలాడుతుంది పశ్చిమ నియోజకవర్గంలో టౌన్ ప్లానింగ్ వ్యవస్థను చూసుకునేందుకు కుటమి ప్రభుత్వంలో ఉన్న ఒక నాయకుడు ప్రధాన అనుచరుడే ఈ బాబి అని స్థానికులు అంటున్నారు ఈయన ఎంత చెప్తే టౌన్ ప్లానింగ్ అంతా అని ఈయన మాట జవదాటే పరిస్థితులు టౌన్ ప్లానింగ్ వారి దగ్గర లేవని స్థానికులు అంటున్నారు వాస్తవ సత్యాలు ఈ నిర్మాణాలు చూస్తూనే అర్థమవుతుందని ఈ నిర్మాణాల ముమ్మాటికీ నాయకుల హస్తం ఉందని స్థానికులు అంటున్నారు చూడాలి మరి అక్రమ నిర్మాణాలకి కూటమి నాయకులు సహకరిస్తున్నారా లేదు అన్నది ఈ నిర్మాణాల ఉనికిని బట్టి అర్థమవుతుందని జీవీఎంసీ కమిషనర్ ఇటువంటి మూడో వ్యక్తుల ప్రమేయం లేకుండా చట్టపరంగా అనధికారిక నిర్మాణాలపై చర్యలు తీసుకొని టౌన్ ప్లానింగ్ పరువు ప్రతిష్టను కాపాడి అధికారుల యొక్క ఉనికిని కాపాడవలసిన బాధ్యత కమిషనర్ పై ఉందని స్థానికులు అంటున్నారు.

# కొడవలూరు రైల్వే అండర్ బ్రిడ్జి కింద హిజ్రా హత్య

**కొడవలూరు నవంబర్ 27 సూర్య న్యూస్** : నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గం కొడవలూరు మండలం తపా తోపు రైల్వే అండర్ బ్రిడ్జి కింద జరిగిన మర్డర్ హిజ్రా నాయకురాలు హాసిని నిన్న రాత్రి విడవలూరు మండలం పార్లపల్లి గ్రామంలోని శివాలయం నందు పూజా కార్యక్రమాలు ముగించుకొని తిరిగి తన కారులో నెల్లూరుకు వస్తుండగా రాత్రి 11 గంటల 30 నిమిషాల సమయంలో కొడవలూరు మండలం తపతోపు రైల్వే అండర్ బ్రిడ్జి కింద తన కారును వెనుక నుంచి వస్తున్న ఒక కారు,ఎదురుగా వస్తున్న ఒక కారు అడ్డగించి అందులో నుంచి గుర్తు తెలియని వ్యక్తులు బయటకు వచ్చి విచక్షణారహితంగా కత్తులతో పొడిచి అక్కడి నుంచి పరారైనట్టు తదుపరి ఆమెను 108 వాహనంలో నెల్లూరు ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందినట్లు పోలీస్ వారు వెల్లడించారు.






## హాస్టల్ విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేసిన

# ఎంపిడిఓ విశ్వ మోహన్

**తుగ్గలి నవంబర్ 27సూర్య న్యూస్** : తుగ్గలి మండలం పరిధిలోని ఆర్.ఎస్ పెండేకల్ నందు గల సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహాన్ని మండల ఎంపిడిఓ అధికారి విశ్వ మోహన్ బుధవారం రోజున తనిఖీ చేశారు. అనంతరం వసతి గృహంలో ఉన్న విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెడుతూ విద్యార్థులకు స్టడి అవర్స్ చేయిస్తూ విద్యార్థుల అభివృద్ధికి తోడ్పడాలని వార్డెన్ కు



తెలియజేశారు. వసతి గృహంలో ఉన్న విద్యార్థుల హాజరు పట్టికను మొదలైన రికార్డులను పరిశీలించారు. అనంతరం హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ పి.సుంకన్న ఆద్వర్యంలో వసతి గృహంలో ఉన్న విద్యార్థులకు ఎంపీడీవో విశ్వమోహన్ దుప్పట్లను పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ఎంపీడీవో మాట్లాడుతూ ప్రభుత్వ సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని చక్కగా చదువుకొని ఉన్నత స్థాయిలో నిలవాలని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ సిబ్బంది మనోహర్,బాలస్వామి, ఆనంద్ మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధుల చెక్కులను అందించిన ఎమ్మెల్యే మద్దిపాటి

**గోపాలపురం నవంబర్ 27 సూర్య న్యూస్ :** ఆపదలో ఉన్న వారిని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆదుకుంటుందని ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు అన్నారు. బుధవారం మండలంలో 6,14,32 సీఎంఆర్ఎఫ్ ఫండ్ చెక్కులను పలు గ్రామాలలో లబ్ధిదారులకు అందజేశారు. బీమో లు గ్రామంలో దో ప్ప సాని .శ్రీను కి, రూ. 25 వేల 166, వాదాలకుంట గ్రామంలోకొడమంచిలి సోమయ్యకిరూ,70300, గుడ్డి గూడెం గ్రామంలో సుంకర శ్రీహరి, రూ 2, 17300, వేములూరి రామారావు, రూ,45000, జగన్నాథపురం గ్రామంలో యే ల్లిన. సత్యనారాయణకు, రూ 1,6,800, కరగపాడు గ్రామంలో, పంది వెంకట లక్ష్మికిరూ,25656, కోణాల శ్రీను, రూ 1,23,730, సీఎం సహాయ నిధుల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మద్దిపాడు వెంకటరాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అనారోగ్యంతో ఉన్నవారిని, దీర్ఘకాలిక రోగాలతో బాధపడుతున్న వారిని, ఆపదలో ఉన్న వారిని రాష్ట్ర ప్రభుత్వం



తక్షణమే ఆదుకుంటుందని అన్నారు. బడుగు బలహీన వర్గాల ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నో సంక్షేమ అభివృద్ధి పథకాలు అమలు చేస్తుందని, వైద్య రంగానికి ఎంతో ప్రాధాన్యత నిస్తుందని, వైద్యం చేయించుకోలేని పేద వర్గాల వారికి. ఆరోగ్యశ్రీ తో పాటు, మానవతా దృక్పథంతో, ముఖ్యమంత్రి సహాయ నిధి తో సహాయం అందించడం అభినంద నీయ మన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రొంగల సత్యనారాయణ, వడ్లమూడి రమేష్, గద్దె హరిబాబు, కోర్లపాటి. రాము, జేష్ట శ్రీనివాసరావు, గంద్రోతు శ్రీనివాసరావు, నూతంగి దొరబాబు, కూనపోం. ప్రసాద్ బాబు, టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మాపై ఆరోపణలు వద్దు సచివాలయం
# కార్యదర్శి శ్రీనివాసరావు

**విడవలూరు నవంబర్ 27 సూర్య న్యూస్** నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గ విడవలూరు మండలం ముదివర్తి గ్రామంలో ఆరోపణలు చేస్తున్నారని అక్కడి సచివాలయం కార్యదర్శి శ్రీనివాసరావు మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఎటువంటి పనులు చేయకుండా మాపై ఆరోపణ చేస్తున్నారని గ్రామంలో నీటి సమస్య గాని, వీధిలైట్ల సమస్య గాని, డ్రై నీళ్ల సమస్య గాని వాటి మీద సమావేశం ఏర్పాటు చేయమన్న గాని రేపు పెడతాం ఎల్లుండి పెడతామని వాయిదాలు వేసుకుంటూ అసలు పెట్టకుండా ఇలా చేశారని అన్నారు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోలేదని అన్నారు కొన్ని పనులకు తీర్మానాలు కూడా ఇవ్వకుండా నన్ను ఇబ్బంది పెట్టారని. ఎంపీడీవో దగ్గర కూడా ఈ సమస్య తీసుకొని వెళ్లానని అన్నారు అలాగే ఉపసర్పంచ్ శరత్ చంద్ర మాట్లాడుతూ సర్పంచ్ గ్రామంలో అసలు సమస్యలు పట్టించుకోవటం లేదని సచివాలయం సెక్రటరీ దగ్గరికి తీసుకొని వెళ్ళాము అని ఆయన ద్వారా కూడా సమస్యలు తీరలేదని ఆయనపై ఆరోపణలు చేస్తున్నారని అవి తగదు అని అన్నారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శరత్ చంద్ర, గ్రామస్తులు పాల్గొన్నారు.



## వర్షం కురిస్తే భయం గుప్పిట్లో
# బేడా బుడుగా జంగం ప్రజల బ్రతుకులు

### ఇల్లు స్థలాలు మంజూరు చేయండి- సిపిఐ

**రాయదుర్గం నవంబర్ 27 సూర్య న్యూస్ :** ఇల్లు స్థలాలు మంజూరు చేయాలని బుధవారం రాయదుర్గం పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయంలో సిపిఎం పార్టీ ధర్నా పేర్కొన్నారు, పట్టణంలోని జీవనం కలుగుతున్నప్పటికీ ఎంతవరకు ఎటువంటి ఇంటి స్థలాలు ప్రభుత్వం నుండి లబ్ధి పొందలేదు అన్నారు, ఇంటి స్థలాలు లేక ఇంటి బడగా కట్టుకునే సోమత లేక బొంతడే రాల్లోనే విష పురుగులు ఎలుకలు డేరాలలో తప్పనిసరిగా నీ బొంద డేరా లోనే జీవనం సాగించడం జరుగుతుం దన్నారు, అనేక సమస్యలు ఎదుర్కొంటున్న వారికి మరో పెద్ద సమస్య వర్షం వస్తే నరకం అనుభవిస్తున్నారన్నారు, అనారోగ్యంతో బాధపడుతున్నామని ఓచోట ఇంటి స్థలాలు ఏర్పాటు చేసి వారికి న్యాయం చేయాలని ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు, తాసిల్దార్, స్పందించి వారికి న్యాయం చేయాలన్నారు, 40 కుటుంబాలు ప్రజలు జీవనం కోసం అడుక్కున్న డబ్బులతో రాయదుర్గం పట్టణం చివరిలో మల్లాపురం రూట్ కొండ ప్రాంతంలో వారం రోజులుగా దాదాపు 3 లక్షల 50,000వేల తో ఖర్చుచేసి గుండ్లను తొలగించే గుంతలను పూడ్చుకొని డేరాలు వేసుకోవాలని మునపటి డేరాలను తొలగించారు అన్నారు, ఈ స్థలం మాకు కేటాయించారని వేరే వాళ్ళు ఆ స్థానిక ప్రజల సంఘం బోర్డు పీకి వారి బోర్డును ఏర్పాటు చేసుకున్నారు అన్నారు, గత పది సంవత్సరాలుగా పైగా వారు ప్రభుత్వానికి విద్యుత్ బిల్లులు చెల్లిస్తున్నారు సహా ప్రతి ఒక్కటి ప్రతి కుటుంబానికి ఉన్నప్పటికీ ఇన్ని సంవత్సరాల్లో ఏ ప్రభుత్వం కూడా వారి వైపు కన్నెత్తి చూసిన సందర్భాలు లేవన్నారు, వైసిపి ప్రభుత్వం ఒకటి చెప్పి ఒకటి చేసి పోతే కనీసం ఈ ప్రభుత్వమైనా వచ్చి తమకు గూడు ఏర్పాటు చేసిందన్న నమ్మిన ప్రజలు ఇప్పుడు ఆందోళన వ్యక్తం చెందుతున్నారు, వీరిలో కొంతమందికి రేషన్ కార్డులు లేక ప్రభుత్వ పథకాలు ప్రభుత్వం నుంచి వచ్చే రేషన్ వారికి ఏం మాత్రం కూడా అందడం లేదు అన్నారు, రేషన్ కార్డులు మంజూరు కార్యక్రమంలో వారికి అందేలాగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతీకచర్యలు తీసుకోవాలి, ఐదు లక్షలతో ప్రతి ఒక్కరికి ఇల్లు నిర్మాణం చేపట్టి ఇవ్వాలి బ్రతుకు తెరువు కోసం ఎక్కడికి వెళ్లి డేరాలు ఏర్పాటు చేసుకున్న అక్కడి వారు మమ్మల్ని తరిమి కొట్టడం బెదిరించడం ప్రజా జీవితంలో తమకు బ్రతికే స్వచ్ఛ లేదంటూ వారు ఆందోళన చెందుతున్న ప్రభుత్వానికి మాత్రం వీరి పట్టడం లేదు అన్ని భరత కమ్యూనిటీ పార్టీ సిపిఐగా తాసిల్దార్ వారుకు తెలియజేస్తున్నాం న్నారు.






## బ్యాలెట్ ద్వారా ఎన్నికలు జరిపించాలని
# దాఖలైన పిటిషన్ కొట్టివేత

**మచిలీపట్నం నవంబర్ 27సూర్య న్యూస్ :** బ్యాలెట్ పేపర్ల ద్వారా దేశంలో ఎన్నికలు జరిపించాలని కోరుతూ సుప్రీం కోర్టులో దాఖలైన ఒక ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని కోర్టు మంగళవారం కొట్టివేసినట్టు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ తెలిపారు. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వివేక్ యాదవ్ పూర్తి వివరాలతో కూడిన ప్రకటన విడుదల చేసినట్లు పేర్కొన్నారు. మత ప్రచారకుడు డా.కె.ఏ. పాల్ దాఖలు చేసిన ఈ ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని న్యాయమూర్తులు జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ పి. బి. వరలె లతో కూడిన డివిజన్ బెంచ్ కొట్టివేసినట్టు వెల్లడించారు. వ్యాజ్యంపై విచారణ సందర్భంగా ఈ.వి.ఎం.టాంపరింగ్ కు గురవుతున్నాయని పలు రాజకీయ పార్టీల నాయకులు మాట్లాడుతున్న విషయాన్ని పిటిషనర్ డా. పాల్ ప్రస్తావించగా, జస్టిస్ విక్రమ్ నాథ్ ఈ విషయమై మాట్లాడుతూ "ఎన్నికల్లో తాము గెలిస్తే ఈ.వి.ఎం.లు టాంపరింగ్ కాలేదని, ఎన్నికల్లో ఓటమిపాలయితే టాంపరింగ్ జరిగిందని కొన్ని రాజకీయ పార్టీలు వ్యాఖ్యానించడం పరిపాటిగా మారిందని పేర్కొన్నట్టు తెలిపారు.



# మల్లాపల్లి పొలం సమస్యపై ఆర్డీఓ విచారణ

**గోరంట్ల నవంబర్ 27 సూర్య న్యూస్** మండలంలోని మల్లాపల్లి రెవిన్యూ గ్రామ పరిధిలోని మల్లాపల్లి గ్రామానికి చెందిన చెన్నప్పకు ఇతరులకు ఉన్న 2ఎకరాల భూ సమస్యపై పుట్టపర్తి ఆర్డీఓ సువర్ణ బుధవారం విచారణ చేపట్టారు. తనకు చెందిన రెండు ఎకరాల భూమికి పట్టాదారు పాసు పుస్తకం చేయడం లేదని జిల్లా కేంద్రం పుట్టపర్తిలో జరిగిన స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్కు ఫిర్యాదు చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు పుట్టపర్తి ఆర్డీఓ సువర్ణ గ్రామానికి చేరుకని విచారణ చేపట్టారు. అనంతరం హిందూ శ్మశాసన వాటికి స్థలం హదులు పరిశీలించారు. శ్మశాన వాటికి అక్రమణలకు గురి కాలేదని తేల్చారు. అనంతరం సర్పంచ్ శివానంద జెసిబితో పరిసరాలను శుభ్రం చేయించారు. ఆర్డీఓ వెంట సోమ శేఖర్ రెడ్డి, వి.ఆర్.ఓ పవన్ కుమార్ తదితరులు ఉన్నారు.




## గ్యాస్ గోడౌన్,హెచ్ పి పెట్రోల్ బంకు తనిఖీ చేసిన....
# జి సి సి చైర్మన్ కిడారి. శ్రావణ్ కుమార్

**పాడేరు నవంబర్ 27సూర్య న్యూస్:** హుకుంపేట మండలం కేంద్రంలో ఉన్న జి సి సి గ్యాస్ గోడౌన్,హెచ్ పి పెట్రోల్ బంకుని జి సి సి చైర్మన్ కిడారి. శ్రావణ్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హుకుంపేట మండలం ప్రజలు చైర్మన్ దృష్టికి తీసుకు వెళ్తూ హుకుంపేట మండలం చెందిన 4600 ఇండియన్ గ్యాస్ లను పాడేరు గోడౌన్ నుండి హుకుంపేట మండలానికి బదిలీ చేయాలని వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా చైర్మన్ శ్రావణ్ కుమార్ స్పందిస్తూ... ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి తో స్వయానా ఫోన్లో మాట్లాడి తక్షణమే హుకుంపేట మండలం సంబంధించిన గ్యాస్ వినియోగదారులను ట్రాన్స్ఫర్ చేయాలని, హుక్కుంపేటకు సంబంధించిన వాళ్లను పాడేరు లో ఉండడం వలన ప్రయాణ చార్జీ అధిక భారం అవుతుందని, దీనివల్ల ప్రజలకు ఇబ్బంది కరంగా ఉంటుందని, అలాగే గ్యాస్ కలెక్షన్స్ మరింత పెంచెలాగా ప్రజలకు అవగాహన కలిగించేలా చర్యలు తీసుకోవాలని జి సి సి అధికార్లకు ఆదేశాలు జారీ చేశారు. గోడౌన్ ఇంఛార్జి ప్రజలకు అందుబాటులో ఉండేలాగా చూడాలని అన్నారు . 14.5 కేజీ గ్యాస్ కనక్షన్స్ 4600, 5 కేజీ ల గ్యాస్ కనక్షాన్స్ లు 1380 మొత్తం 5980 ఉన్నాయని, దీనివల్ల అనేక మంది గిరిజనులు బయట బ్లాక్ మార్కెట్ లో తీసుకుంటున్నామని ప్రజలు విన్నవించారు, తక్షణమే ట్రాన్స్ఫర్ చేయాలని ఫోన్ ద్వారా పి ఓ కి తెలిపారు, హెచ్ పి పెట్రోల్ బాంక్, గ్యాస్ గోడౌన్ రికార్డులు తనిఖీ చేసి రోజువారీ రికార్డు చేయాలనీ అన్నారు. జీసీసీ చైర్మన్ వెంట బాక్రు సర్పంచ్ బాకూరు వెంకటరమణ రాజు, డుంరిగూడ మండల అధ్యక్షుడు తుడుము సుబ్బారావు,మాజీ జెడ్పిటిసి సాగర సుబ్బారావు, మండల ప్రధాన కార్యదర్శి సిర్గం సూర్యకాంతం,దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి, శోభకోట సర్పంచ్ పలాసి శశిభూషణ్ నాయుడు, స్థానిక ఎంపిటిసి కొమ్మ రమ, అరకు పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి సాగర సత్యవతి, ఎదబయలు మండల మహిళా ప్రధాన కార్యదర్శి కిమ్ముడు మహేశ్వరి, కోఆప్షన్ డైరెక్టర్ టమ్మికె నూకరాజు,పాతకోట పెలమల రామలింగం,అరకు పార్లమెంట్ టి టి ఎన్ టి యు సి ప్రధానకార్యదర్శి మండియా గురు స్వామి, అరకు అసెంబ్లీ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి కర్ల అచ్చిబాబు,అరకు అసెంబ్లీ తెలుగు యువత ఆర్గనైజర్ సెక్రెటరీ దన్నాయికి రమేష్, క్లస్టర్ ఇన్చార్జి త్రినాథ్,గడుతుల మురళి,గూడ వార్డు మెంబర్ కీల్లో రాంబాబు,టిడిపి నాయకులు చట్టు అప్పలరాజు,బుక్క జగదీశ్,చిట్టిబాబు జీసీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## తెలుగుదేశం పార్టీతోనే...
# అన్ని సామాజిక వర్గాల అభ్యున్నతి సాధ్యం

### - కురువ కురుమ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప

**కర్నూలు బ్యూరో నవంబర్ 27 సూర్య న్యూస్:** రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీతోనే అన్ని సామాజిక వర్గాల అభ్యున్నతి సాధ్యమని నూతనంగా ఎన్నిక కాబడి బాధ్యతలు చేపట్టిన కురువ కురుమ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప అన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన విజయవాడలోని వెలగపూడిలో కార్పొరేషన్ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టి అనంతరం బీసీ వెల్ఫేర్ మంత్రి సవితమ్మ, ఎంపీ నాగరాజు తదితరులకు కలిసి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా రాయలసీమ జిల్లాలో ఉన్న కురువలు రాజకీయంగా వెనుకబడి ఉండేవారని అలాంటి వారికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గుర్తించి వారికి కార్పొరేషన్ చైర్మన్ డైరెక్టర్లుగా పదవులను ఇవ్వటం ఎంతో హర్షించదగ్గ విషయమని, ఎందుకు కురువ కులస్తులు మరియు కురువ బాంధవులంతా తెలుగుదేశం అధిష్టానానికి రుణపడి ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో కురువ సంఘం రాష్ట్ర యూత్ ఉపాధ్యక్షుడు కే పరమేష్ తదితరులు పాల్గొన్నారు.



## పగిడిరాయి గ్రామంలో టిడిపి
# సభ్యత నమోదు కార్యక్రమం

**తుగ్గలి నవంబర్27 సూర్య న్యూస్** కార్యకర్తల సంక్షేమమే తెలుగుదేశం పార్టీ ప్రధాన అజెండా అని పగిడిరాయి గ్రామ టిడిపి నాయకులు తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు ప్రారంభించిన తెలుగుదేశం పార్టీ సభ్యత్వం నమోదుతో ప్రతి కార్యకర్త కుటుంబానికి ఆర్థిక భరోసా ఉంటుందని పగిడిరాయి గ్రామ టిడిపి నాయకులు ఈశ్వర్ రెడ్డి,టిడిపి పార్టీ మండల అధ్యక్షుడు తిరుపాల్ నాయుడు లు తెలియజేశారు. ఈ సందర్భంగా బుదవారం రోజున పత్తికొండ శాసనసభ్యులు కే.ఈ శాంబాబు ఆదేశాల మేరకు పగిడిరాయి, బోల్లవానిపల్లి తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో పార్టీ సభ్యత్వ కార్యక్రమాన్ని గ్రామ టిడిపి నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ముందుచూపుతో రాష్ట్రంలోని తెలుగుదేశం పార్టీ నాయకుల మరియు కార్యకర్తల సంక్షేమం కొరకు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారని వారు తెలియజేశారు. ప్రతి కార్యకర్త వంద రూపాయల సభ్యత్వ నమోదుతో ప్రతి కార్యకర్త కుటుంబానికి 5 లక్షల రూపాయల వరకు తెలుగుదేశం పార్టీ ఆర్థిక భరోసాను కల్పిస్తుందని వారు తెలియజేశారు. కావున 18 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్క తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ సభ్యత్వాన్ని తప్పకుండా తీసుకోవాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీలర్ సుంకన్న,మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ నాగార్జున,ఫీల్డ్ అసిస్టెంట్ రాము,రంగారెడ్డి,అడ్వకేట్ బాలభాష, పగిడిరాయి,బోల్లవానిపల్లె గ్రామ టిడిపి నాయకులు,కార్యకర్తలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.



# బాల్య వివాహాలు సామాజిక దురాచారం

### ఐటిడిఏ పి ఓ వి. అభిషేక్

**పాడేరు నవంబరు 27 సూర్య న్యూస్:** బాల్యవివాహాలను అందరూ వ్యతిరేకించాలని ఐటిడి ఏ ప్రాజెక్టు అధికారి వి. అభిషేక్ స్పష్టం చేసారు. బాల్య వివాహాలు సామాజిక దురాచారమని పేర్కొన్నారు. బుధవారం స్థానిక కె.జి.బి. వి. పాఠశాలలో ఐసిడి ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన బాల్య వివాహాల అవగాహనా కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. బాల్య వివాహ రహిత సమాజమే లక్ష్యంగా అందరూ కృషి చేయలన్నారు. బాలికలను కాపాడానికి అనేక చట్టాలను ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయన్నారు. బాలికా చట్టాలపై అవగాహన పెంచుకోవాలని చెప్పారు. 21 నాటికి డిగ్రీ వరకు చదువుకుని అనంతరం వివాహం గురించి ఆలోచన చేయాలన్నారు. గిరిజన సమాజం ఎదగాలంటే బాలికలు ఉన్నతంగా చదువుకుని తలిదండ్రులకు ఆసరాగా నిలవాలని అన్నారు. బాల్య వివాహాలు చేస్తే వ్యతిరేకించి అధికారులకు, పోలీసులకు సమాచారం అందించాలని పేర్కొన్నారు. ఉన్నతంగా ఎదగడానికి కలలు కనాలని కలలు సాకారం చేయడానికి బాగా చదువుకోవాలని సూచించారు. ఐసిడి ఏస్ పిడి సూర్య లక్ష్మి మాట్లాడుతూ బాల్య వివాహాలు బాలికల విద్య, రక్షణ, ఆరోగ్యం అభివృద్ధికి ఆటంకం కలిగిస్తాయన్నారు. లక్ష్యాలను నిర్దేశించుకుని బాగా చదువుకోవాలన్నారు.డి ఎస్పీ బి. వేణు గోపాల్ మాట్లాడుతూ శారీరకంగా, మాన సికంగా ఎదుగుదల వచ్చాక వివాహాలు చేసుకోవాలని సూచించారు. ప్రేమ పేరుతో ఎవరైనా ఇబ్బందులు పెడితే 1098 హెల్ప్ నంబరుకు పోను చేసి చెప్పాలన్నారు. బలవంతంగా వివాహాలు చేస్తే తిలిదండ్రులను ఒప్పించి వివాహాలను వ్యతి రేకించాలన్నారు. ఈ కార్యక్రమంలో డి ఇ ఓ బ్రహ్మాజీ రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. జమాల్ బాషా, సిడిపి ఓ ఝాన్సీ లక్ష్మి, డిసిపి ఓ డా. టి .సద్దు అడ్వకేట్ టి. ప్రసాదు నాయుడు కెజిబివి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.





## 19 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి
# ఆర్థిక సాయం అందజేత

**పెడన నవంబర్ 27 సూర్య న్యూస్ :** అనారోగ్యంతో బాధపడుతున్న 19 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి వైద్య సేవలు నిమిత్తం 19 76 0 82 లక్షల రూపాయలు ఆర్థిక సహాయాన్ని చెక్కుల రూపంలో ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ పెడనలోనేపార్టీ కార్యాలయంలో బుధవారం బాధితులకు అందజేశారు. నియోజకవర్గంలోనే గూడూరు మండలం నుంచి ఏడుగురికి, పెడన పట్టణం నుండి ఒకరికి, పెడన మండలం నుండి అయిదు గురికి, కృత్తివెన్ను మండలం నుంచి అయిదుగురికి, చెక్కులను అందజేశారు. కృత్తివెన్ను మండలం నుండి ఒకరికి ఎల్వోసీ ఇచ్చారు. వివిధ రకాలైన వ్యాధులతో అనారోగ్యం తో బాధపడుతున్న బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఆర్థిక సహాయాన్ని అందజేయడంతో లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే కార్యకర్త ప్రసాద్ కు ధన్యవాదాలు తెలుపుకున్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు, పెడన జడ్పిటిసి అర్జా వెంకట నగేష్, గూడూరు తెలుగుదేశం పార్టీమండల ప్రెసిడెంట్ పోతన స్వామి, బంటుమిల్లి మండలం టిడిపి పార్టీ అధ్యక్షులు కోనపురెడ్డి వీరబాబు, కృత్తివెన్ను టిడిపి పార్టీ అధ్యక్షులు, మత్స్యకార కార్పొరేషన్ డైరెక్టర్ ఒడుగు తులసిరావు , నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# కట్టుకున్న భర్తే కాలయముడయ్యాడు

### రాంపల్లి గ్రామంలో ఘోరం.. భార్యను గొంతుకోసి చంపిన భర్త

**తుగ్గలి నవంబర్27 సూర్య న్యూస్** మండలంలోని రాంపల్లి గ్రామంలో బుధవారం మిట్ట మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో ఇంట్లో ఎవరులేని సమయంలో ఏకాశి రామానాయుడు తన భార్య అయినటువంటి ఏకాసి సరోజ (35) ను దారుణంగా కిరాతకంగా కత్తితో గొంతుకోసి చంపిన ఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్ళగా రాంపల్లి గ్రామంలో నివాసం ఉంటున్న ఏకాశీ రామానాయుడు గత 15 ఏళ్ల క్రితం రామలింగయ్య పల్లి గ్రామం నుంచి సరోజను వివాహం చేసుకున్నారు. వీరికి ఇద్దరు కుమారులు ఉన్నారు. గత ఐదేళ్ల క్రితం భార్య భర్తలకు తరచూ గొడవ పడి ఇద్దరు విడిపోయారు. వీరు ఇద్దరు విడిపోయి విడాకులు తీసుకోక మునుపే రామానాయుడు పత్తికొండ మండలం పరిధిలోని చక్రాల్ల గ్రామం నుంచి మరో మహిళను రెండో పెళ్లి చేసుకున్నాడు. ఇలా మూడేళ్లు గడిచిన తరువాత రామానాయుడు పెద్ద భార్య అయినటువంటి సరోజపై తీవ్ర ద్వేషం పెంచుకున్నాడు. ద్వేషం పెంచుకున్న రామానాయుడు బుధవారం మిట్ట మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో ఇంట్లో ఒంటరిగా ఉన్న తన పెద్ద భార్య సరోజను అతి క్రూరంగా గొంతుకోసి చంపడంతో ఆమె అక్కడికక్కడే తుది శ్వాస విడిచింది. కట్టుకున్న మొగుడే చివరకు కాలయముడు అయ్యాడని రాంపల్లి గ్రామ ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న సిఐ పులి శేఖర్, ఎస్సై కృష్ణమూర్తి తమ సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తును కొనసాగిస్తున్నారు.



సూర్య



# పోలీస్ క్వార్టర్స్ ను పరిశీలించిన డి.ఎస్.పి

### సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి.: డి ఎస్ పి రవి కుమార్

**శిరివెళ్ల నవంబర్ 27సూర్య న్యూస్** : మండల కేంద్రంలోని శిరివెళ్ల పోలీస్ స్టేషన్ ఆవరణంలో శిథిలావస్థకు చేరినటువంటి పోలీస్ క్వార్టర్స్ ను డిఎస్పీ రవికుమార్ బుధవారం పరిశీలించారు. శిరివెళ్ల పోలీస్ స్టేషన్ లో ఉన్నటువంటి ఆహ్లాదాన్ని పంచే పచ్చదనం పరిసరాల పరిశుభ్రత, క్రీడా సౌకర్యం, విశాలమైనటువంటి మైదానం తదితర వాటిని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం స్టేషన్లో ఉన్నటువంటి లాకప్ గదిని రికార్డు గదులను రికార్డులను పరిశీలించి ఎస్సై చిన్న పీరయ్య యాదవ్ ను అభినందించారు. అనంతరం ఎస్సై చిన్న పీరయ్య యాదవ్ అధ్యక్షతన డిఎస్పి రవికుమార్, సిఐ వంశీధర్ మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. సైబర్ నేరాల నియంత్రణపై విద్యార్థులు విద్యావంతులు అవగాహన కలిగిన ప్రతి ఒక్కరూ ఈ సైబర్ మోసాల పట్ల కుటుంబ సభ్యులతో పాటు ప్రజలను అప్రమత్తం చేసి అవగాహన కల్పించి మోసాలకు గురి కాకుండా చూడాల్సిన అవసరం ఉందన్నారు.ప్రస్తుత టెక్నాలజీ రంగంలో సెల్‌ఫోన్ వినియోగం పెరిగిపోయింధని ప్రతినిమిషం సెల్ ఫోన్ లేనిదే ఏ పని చేయలేకపోతున్నారని డీఎస్పీ రవికుమార్ పేర్కొన్నారు. బ్యాంక్ ఖాతా, పాన్ కార్డ్, ఆధార్ కార్డు, పెన్షనుకు సెల్ నంబర్ అవసరంగా మారిందన్నారు. షాపింగ్ లు, సూపర్ మార్కెట్లకు వెళ్లినప్పుడు సైతం సెల్ నెంబర్లు ఇవ్వడం అన్ లైన్ లావాదేవీలు జరపడాన్ని సైబర్ క్రైమ్ నేరగాళ్లు ఆసరాగా చేసుకొని ప్రజలకు ఏదో ఒక ఆశ చూపి సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని వివరించారు.గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేసి ఎటిఎం ఫిన్ నంబర్, సివివి నంబరు, బ్యాంకు ఖాతా వివరాలు అడిగితే చెప్పరాదన్నారు. ప్రస్తుతం కొత్త ఎత్తుగడల ద్వారా ఆండ్రాయిడ్ సెల్ ఫోన్లకు లింకులు పంపి ఇజిగా మని ట్రాన్స్‌ఫర్ కు పాల్పడుతున్నట్లు డిఎస్పీ సూచించారు. సైబర్ మోసగాళ్ల వలలో చిక్కి మోసపోయిన వెంటనే 1930 నంబర్ కు కాల్ చేసి సైబర్ పోలీసులను గాని స్థానిక పోలీసులను గాని భాదితులు సంప్రదించాలని తెలియజేశారు.




### రాజమహేంద్రి మహిళా కళాశాలలో

# దిశా వన్ స్టాప్ సెంటర్ ద్వారా విద్యార్థులకు సెల్ఫ్ డిఫెన్స్

### మహిళా చట్టాలపై అవగాహన సదస్సు

**రాజమహేంద్రవరం (సిటీ) నవంబర్ 27సూర్య న్యూస్:** గోకవరం బస్టాండ్ వద్ద ఉన్న రాజమహేంద్రి మహిళా జూనియర్, డిగ్రీ మరియు పీ.జీ. కళాశాలలో జిల్లా మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం వారి ఆధ్వర్యంలో దిశా పోలీస్ స్టేషన్ ఎస్సై నాగరత్నం పర్యవేక్షణలో వన్ స్టాప్ సెంటర్ ద్వారా విద్యార్థులకు సెల్ఫ్ డిఫెన్స్ మీద మరియు మహిళా చట్టాల మీద అవగాహన కల్పించడం జరిగింది. రాజమహేంద్రవరం మహిళా రక్షక్ టీం వారు వచ్చి కుటుంబంలో మహిళలు శారీరకంగా మానసికంగా లైంగికంగా మరియు ఆర్థికపరంగా వేధింపులకు గురి అవుతున్నప్పుడు 181 అనే ఉమెన్ హెల్ప్ లైన్ కి ఫోన్ చేసి వారి సమస్యలను తెలియజేయవచ్చని దాని ద్వారా వన్ స్టాప్ సెంటర్ ద్వారా బాధిత మహిళలకు మెడికల్ ఫెసిలిటీ, కౌన్సిలింగ్, పోలీస్ బేస్డ్ సపోర్ట్, లీగల్ సపోర్ట్, టెంపరరీ షెల్టర్ అనే ఐదు రకాలుగా సేవలు కల్పిస్తారని అన్నారు.ముఖ్యంగా మహిళా విద్యార్థులు ఏవైనా సమస్యలు ఎదుర్కొంటున్నప్పుడు ముందుగా వారి తల్లిదండ్రులకు ఆ ఎదుర్కొంటున్న సమస్య గురించి చెప్పాలి తరువాత 181 నెంబర్ కి ఫోన్ లేదా దగ్గర్లోని పోలీస్ స్టేషన్ కి వెళ్లి ఆ జరిగిన సంఘటనపై ఫిర్యాదు ధైర్యంగా చేయాలి. అప్పుడు మాత్రమే పోలీసులు ఫిర్యాదు చేసిన మహిళల సమస్యపై తగిన చర్యలు తీసుకొనగలరని అన్నారు.కళాశాల ప్రిన్సిపల్ తేతలి సత్య సౌందర్య గారు మాట్లాడుతూ విద్యార్థులు ప్రమాదం జరగకముందే ప్రతి విద్యార్థి పలు జాగ్రత్తలు తీసుకొని అలర్ట్ గా ఉండాలని ఎటువంటి ప్రలోభాలకి గురి కాకూడదని మనో ధైర్యాన్ని పెంచుకొని స్థిరంగా ఉండి జీవితంలో ముందుకు నడవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో దిశా పోలీస్ స్టేషన్ వన్ స్టాప్ సెంటర్ సెంట్రల్ అడ్మిన్ జె. సౌజన్య, ఎం. మరియా కుమారి, డి. దివ్య, సిహెచ్ శ్రీదేవి, వి. కుమారి, మహిళా రక్షక సభ్యులు, కళాశాల ఎన్.ఎస్.ఎస్ పి.ఓ వీర వెంకట్రావు, క్లర్క్ కే. సుధారాణి, అధ్యాపకురాలు సాయి కుమారి, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది మరియు కళాశాల ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.







# కార్యకర్తలే పార్టీకి మూలం

### వారి సంక్షేమమే తెలుగుదేశం పార్టీ ధ్యేయం : బుడ్డా

**ఆత్మకూరు నవంబర్ 27సూర్య న్యూస్:** కార్యకర్తలే పార్టీకి మూలం అని శ్రీశైలం నియోజకవర్గం శాసనసభ్యులు బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు.ఆత్మకూరు పట్టణంలో



తెలుగుదేశం పార్టీ శ్రీశైలం నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం ఆయన పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలోని నియోజకవర్గ ముఖ్య నాయకులు, క్లస్టర్ ఇంచార్జీలు, యూనిట్ ఇంచార్జీలు, బూత్ కన్వీనర్లు, అన్ని గ్రామాల నాయకులు, కార్యకర్తలు క్షేత్ర స్థాయిలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించి, అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలి. రూ.100/- ల సభ్యత్వ నమోదుతో రూ.5లక్షల ప్రమాద భీమా. మీ అందరీకృషి వల్లే రెండవ సారి ఎమ్మెల్యేగా గెలుపొందా..మీ సంక్షేమం, అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తా అన్నారు.ఐదేళ్లలో వైసీపీ చేయలేని అభివృద్ధి పనులను ఐదు నెలల్లోనే చేసి చూపిస్తున్న ఎన్డీయే కూటమి ప్రభుత్వం శ్రీశైలం నియోజకవర్గం లో ఐదేళ్లలో విచ్చల విడిగా అక్రమాలకు పాల్పడిన వైసీపీ నాయకులు మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి ప్రోద్బలంతో గన్ కల్చర్ కు పాల్పడుతున్నారు అని అన్నారు. ఇందుకు ఉదాహరనే తెలంగాణా లో సున్నిపెంట కు చెందిన వైసీపీ నాయకుడు వట్టి వెంకట రెడ్డి అరెస్టు, అక్రమ ఆయుధాల పట్టివేత గన్‌లతో టిడిపి శ్రేణులను భయపెట్టలేరు. చిన్నప్పుడే బాంబ్ లతో అడుకున్న చరిత్ర మాది. అక్రమాలు చేసిన ఏ ఒక్కరినీ వదిలిపెట్టే ప్రసక్తే లేదు.ఈ కార్యక్రమంలో మహానంది మండలం అధ్యక్షుడు ఉల్లి మధు, సర్పంచ్ అస్లాం భాష తదితరులు పాల్గొన్నారు.

# సీఎం బాబుతోనే రాష్ట్ర భవిష్యత్తు- కొట్టే శివకుమార్

### విద్యా వ్యవస్థకు మంత్రి లోకేష్ ఎనలేని కృషి

### డిగ్రీ కళాశాలకు హాస్టల్, వృత్తి విద్య కోర్సుల అమలు కు ఎమ్మెల్యే నాని దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానంటూ హామీ

### విద్యతో తమ కలలను సాకారం చేసుకోండి - ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ నాగరాణి

### నాగరాణి ప్రతిభా పురస్కారానికి పలువురు ప్రశంసలు

**చిన్నగొట్టిగల్లు నవంబరు 27 సూర్య న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతోనే రాష్ట్ర భవిష్యత్తు బంగారుమయమవుతుందని చిన్నగొట్టిగల్లు క్లస్టర్ ఇన్చార్జ్ కొట్టే శివకుమార్ అన్నారు. చిన్నగొట్టిగల్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ నాగరాణి విశిష్ట సేవలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం, సీఎం నారా చంద్రబాబు నాయుడు మంత్రి నారా లోకేష్ ల చేతులు మీదుగా నాగరాణికి బెస్ట్ టీచర్ అవార్డును అందించారు.ఈ సందర్భంగా బుధవారం ప్రభుత్వ కళాశాల ప్రాంగణంలో అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా క్లస్టర్ ఇన్చార్జ్ కొట్టే శివకుమార్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్య వ్యవస్థలో పెను మార్పులను తీసుకుని వచ్చేలాగా సరళీకృత విధానాలకు నాంది పలుకుతున్నారన్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసేలా నూతన ఒరవడులను సృష్టిస్తున్నారని అన్నారు.ఒకానొక దశలో చిన్నగొట్టిగల్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల శిథిలావస్థకు చేరుకున్నను, వలసారెడ్డి కుటుంబికుల దాతృత్వంతో కళాశాల నూతన భవన నిర్మాణాలకు రూపకల్పనలు చేయడంలో ఇంచార్జ్ ప్రిన్సిపాల్ నాగరాణి చేసిన కృషి ఎనలేనిదన్నారు. ఒకవైపు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ మరోవైపు విద్యాభివృద్ధికి కావలసిన శాశ్వత మౌలిక వసతుల కల్పనలు కల్పించడంలో నాగరాణి చరిష్మాకు నిలువటద్దంగా మారిందన్నారు. నూతన డిగ్రీ కళాశాల భవన విద్యార్థులకు హాస్టల్





వసతితో పాటు వృత్తి విద్య కోర్సులు అందిస్తే చిన్నగొట్టిగల్లు మండలం ప్రఖ్యాతి గడుస్తుందని ఇన్చార్జ్ ప్రిన్సిపల్ నాగరాణి, కొట్టే శివకుమార్ దృష్టికి తీసుకురావడంతో ఎమ్మెల్యే పులివర్తి నాని దృష్టికి తీసుకువెళ్లి తప్పకుండా పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు జనార్దన్ శెట్టి మాట్లాడుతూ విద్యను కలిగి ఉన్నప్పుడే ప్రతిభ కొనియాడబడుతుందనడానికి ఇన్చార్జి ప్రిన్సిపాల్ నాగరాణే అందుకు నిదర్శనం అన్నారు. ఎమ్మెల్యే పులివర్తి నాని దృష్టికి తీసుకువెళ్లి విద్యార్థుల అవసరాలు తీరుస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఇన్చార్జి ప్రిన్సిపాల్ నాగరాణి మాట్లాడుతూ చిన్నగొట్టిగల్లు విద్య ప్రాసస్త్యానికి ఎనలేని కృషి చేసిన వలసా రెడ్డి శివప్రసాద్ రెడ్డికి ఆమె కృతజ్ఞతలు తెలియజేసారు. తరాలకు పంచినా తరగని విద్యా ఆస్తిని పంచి ఇవ్వడంతో వలసారెడ్డి శివ ప్రసాద్ రెడ్డి కృషి పలువురుచేత మన్ననలు పొందేలా మనసున్న మా రాజుగా కొనియాడబడ్డారు. అనంతరం ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ నాగరాణిని శాలువాలతో కప్పి జ్ఞాపికలు అందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలోమండలబిజెపిఅధ్యక్షుడువిద్యాసాగర్ రెడ్డి, కళాశాల అధ్యాపకులు పార్టీ నాయకులు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు జనార్దన్ శెట్టి, కే వెంకటరత్నం, పాలకృష్ణ, చిట్టిబాబు నాయుడు, సురేంద్ర ఎల్ఐసి చంద్రబాబు, అంజి, వెంకటరమణ ,రెడ్డి ప్రసాద్ శంకరనారాయణ, శ్రీనివాసులు, వెంకటేష్, రాజశేఖర్ మరియు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### చంద్రశేఖరపురం వద్ద వెహికల్ అండర్ పాస్

# ఏర్పాటు చేయాలి

### ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోండి

### కేంద్రమంత్రి నితిన్ గడ్కరీకి ఎంపీ వేమిరెడ్డి వినతి

**నెల్లూరు నవంబర్ 27 సూర్య న్యూస్** జిల్లా కొడవలూరు మండలంలోని చంద్రశేఖరపురం జంక్షన్ వద్ద జాతీయ రహదారి–16పై వెహికల్ అండర్ పాస్(%ఎఖూ%) ఏర్పాటు చేయాలని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని కోరారు. ఈ మేరకు బుధవారం కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని ఆయన కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందించారు. ముందుగా నితిన్ గడ్కరీని ఎంపీ వేమిరెడ్డి శాలువాతో సత్కరించారు. అనంతరం నెల్లూరు జిల్లాలో జాతీయ రహదారులపై చేపట్టాల్సిన అభివృద్ధి అంశాలను ఆయనతో చర్చించారు. చంద్రశేఖరపురం జంక్షన్ వద్ద జాతీయ రహదారిపై ఎలాంటి అండర్ పాస్ లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని ఎంపీ వేమిరెడ్డి.. కేంద్రమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. సమీప గ్రామాలైన సంజీవ నగర్, పెయ్యలపాలెం, ఊచగుంటపాలెం, చౌటపాలెం, తడకలూరు, దగదర్తి తదితర గ్రామాల ప్రజలు పలువురు మరణించగా, మరికొందరు తీవ్ర గాయాలపాలయ్యారని వివరించారు. ఈ నేపథ్యంలో చంద్రశేఖరపురం జంక్షన్ వద్ద వెహికల్ అండర్ పాస్ (VUP)ను మంజూరు చేసి ప్రజల అవస్థలు తొలగించాలని విజ్ఞప్తి చేశారు.



## అరటి సాగులో యాజమాన్య పద్ధతులు అవసరం

**బుక్కరాయసముద్రం నవంబర్ 27 సూర్య న్యూస్** రైతులు అరటి పంట సాగులో యాజమాన్య పద్ధతులు తప్పని సరిగా పాటించాలని మండల ఉద్యాన శాఖ అధికారి శైలజ పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని నీలారెడ్డిపల్లి గ్రామంలో అరటి సాగులో మెలుకువలపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ఉద్యాన శాఖ అధికారి శైలజా మాట్లాడుతూ రైతులు అరటి పంట సాగు చేసే సమయంలో మంచి నాణ్యమైన మొక్కలను ఎంచు కోవాలన్నారు. అరటి పంటలో సిగటోక తెగులు నివారణకు ప్రొఫికొనజోల్ మందు లీటరు నీటికి 1 మిల్లీ కలిపి టిల్ట్ స్ప్రేయింగ్ ద్వారా పిచికారి చేయాలన్నారు. తామర పురుగు నివారణకు ఇమిదా క్రోఫిడ్ మందు పిచికారి చేయాలన్నారు. ఉద్యాన శాస్త్రవేత్త డాక్టర్ మాధవి మాట్లాడుతూ అరటి సాగులో ఎరువుల యాజమాన్యం. సూక్ష్మ పోషకాలపై అవగాహన కల్పించారు. బెల్ ఇంజక్ష న్ గెలలకు సంచులు తొడగడం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్ఐ కంపెనీ ప్రతినిధి నరేంద్ర, జగన్ తదితరులు పాల్గొన్నారు.




### రైతులు పంటల బీమాను...

# సద్వినియోగం చేసుకోండి

### వ్యవసాయ శాఖ అధికారి ఎవరు ధనలక్ష్మి

**చిన్న గొట్టిగల్లు నవంబర్ 27 సూర్య న్యూస్ :** రైతులు పంటల బీమాను రవి సాగు చేసే పంటలకు ఇన్సూరెన్స్ పథకం రైతులకు అందుబాటులో ఉంటుందని మండల వ్యవసాయ అధికారి ఏవో ధనలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం చిన్నగొట్టిగల్లు మండలం. దీన్ దార్ పల్లిగ్రామ పంచాయతీ పరిధిలో వ్యవసాయ రైతులతో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాలపై రైతులకు అవగాహన తెలిపారు. అంతేకాకుండా అథారిటీ పంటల భీమా పథకంలో నోట్ ఫైడ్ పంటలకు బీమా చేయుటకు నేషనల్ క్రాఫ్ఇన్సూరెన్స్ పోర్టల్ నందు దరఖాస్తు స్వీకరించుటకు సీజన్ పంటల సాగు చేసిన సాగు చేయబోతున్న పంటలకు బ్యాంక్ నందు పంట రుణం పొందినట్లు అయితే అటువంటి రైతులకు ఇన్సూరెన్స్ సర్దుబాటు చేయడం జరుగుతుందని బ్యాంకు రుణం పొందిన రైతులు సమీపంలోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో పంటల బీమా ను నమోదు చేసుకోవాలని ఏవో ధనలక్ష్మి తెలిపారు. అంతేకాకుండా పంటల భీమ వరికి 630 రూపాయలు వేరుశెనగ పంటకు డిసెంబర్ 15 2024 ఎకరాకు 450 చెల్లించి భీమా నమోదు చేసుకోవాలని తెలిపారు. బీమాకు కావలసిన జిరాక్స్ పత్రాలు వన్ బి లేదా పట్టాదారు పాసుబుక్, ప్లీజ్ అగ్రిమెంటు, పంట నమోదు ధృవపత్రం, బ్యాంకు ఎకౌంటు పాసు బుక్కు జిరాక్స్ సంబంధిత కార్యాలయంలో అందజేయాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు వ్యవసాయశాఖ సిబ్బంది అగ్రికల్చర్ కిషోర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




# సభ్యత్వ నమోదు కార్యక్రమం


**రాయదుర్గం నవంబర్ 27 సూర్య న్యూస్** సభ్యత్వ నమోదు కార్యక్రమం బుధవారం రాయదుర్గం పట్టణంలోని ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు ఆదేశాల మేరకు 28వ నందు బూత్ నంబర్ 209, 216. నందు తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు, సభ్యత్వం తీసుకున్న ప్రతి సభ్యులకు 5 లక్షల రూపాయల ప్రమాద బీమా కల్పిస్తున్నట్లు పార్టీ నందు కూడా తమరికి గుర్తింపు ఉంటుందని తెలియజేస్తూ అవగాహన కల్పిస్తూ సభ్యత్వం చేయించడమైనది అన్నారు బుధవారం రెండు బూతుల యందు 250 సభ్యత్వ లు చేయించడం జరిగినది అన్నారు, ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ 28వ వార్డ్ ఇంచార్జ్ పోరాళ్ళు ధనార్ధన. కాంప్లె రాజశేఖర్. వార్డ్ అధ్యక్షులు నాయకుల ఎర్రి స్వామి.పట్టణ మైనారిటీ అధ్యక్షులుఫకీర్ జావీద్.బీసీ సెల్ కార్యదర్శి కృష్ణ. బి ఎల్ ఏ పి గోవర్ధన్ సోమరాజు పాల్గొన్నారు.



# సమగ్ర శిక్ష ప్రక్షాళన చేసి అక్రమ టీచర్ల డిప్యూటేసన్లు రద్దు చేయాలి

### రాయలసీమ విద్యార్థి జెఏసి చైర్మన్ కోనేటి వెంకటేశ్వర్లు

**కర్నూలు నవంబర్ 27సూర్య న్యూస్** సమగ్ర శిక్ష, జిల్లా విద్యాశాఖ కార్యాలయంతో పాటు, వివిధ శాఖలలో వైసీపీ ప్రభుత్వ హయంలో ప్రభుత్వ పాఠశాలల నుండి డిప్యూటేషన్ పొందిన టీచర్లను తిరిగి పాఠశాలకు పంపాలని రాయలసీమ విద్యార్థి జెఏసి చైర్మన్ కోనేటి వెంకటేశ్వర్లు కోరారు. స్థానిక కర్నూలు నగరంలో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ శామ్యూల్ పాల్ గారికి ఈ మేరకు రాయలసీమ విద్యార్థి జెఏసి నేతలు కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థి జెఏసి చైర్మన్ కోనేటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జిల్లాలో టీచర్ల ఖాళీల సంఖ్య ఎక్కువగా ఉండటం మూలంగా ఇప్పటికే పాఠశాల విద్య కుంటుపడిందని, విద్యను బోధించే ఉపాధ్యాయులు లేక విద్యార్థుల చదువులు అగమ్య గోచరంగా ఉన్నాయని డిఇఓ దృష్టికి తీసుకెళ్లారు. వార్షిక పరీక్షలు మరీ ముఖ్యంగా 10వ తరగతి పరీక్షలు దగ్గర పడుతున్నా తరుణంలో ఉపాధ్యాయుల అక్రమ డిప్యూటేసన్లు రద్దు చేసి, పాఠశాలలకు తిరిగి పంపి తద్వారా మెరుగైన ఉన్నత





ప్రమాణాలతో కూడిన విద్యను అందించాలని కోరారు. అలాగే సమగ్ర శిక్ష జిల్లా కార్యాలయంలో కొంత మంది ఉద్యోగులు అక్రమ మార్గంలో డిప్యూటేషన్ ద్వారా పని చేస్తున్నారని, వారి డిప్యూటేషన్లు తక్షణమే రద్దు చేసి నూతన నోటిఫికేష్ ద్వారా సమగ్ర శిక్ష ఖాళీలను భర్తీ చేయాలని జిల్లా విద్యాశాఖను కోరారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ విద్యార్థి జెఏసి నేతలు దత్తు యాదవ్, షఫీవుల్లా, కిరణ్ కుమార్, నారాయణ, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## వైసీపీ పాలనలో జగన్ అండ చూసుకుని
# సినిమాల ద్వారా తప్పుడు సంకేతాలు

**రామ్ గోపాల్ వర్మ అండ్ కో చట్టం నుంచి తప్పించుకోలేరు : ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**



**రాజమహేంద్రవరం (సిటీ) నవంబర్ 27సూర్య న్యూస్:** వైసీపీ పాలనలో జగన్ అండ చూసుకుని సినిమాల ద్వారా చంద్రబాబు నాయుడు, లోకేష్, పవన్ కల్యాణ్ గురించి ప్రజలకు తప్పుడు సంకేతాలు ఇచ్చేవిధంగా ఇష్టమొచ్చినట్లు చిత్రీకరించిన దర్శకుడు రామ్ గోపాల్ వర్మ, చట్టం నుంచి తప్పించుకోలేరని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) హెచ్చరించారు. బుధవారం నాడిక్కడ ఆయన మీడియాతో మాట్లాడుతూ రామ్ గోపాల్ వర్మ,నటి శ్రీరెడ్డి,పోసాని కృష్ణమురళి చేసిన తప్పుడు వ్యాఖ్యల విషయంలో చట్టం తనపని తాను చేసుకు వెళుతుందన్నారు. అప్పుడు తప్పుగా మాట్లాడి, ప్రవర్తించి ఇప్పుడు తప్పయింది క్షమించండి, రాజకీయాలకు దూరంగా ఉంటామని, ఇకపై రాజకీయాలు మాట్లాడబోమని అంటే కుదరదన్నారు. రామ్ గోపాల్ వర్మ తీసిన సినిమాలో చంద్రబాబు, లోకేష్, పవన్ కల్యాణ్ ను కించపరిచే సన్నివేశాలు ఉన్నాయని, 23 మంది టీడీపీ ఎమ్మెల్యేలను కూడా అవమానించే విధంగా తీశారని ఆ ఎమ్మెల్యేల్లో తన సతీమణి కూడా ఉన్నారని పేర్కొన్నారు.ఆ సినిమాను సజ్జల నిర్మించారని గుర్తు చేశారు. అప్పుడు తప్పుచేసి ఇప్పుడు దాక్కోవడం ఎందుకు..? జగన్ ఐదేళ్ళ పాలనలో మహిళలను కూడా కించపరిచే విధంగా వారంతా ప్రవర్తించారని ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఐదు నెలలు అయింది. మేం ఎవరన్నా అలా ప్రవర్తిస్తున్నామా లేదుకదా.. పైగా తమ నాయకుడు, సీఎం చంద్రబాబు నాయుడు అలా సొంత పార్టీ వారు ప్రవర్తించినా, మాట్లాడినా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ చెప్పారు. అందుచేత తప్పుచేసిన రామ్ గోపాల్ వర్మ,శ్రీరెడ్డి, పోసాని కృష్ణమురళి తదితరుల విషయంలో చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు.

## కాకినాడ యాంకరేజి పోర్ట్ ద్వారా అక్రమంగా
# పిడిఎస్ బియ్యం పట్టివేత

**కాకినాడ బ్యూరో నవంబర్ 27 సూర్య న్యూస్** కాకినాడ యాంకరేజి పోర్ట్ ద్వారా పీడిఎస్ బియ్యం అక్రమంగా విదేశాలకు తరలి పోకుండా నిరోధించేందుకు పటిష్టమైన






నిఘా, నిశితమైన తనిఖీ వ్యవస్థలను ఏర్పాటు చేసామని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి తెలిపారు. కాకినాడ యాంకరేజ్ పోర్టు నుంచి విదేశాలకు పీడిఎస్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్నారనే సమాచారంతో బుధవారం యాంకరేజి పోర్ట్ లో స్టెల్లా ఎల్ నౌకలో లోడింగ్ జరుగుతున్న బియ్యాన్ని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయన రెవెన్యూ, మెరైన్ పోలీస్, టెక్నికల్ అధికారులు, పోర్ట్ సిబ్బందితో కలిసి తీరంలోని రాష్ట్ర ప్రత్యేక రక్షణ దళం కార్యాలయం నుంచి సముద్రంలో లంగరు వేసిన ఈ షిప్పు వద్దకు చేరుకుని తనిఖీలు చేశారు. నౌకలో అప్పటికే లోడ్ చేసిన బియ్యం నమూనాలను సేకరించి సిబ్బందిని లోడ్ చేస్తున్న బియ్యం గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన యాంకరేజ్ పోర్టుకు చేరుకుని తనిఖీ వివరాలను మీడియా ప్రతినిధులకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాకినాడ యాంకరేజ్ పోర్టు నుంచి విదేశాలకు అక్రమంగా బియ్యాన్ని తరలిస్తున్నారనే సమాచారంతో రెవెన్యూ, మెరైన్ పోలీస్, టెక్నాల్ అధికారులు, పోర్ట్ సిబ్బందితో కలిసి సముద్రంలో బియ్యం లోడింగ్ జరుగుతున్న స్టెల్లా ఎల్ షిప్పును ఆకస్మికంగా తనిఖీ చేసి నమూనాలు సేకరించడం జరిగిందన్నారు. నౌక లోని 5 హేచస్స్ లో 52 వేల టన్నుల లోడింగ్ సామర్థ్యంగాను 38 వేల టన్నులు అప్పటికే లోడింగ్ జరిగిందన్నారు. దీనిలో బాయిల్స్ రైస్ తో పాటు 640 టన్నులు పీడీఎస్ బియ్యం ఉన్నట్లు గుర్తించమన్నారు. ఈ 640 టన్నుల బియ్యం కూడా గతంలో ప్రభుత్వం సీజ్ చేసి బ్యాంక్ గ్యారంటీలు తీసుకుని రిలీజ్ చేసిన స్టాక్ గా గుర్తించినట్లు కలెక్టర్ షాన్ మోహన్ తెలిపారు. కాకినాడ పోర్ట్ నుండి పీడిఎస్ బియ్యం అక్రమ తరలింపు నిరోధానికి నిరంతరం పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసామని అనుమానిత కార్యకలాపాలపై తనిఖీలు కొనసాగుతాయని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు.ఈ తనిఖీలో జిల్లా కలెక్టర్ వెంట కాకినాడ ఆర్డీవో ఎస్ మల్లి బాబు, పోర్టు సీఐ పీ.సునీల్ కుమార్, ఏపీ ఎస్పీఎఫ్ అధికారి ఓ.శ్రీధర్, పోర్టు కన్జర్వేటర్ వీరబాబు, టెక్నికల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఓవెల్ 18 స్కూల్ విద్యార్థులు యన్ సి సి కి ఎంపిక

**కొడవలూరు నవంబర్ 27 సూర్య న్యూస్** కొడవలూరు మండలం నార్త్ రాజుపాలెం బుచ్చి క్రాస్ రోడ్డు లోని ఓవెల్ 18 సి . బి.ఎస్ . ఇ పాఠశాలలో ఎనిమిది తొమ్మిది తరగతులు





చదువుతున్న 25 మంది విద్యార్థినీ విద్యార్థులు యన్. సి.సి కి ఎంపికైనట్లు కళాశాల వి .వంశీకృష్ణ తెలిపారు. యన్ .సి.సి అధికారులు మంగళవారం పాఠశాలలో క్యాంపు నిర్వహించి విద్యార్థులను ఎంపీ చేశారన్నారు. ఎంపికైన అభ్యర్థులకు ఆయన అభినందనలు తెలియజేశారు. అర్హత సాధించిన అభ్యర్థులకు పాఠశాల డైరెక్టర్ ఆర్ .వేణు, సి ఈ ఓ ప్రమీల, జీ ఎం మహాదేవ్, డి. జి. ఎం.శ్రీనివాసులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ జనార్ధన్ ఏజీఎం సునీల్ ఇంచార్జ్ ఆంజనేయులు బోధన బోధ నేతల సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమ ఎర్రచందనం అమ్మకాలపై చర్యలు చేపట్టండి



**ఏపీ స్టేట్ బ్యూరో నవంబర్ 27సూర్య న్యూస్** ఎర్ర చందనం అమ్మకాలు, ఎగుమతికి సింగిల్ విండో విధానం మేలని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ అటవీ శాఖ సింగిల్ విండోకు కస్టోడియన్‌గా ఉంటుందని తెలిపారు. ఈ మేరకు కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి భూపేంద్ర యాదవ్‌ని కోరారు. ఎర్రచందనం అమ్మకాలు, ఎగుమతుల ప్రక్రియను సింగల్ విండో విధానానికి మార్చాలని, దీని ద్వారా అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించే 'ఈ %-% వేలం'లో మెరుగైన ఫలితాలు వస్తాయని అన్నారు. దేశ రాజధాని ఢిల్లీలో పర్యటిస్తున్న పవన్ కల్యాణ్ బుధవారం ఉదయం భూపేంద్ర యాదవ్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎర్రచందనం రక్షణ, స్మగ్లింగ్ నిరోధం, దుంగల అమ్మకం విషయంలో అనుసరిస్తున్న విధానాల మీద కేంద్ర మంత్రితో చర్చించారు.కేంద్ర మంత్రి దృష్టికి ఈ విషయాలను పవన్ కల్యాణ్ తీసుకువచ్చారు.

## ట్రాక్టర్ యజమానుల పై రాయల్టీలు, పెనాల్టీలు ఆపాలి....
# ట్రాక్టర్ యజమానులు మరియు హమాలీల సంఘం

**అమిగోసు మినరల్స్ సంస్థ చెల్లించాల్సిన 150 కోట్లను వెంటనే చెల్లించాలి**

**బుక్కరాయసముద్రం నవంబర్ 27 సూర్య న్యూస్** మండలంలోని ట్రాక్టర్ యాజమానుల మరియు హమాలీల సంఘం ఆధ్వర్యంలో మండల తాసిల్దార్ కి అమిగొస్ మినరల్స్ మైనింగ్ శాఖ రాయల్టీలు, పెనాల్టీల పేరుతో చేస్తున్న వేధింపులు ఆపాలి మెమొరం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఓ నల్లప్ప మండల కార్యదర్శి కుల్లాయప్ప ట్రాక్టర్ యాజమాన్యాల సంఘం నాయకులు అన్నిరి నారాయణస్వామి సత్యనారాయణ సిగిలిపల్లి నరసింహులు చింతకాయ మంద వేణు గోపాల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనంతపూర్ జిల్లా బుక్కరాయసముద్రం మండలం లో దాదాపు 100కు పైగా ట్రాక్టర్లు యజమానులుగా ఉన్నారని కానీ వీరికి ఏ ప్రభుత్వాల సహకారం లేకపోయినప్పటికీ లక్షల రూపాయలు అప్పులు చేసి పెట్టుబడి పెట్టి ట్రాక్టర్లు కొని హమాలీలను పెట్టుకుని తమ జీవనం కోసమే కాకుండా జిల్లా అభివృద్ధిలో భాగంగా పనిచేస్తున్నారని వీటి ద్వారా రాళ్లు కంకర ఇసుక మట్టిని తవ్వుకొని అనంతపురం నగరానికి రవాణా చేస్తూ దాదాపుగా 500 కుటుంబాలకు ఈ వాహనాలపై ఆధారపడ్డారు అదే విధంగా వీరంతా ఎస్సీ ఎస్టీ బిసి ఇతర సామాజిక తరగతులకు చెందినవారు ఎవరికి ఉద్యోగాలు ఇతర ఉపాధి లేకపోవడంతో ట్రాక్టర్లు దారా ఉపాధి పొందుతున్నారు గత ప్రభుత్వంలో అమిగోస్ సంస్థ రాష్ట్ర వ్యాప్తంగా భూగర్భ, గనుల శాఖ ఒప్పందం చేసుకొని ట్రాక్టర్ యజమానులపై వేధించడం,దాడులు చేయడం మొదలైందన్నార మరియు కష్టపడుతున్న ట్రాక్టర్ యాజమాన్యాలపై జరిమానాలు వేధించడం దాడులు చేయడం జరుగుతుందన్నారు అమిగోస్



మినరల్స్ సంస్థ అక్రమ మైనింగ్, అక్రమంగా వసూలు దందా చేయడం పెరిగింది అమిగోస్ మినరల్స్ సంస్థ ఒక్క అనంతపురం జిల్లా నుండి 2023 ఏప్రిల్ నుండి 2024 ఆగస్ట్ వరకు మైనింగ్ శాఖకు 150.12 కోట్ల రూపాయల బకాయిలు చెల్లించాల్సి ఉంది. ప్రతి నెల 11 కోట్ల రూపాయలు కట్టకుండా ప్రభుత్వానికి ఆదాయాన్ని చూపకుండా గండి కొట్టి దోచుకుంది మరో వైపున ట్రాక్టర్ల యజమానులపై తీవ్రమైన దాడి చేస్తూ వేల రూపాయలను పెనాల్టీలు వసూలు చేసిందని తెలిపారు వీటన్నిటికీ ముందుండి నడుపుతున్న మైనింగ్ అధికారులు అమ్మిగోసు మినరల్స్ సంస్థ నుండి తీసుకున్న ప్యాకేజీలు వల్ల జరిగిందని కనపడుతున్నది అలాగే అమిగోస్ మినరల్స్ సంస్థ రాష్ట్ర ప్రభుత్వం తో కుదుర్చుకున్న ఒప్పందము మార్చి 2025 వరకు ఉన్నప్పటికి అనుమతి లేని ఏఎంఆర్ సంస్థ కు అప్పజెప్పి అమిగోస్ సంస్థ పేరుతో కొనసాగిస్తున్నారు ఇటీవల ప్రభుత్వం మారిన ట్రాక్టర్ యజమానులు మరియు హమాలీలపై వేధింపులు తప్పలేదు ట్రాక్టర్ యజమానులు, హమాలీల జీవితాలతో చెలగాటం ఆడుతున్నది. ఇప్పటికైనా అమిగోస్ మినరల్స్ సంస్థ కట్టాల్సిన బకాయి 150.12 కోట్ల రూపాయలను వెంటనే చెల్లించాలని, అమిగోస్ మినరల్స్ సంస్థ నుండి ప్యాకేజీలు తీసుకొని ట్రాక్టర్ యజమానులు హమాలీలపై దాడి చేస్తున్న మైనింగ్ అధికారులకు పై చర్యలు తీసుకోవాలని, బుక్కరాయసముద్రం మండలం లోని ట్రాక్టర్ల ద్వారా మట్టి,ఇసుక, రాళ్లు అనంతపురం నగరానికి రవాణా చేస్తున్న ట్రాక్టర్ యజమానులకు ఎలాంటి రాయల్టీ, పెనాల్టీలు వేయకుండా ఉచితంగా రవాణా చేసుకోవడానికి అనుమతివ్వాలని పాలకులు చొరవ తీసుకొని మైనింగ్ అధికారులతో చర్చించి నియోజకవర్గంలోని ఏ ఒక్క ట్రాక్టర్లు యజమానులను హమాలీలను వేధించకుండా పెనాల్టీలు వేయకుండా ఉచితంగా రవాణా చేసుకునే వీలు కల్పించడానికి చొరవ చూపాలని బుక్కరాయసముద్రం మండల ట్రాక్టర్ యజమానులు మరియు హమాలీల సంఘం కోరుతున్నది తెలిపారు.

## పంటల బీమా ప్రీమియం రాష్ట్ర ప్రభుత్వమే
# భరించాలి-రైతు సంఘం

**రాయదుర్గం నవంబర్ 27 సూర్య న్యూస్** రబీ పంటల బీమా ప్రీమియం రాష్ట్ర ప్రభుత్వమే భరించాలని, బీమా ప్రీమియం పేరుతో రైతులపై భారం వేయవద్దని ఆంధ్రప్రదేశ్ రైతు




సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బిహెచ్ రాయుడు పేర్కొన్నారు, బుధవారం రాయదుర్గం పట్టణంలో రైతు సంఘం నాయకులతో కలిసి పత్రిక పాత్రికేయుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బిహెచ్ రాయుడు మాట్లాడుతూ, రబీ పంటల బీమా ప్రీమియం రైతులే చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం వలన సన్న,చిన్న రైతులు, పేద రైతులు,కౌలు రైతులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందని. గత ప్రభుత్వం ఉచిత పంటల బీమా పథకం అమలు చేసి, రాష్ట్ర ప్రభుత్వమే ప్రీమియం చెల్లించిందని గుర్తు చేశారు. అదే తరహాలో బీమా ప్రీమియం ప్రస్తుత రబీ పంట కాలంలో కూడా ప్రీమియం చెల్లించాలని కోరుతున్నారని, రైతులు కష్టపడి పండించిన పంటలకు కనీస మద్దతుధరలు రాక నష్టపోతున్న ఈ తరుణంలో రైతులను అన్ని విధాలా ప్రభుత్వం ఆదుకోవాల్సి ఉందన్నారు. ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు పంటల బీమా పథకం అప్పగించడం వలన బీమా ప్రీమియం పేరుతో కంపెనీలు లాభాలు గడిస్తున్నాయని, రైతులకు మాత్రం బీమా పరిహారాలు అందడం లేదన్నారు. అందుకు సమగ్ర పంటల బీమా పథకం తీసుకువచ్చి ప్రభుత్వమే ఇన్సూరెన్స్ కంపెనీ నడిపి బీమా పరిహారాలు రైతులకు అందించేలా చర్యలు చేపట్టాలని కోరారు. అన్ని పంటలకు పంటల బీమా పథకం అమలు జరిగేలా సమగ్ర పంటల బీమా పథకం తీసుకురావాలని, పెట్టుబడి పెట్టి నష్టపోతున్న కౌలు రైతులకే పంటల బీమా పరిహారాలు అందించాలనీ, పప్పుశనగ పంటకు 450 విలేజ్ గ్రామం యూనిట్ గా తీసుకోవడం జరిగినదని. వరికి 315 మొక్కజొన్నకు 525 వేరుశెనగకు 480 గా పంటలకు మండల యూనిట్ గా తీసుకోవడం జరిగిందని ,టమోటా కు 1600 రూపాయలు వెదర్ బేస్ కి జిల్లా యూనిట్ గా తీసుకోవడం జరిగిందని. ఏఐసి ఆఫ్ ఇండియా వెదర్ బేసిగాఫీచర్ జనరల్ ఇన్సూరెన్స్ ఇల్డ్ బేసిగ్గా తీసుకొవడం జరిగినదని అనంతపురం జిల్లా పంటలకు ప్రకటించడం జరిగిందని. కావున ఇవి వరి పంటకు 30-12-2024 చివరి తారీకు, మిగతా పంటలకు 15 -12-2024 తేదీ వరకు ప్రకటించడం వల్ల రైతులకు ఈ విధమైన ఇన్సూరెన్స్ పూర్తి నష్టదాయకమని ఆంధ్రప్రదేశ్ సంఘం రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేస్తున్నది. కావున ప్రభుత్వ స్పందించి పంటల బీమా ప్రీమియంను పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించి రైతులను అన్ని విధాలుగా ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్ చేస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బి మల్లికార్జున, రైతు సంఘం నాయకులు కృష్ణ నాయక్, తిప్పే స్వామి, రమేష్, మధు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు వర్షాలు తరువాత నాట్లు వేసుకోవాలి

**వ్యవసాయ అధికారిని సిహెచ్ ఎస్ లక్ష్మి**





**కొడవలూరు నవంబర్ 27 సూర్య న్యూస్ :** రైతులు తుఫాన్ హెచ్చరిక నేపథ్యంలో వర్షాలు తరువాత నాట్లు వేసుకోవాలని వ్యవసాయ అధికారిని సి . హెచ్ .ఎస్. లక్ష్మి చెప్పారు. ఆమె బుధవారం నాడు కొడవలూరు మండలంలోని దామేగుంట ,తలమంచి, గుండాలమ్మ పాలెం గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. రైతులకు వరిలో కలుపు నివారణ కు ఉపయోగించే మందుల గురించి తెలియజేశారు.వరి సాగు లో దుక్కి లో వేసుకోవాల్సిన ఎరువుల వివరాలు గురించి తెలియజేశారు. మేలైన సాగు యాజమాన్య పద్ధతులను రైతులు పాటించడంతో ఖర్చు తగ్గించుకోవడమే కాక దిగుబడులు పెంచుకోవాలని సూచించారు. అయితే నీటిని వెంటనే కాలువ ద్వారా నారుమడి నుంచి మరియు వరి పొలాల నుంచి తీసివేయాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ విస్తరణ అధికారి పి .వెంకట్రావు, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ బి లిఖిత ,యన్. ప్రసాద్ కె. విష్ణు ప్రియ , జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, వెటర్నరీ విలేజ్ అసిస్టెంట్ వెంకయ్య, జెడ్ బి ఎన్ ఎఫ్ స్టాఫ్ రాంప్రసాద్ ,అనూష పాల్గొన్నారు.

## అక్రమ మద్యం బాటిల్లు పట్టివేత

**దుత్తలూరు నవంబర్ 27 సూర్య న్యూస్** దుత్తలూరు మండల కేంద్రమైన దుత్తలూరు సెంటర్ లోని ఎన్ హెచ్ 565 జాతీయ రహదారిపై అక్రమ మద్యం బాటిళ్లు తరలిస్తున్నారన్న





సమాచారంతో దుత్తలూరు మండల ఎస్సై పి ఆదిలక్ష్మి సంఘటన స్థలానికి చేరుకొని అక్రమంగా మద్యం తరలిస్తున్న వ్యక్తి నుంచి 40 మద్యం బాటిల్లను బుధవారం స్వాధీనం పరుచుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మండలంలో ఎక్కడైనా అక్రమ మద్యం అమ్మినా లేక తరలించినా కఠిన చర్యలు ఉంటాయని అలాగే అక్రమ బెల్ట్ షాపులు నిర్వహించినా తగు చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

# మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి







**యాడికి నవంబర్ 27 సూర్య న్యూస్** తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి బుధవారం యాడికి మండలంలో విస్తృతంగా పర్యటించారు.ముందుగా నల్ల రాళ్ల తిమ్మాపురం గ్రామంలో పర్యటించి తాగునీటి సమస్య డ్రైనేజీ సమస్యలు రాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.స్థానికులతో గ్రామ సమస్యలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం యాడికి మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో ఉన్న నీటి సంపులను పరిశీలించి, అధికారులతో, వాటర్ మాన్ లతో తాగునీటి సరఫరా అయ్యే విధానాన్ని అడిగి తెలుసుకున్నారు.వచ్చే వేసవిలో తాగునీటి ఎద్దడి రాకుండా పైప్ లైన్లను జనవరిలోపు సరిచేసి ఉంచాలన్నారు.భైరవ కొండపై ఉన్న ట్యాంకులను పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు.హాస్పిటల్ కాలనీ చెన్నకేశవ స్వామి కాలనీ, చౌడేశ్వరి కాలనీలో డ్రైనేజీ సమస్య అధికంగా ఉండడంతో ఆయా కాలనీలో కలియతిరిగి డ్రైనేజీ సమస్యలను అడిగి తెలుసుకున్నారు.యాడికి మండల కేంద్రంలో డ్రైనేజీ సమస్య నీటి సమస్య లేకుండా మూడు నెలలలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలించి అపరిశుభ్రంగా ఉండడంతో డాక్టర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. వారం రోజుల్లో ఆసుపత్రి అంతా శుభ్రపరచి శుభ్రంగా ఉంచాలన్నారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ప్రతాపరెడ్డి, ఎం.పి.డి.ఓ వీర్రాజు, ఆఆర్ బ్ల్యూఎస్ డీఈ రాంగోపాల్ రెడ్డి, జేఈ దేవ, సచివాలయ సిబ్బంది, మండల నాయకులు కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, మాజీ ఎంపీటీసీ దడియాల ఆది, పట్టణ అధ్యక్షులు ఆదినారాయణ, రాజశేఖర్ నాయుడు, రామచంద్రారెడ్డి, సుభాన్, చంద్ర, బొట్టు శేఖర్, మధురాజు, కోడూరు నీలకంఠేశ్వర్ రెడ్డి. నారాయణస్వామి, రవికుమార్ రెడ్డి, వసంతం ఉదయ్. చలమారెడ్డి, త్రినాథ్ రెడ్డి, విజయ్, నరసింహ చౌదరి, తదితర యాడికి మండల టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సూర్య
గురువారం 28 నవంబర్, 2024

### బోగోలు మండలం జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ వద్ద

# కసురుగా ఉన్న కడలి

**కావలి నవంబర్ 27 సూర్య న్యూస్** పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా బోగోలు మండలం జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ వద్ద అల్పపీడనం ప్రభావంతో సముద్రంలో అలలు





ఎగసిపడుతున్నాయి. సముద్రంలో చేపల వేటకు చెన్నై నుంచి వచ్చిన బోట్లు దాదాపు 45 కు పైగా ఫిషింగ్ హార్బర్ బెర్త్ లకు చేరుకున్నాయి. సాయంత్రం అలల తీవ్రత మరింత ఎక్కువై సముద్ర పోటు పెరిగింది. బంగాళాఖతం లో ఏర్పాటినా అల్పపీడనం ప్రభావంతో గత మూడు రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు నెల్లూరు జిల్లాలో కొన్నిచోట్ల వర్షం కురుస్తున్న నేపథ్యంలో సముద్రంలో అలలు తాకిడి కూడా పెరుగుతూ వచ్చింది ఈ క్రమంలో ప్రభావం అల్పపీడనం తుఫాన్ గా మారే అవకాశం ఉందన్న అధికారులు హెచ్చరికతో అధికారులు అప్రమత్తమయ్యారు. మత్స్యకారులు వేటకు వెళ్లరాదని ఆదేశాలు జారీ చేశారు. అలాగే తుఫాను ఎదుర్కొనేందుకు అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండడం తీరప్రాంతాల లో ముందస్తు హెచ్చరికలు జారీ చేస్తున్నారు అధికారులు. ఇప్పటికే వాతావరణంలో మార్పు రావడం మరికొన్ని ప్రాంతాల్లో చలి పెరగడం మరి కొన్ని ప్రాంతాలలో తుఫాన్ ప్రభావంతో వర్షాలు కురుస్తున్నాయి. విపత్తు ఏదైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నట్లు అధికారులు వెల్లడించారు.

## బాల్య వివాహ విముక్త్ కోసం అందరూ కృషి చెయ్యాలి

**18 సం.ల లోపు అమ్మాయిలకు, 21సం.లు దాటని అబ్బాయిలకు పెళ్లి చెయ్యడం చట్టవిరుద్ధం**

**చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు సహకరించిన వారికి 2 సం.లు జైలు శిక్ష, లక్ష రూపాయలు జరిమానా**

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు నవంబరు 27 సూర్య న్యూస్** బాల్య వివాహ విముక్త్ భారత్ కోసం ప్రతి ఒక్కరూ సమిష్టిగా కృషి చెయ్యాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు.



బుధవారం కలెక్టరేట్ క్యాంపు కార్యాలయంలో బాల్య వివాహ విముక్త్ భారత్ కు సంబంధించిన పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బాల్య వివాహ విముక్త్ భారత్ కోసం ప్రతి ఒక్కరూ సమిష్టిగా కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. 18 సం.లు లోపు అమ్మాయిలకు, 21 సం.లు లోపు అబ్బాయిలకు పెళ్లి చెయ్యడం చట్ట చట్టవిరుద్ధమన్నారు. అందుకు ముఖ్యంగా గ్రామాల్లో పెద్ద ఎత్తున ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అదే విధంగా ఇలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు సహకరించిన వారికి రెండు సంవత్సరాలు జైలు శిక్షతో పాటు లక్ష రూపాయలు జరిమానా విధించడం జరుగుతుందన్నారు.కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, ఐసిడిఎస్ పిడి వెంకటలక్ష్మమ్మ, డిసిపిఓ శారద, ఆర్గనైజర్ లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామంలో ఐకమత్యంతో

# కలిసి మెలిసి జీవించండి

**ఆలూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటచలపతి...రామదుర్గంలో పల్లెనిద్ర**

**రాయలసీమ కోఆర్డినేటర్ నవంబర్ 27 సూర్య న్యూస్** గ్రామంలో సోదరబావంతో గ్రామస్తులు కలిసిమెలిసి జీవించాలని ఆలూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకట చలపతి



పేర్కొన్నారు. బుధవారం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, చిప్పగిరి ఎస్సై సతీష్ కుమార్ ఆధ్వర్యంలో, రామదుర్గం గ్రామంలో పల్లెనిద్ర కార్యక్రమం గ్రామస్తులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ వెంకట చలపతి, ఎస్సై సతీష్ కుమార్ మాట్లాడుతూ, నేరాల నియంత్రణలో భాగంగా, సైబర్ క్రైమ్, వాటిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అవగాహన కల్పించారు. అలాగే గ్రామంలో మట్కా పేకాట అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించకూడదని సూచించారు. చట్టవిరుద్ధ కార్యక్రమాలు నిర్వహించి ప్రశాంత జీవితానికి బంగం కలిగిస్తే ఎంతటి వారనైనా సహించేది లేదని పేర్కొన్నారు. గ్రామంలో శాంతిభద్రతలు విఘాతం కలగకుండా ఉండేందుకు ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలన్నారు. నేరాల నియంత్రణే భాగంగా పోలీసులు ప్రతినిత్యం విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించకూడదని తెలిపారు. అనంతరం గ్రామస్తులతో కలిసి పోలీసులు పల్లె నిద్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిప్పగిరి పోలీసులు కృష్ణ సాగర్, ఖాదర్బాషా, రామోజీ, తోపాటు, గ్రామస్తులు, తమ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు

## నెలవారి నేర సమీక్షా సమావేశం నిర్వహించిన

# తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి.నరసింహ

**రౌడీ షీటర్లు మరియు పాత ముద్దాయిల పై ప్రత్యేక నిఘా ఉంచాలి**

**ప్రాపర్టీ కేసుల నియంత్రణలో ప్రత్యేక చొరవ చూపాలి**

**రాజమహేంద్రవరం (సిటీ) నవంబర్ 27సూర్య న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా పోలీస్ కార్యాలయంలో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ జిల్లా పోలీస్




అధికారులకు నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించినారు. ఈ నెలవారీ నేర సమీక్షా సమావేశం లో అధికారులకు ఈ క్రింది సూచనలు ఇచ్చినారు. బహిరంగ మద్యపానం, డ్రంక్ అండ్ డ్రైవ్ పై ముమ్మరంగా తనిఖీలు చేపట్టి కేసులు నమోదు చేయాలి. విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా రిఫ్ రాఫ్ డ్రైవింగ్, రాష్ డ్రైవింగ్, మైనర్ డ్రైవింగ్ వంటి వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టాలి పోలీస్ శాఖ పట్ల ప్రజల్లో విశ్వసనీయత పెంపొందేలా ప్రతి ఒక్కరు విధులు నిర్వర్తించాలి. పోలీస్ అధికారులు, సిబ్బంది ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని ఆదేశించారు. డయల్ 112 కు వచ్చే కాల్స్ కు తక్షణమే స్పందించి, వెను వెంటనే నేర స్థలానికి చేరుకొని సమస్యను పరిష్కరించాలి. నాటు సారా, గంజాయి రవాణా, విక్రయాలపై ప్రత్యేక దృష్టి సారించి దాడులు చేయాలని ఆదేశించారు.జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించి ఆయా ప్రాంతాలలోని ప్రజల నుండి సమాచారం తీసుకుని దాడులు నిర్వహించాలని ఆదేశించారు. మిస్సింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి అత్యధిక ప్రాధాన్యతతో ఆచూకీ కనుగొని వారి కుటుంబ సభ్యుల చెంతకు చేర్చేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌తో...

# ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ భేటీ

**కాకినాడ బ్యూరో/ పిఠాపురం నవంబర్ 27 సూర్య న్యూస్** పవన్ కళ్యాణ్ తో పాటుగా జనసేన పార్లమెంటు సభ్యులు తంగెళ్ల ఉదయ శ్రీనివాస్ మరియు బాలసౌరి పిఠాపురం మున్సిపాలిటీ పరిధిలో సామర్లకోట, ఉప్పాడ రోడ్డులో రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం అవసరం ఉందని సత్వరమే ఈ ఆర్వోబీని మంజూరు చేయాలని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఢిల్లీలో అశ్విని వైష్ణవ్ తో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ పలు రైల్వే ప్రాజెక్టులు ప్రజల అవసరాల గురించి చర్చించారు. పిఠాపురం పట్టణ పరిధిలోని వి -వి సెక్షన్‌లో సామర్లకోట-ఉప్పాడ రోడ్డులో రైల్వే కి.మీ 640/30-32 వద్ద లెవెల్ క్రాసింగ్ నంబర్ 431కి బదులుగా ఆర్ఓబీ అవసరమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం గుర్తించింది. నిరంతరంగా ఉండే ట్రాఫిక్ రద్దీని పరిష్కరించడానికి ఆ ప్రాంతంలో రోడ్ కనెక్టివిటీని మెరుగుపరచడానికి ఈ మౌలిక సదుపాయాల కల్పన చాలా అవసరం ఈ ప్రాజెక్టును ప్రధానమంత్రి 'గతి శక్తి' కార్యక్రమం ద్వారా మంజూరు చేయాలని కోరారు. అదే విధంగా పిఠాపురంలోని శ్రీపాద వల్లభ స్వామి






దేవాలయానికి విచ్చేసే భక్తుల సౌకర్యార్థం నాలుగు ముఖ్యమైన రైళ్ళకు పిఠాపురం రైల్వే స్టేషన్లో హాల్ట్ మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. నాందేడ్ - సంబల్పూర్ నాగావళి ఎక్స్ ప్రెస్, నాందేడ్ - విశాఖపట్నం సూపర్ ఫాస్ట్ ఎక్స్ ప్రెస్, విశాఖపట్నం- సాయి నగర్ షిర్డీ ఎక్స్ ప్రెస్, ఏపీ ఎక్స్ ప్రెస్ (విశాఖపట్నం - న్యూఢిల్లీ)కి పిఠాపురంలో హాల్ట్ అవసరమని తెలిపారు. ఈ సందర్భంగా లాతూరు ప్రజలు చేసిన విన్నపాన్ని రైల్వే శాఖ మంత్రి ముందు ఉంచారు. లాతూరు నుంచి తిరుపతికి రైలు ఏర్పాటు చేయాలని కోరిన విషయాన్ని తెలుపుతూ ఈ ప్రతిపాదనపై పరిశీలన చేయాలని కోరారు.

## లోక్ సభ మొదటి స్పీకర్ మౌలలంకర్ జయంతి

**రాగోలపల్లి నవంబర్ 27 సూర్య న్యూస్** మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల రాగోలపల్లిలో బుధవారం భారత దేశ లోక్ సభ మొదటి స్పీకర్ మౌలలంకర్ జయంతి



నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు దున్నా దుర్గారావు తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు మౌలలంకర్ చిత్ర పటం వద్ద నివాళులు అర్పించారు. ప్రధానోపాధ్యాయులు దున్నా దుర్గారావు మౌలలంకర్ గురించి వివరిస్తూ మౌలలంకర్ స్వతంత్ర భారత దేశపు మొట్ట మొదటి లోక్ సభ స్పీకర్. ఈయన పూర్తి పేరు గణేష్ వాసు దేవ మౌలలంకర్.ఈయన 1888 నవంబర్ 27న గుజరాత్ లోని బరోడాలో జన్మించారు. న్యాయశాస్త్ర పట్టా పొంది న్యాయవాద వృత్తిలో ప్రవేశించారు. అలహాబాద్ మున్సిపాలిటీకి ఎన్నికై సేవలందించారు. జాతీయోద్యమంలో ప్రవేశించి ఉప్పు సత్యాగ్రహం, సహాయ నిరాకరణోద్యమంలో పాల్గొన్నారు. బొంబాయి శాసన సభకు ఎన్నుకోబడి బొంబాయి శాసన సభకు స్పీకర్ గా పనిచేశారు. 1947 నవంబర్ 17న భారత పార్లమెంటుకు స్పీకర్ గా ఎన్నికయ్యారు. సాధారణ ఎన్నికల అనంతరం లోక్ సభకు తొలి స్పీకర్ గా ఎన్నికయ్యారు. పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో చట్టాలు సభలో రూపొందించబడాలి గానీ ప్రభుత్వ ఉత్తర్వుల రూపంలో తయారు కాకూడదని వాదించారు. సభను నిష్పక్షపాతంగా నిర్వహించి పదవికి వన్నె తెచ్చారు.విద్యార్థులు కూడా భారత స్వాతంత్ర్య సంగ్రామాన్ని తెలుసుకొని దేశ అభివృద్ధి పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. లోక్ సభకు తొలి స్పీకర్ గా పనిచేసి లోక్ సభ పితగా పేరు పొందారు. 1956 ఫిబ్రవరి 27న గుండె పోటుతో మరణించారు. ఉద్యార్థులు కూడా పెరిగి పెద్దయ్యాక భారత పార్లమెంటరీ విధానాన్ని బాగా తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా కుమారి, మధ్యాహ్న భోజన కార్మికురాలు వరలక్ష్మీ ఉన్నారు.

## తప్పుడు ఆరోపణలు చేస్తే.. తాటతీస్తా.. ఓబులాపురం

**ఉదయగిరి నవంబర్27 సూర్య న్యూస్** నియోజకవర్గంలోని వరికుంటపాడు మండలం రామాపురం గ్రామంలో నెల్లూరు పార్లమెంట్ క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు రెవరెండ్ డాక్టర్



బిషప్ ఓబులాపురం దేవ ప్రసన్న తన సొంత నివాసంలో తెలుగుదేశం పార్టీ సభ్యులతో కలిసి బుధవారం మీడియాతో మాట్లాడుతూ ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ పర్సనల్ అసిస్టెంట్ ( పిఎ) పై చేసిన తప్పుడు ఆరోపణలు చేస్తే తాట తీస్తా అని హెచ్చరించారు.ఇకమీదట పార్టీ కార్యాలయం పై సిబ్బంది పై తప్పుడు ఆరోపణలు చేస్తే వారికి తగిన మూల్యం చెల్లించాల్సి ఉంటుందన్నారు. తాజాగా ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ పర్సనల్ అసిస్టెంట్ పై వచ్చినటువంటి ఆరోపణలు తెలుగుదేశం పార్టీ లో ఉంటూ, పార్టీ కార్యకర్తలు చేత ఆరోపణలు చేస్తున్న వ్యక్తి,ఆ స్క్రిప్ట్ తయారు చేసిన వ్యక్తిని త్వరలో నియోజకవర్గ ప్రజలకు తెలియజేస్తూ , ఆ లెటర్ ను పార్టీ కార్యాలయానికి పంపిన వారు కూడా తెలుసు అన్నారు. వారు తప్పుడు ఆరోపణ చేసి, ప్రతిపక్షానికి కొమ్ము కాస్తున్న, వారు ప్రతిపక్షముతో అడుగులో అడుగు వేస్తున్న శాసనసభ్యులు ఎందుకు మౌనం వహిస్తున్నారో వారి ఆత్మకు తెలుసు అన్నారు. తెలుగుదేశం పార్టీ నియమ నిబంధనలకు లోబడి, పార్టీ, ప్రాంతము, కులము, మతము చూడకుండా, ఏ పార్టీ వారైనా మన నియోజకవర్గ వ్యక్తే అని భావించి ప్రతి సమస్యను క్షుణంగా పరిశీలించి సామరస్యంగా పరిష్కరిస్తున్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఉదయగిరి నియోజకవర్గానికి ఒక కోహినూరు వజ్రంతో సమానమన్నారు. ఉదయగిరి నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా, పార్టీ కట్టుబాట్లకు అతీతంగా పనిచేస్తూ ఉదయగిరి నియోజకవర్గ అభివృద్ధి కొరకే పాటుపడుతున్న వ్యక్తి మన ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అన్నారు. ఎవరు ఎన్ని తప్పుడు ఆరోపణలు చేసిన ఒకవేళ ఆయన మౌనంగా ఉన్న తెలుగుదేశం పార్టీ సభ్యులు కానీ ఉన్నతమైన క్యాడర్లో ఉన్న ఏ ఒక్కరు మౌనంగా ఉండే ప్రసక్తి లేదన్నారు. పార్టీ విజయం కోసం కష్టపడిన వారిపై తప్పుడు ఆరోపణ చేస్తే వారి తాట తీస్తామని ఆయన హెచ్చరించారు.


### ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగుల నమ్మకాన్ని పెంచే విధంగా


# మెరుగైన వైద్య సేవలు

**ప్రభుత్వాసుపత్రుల్లో వైద్య పరికరాలు కండిషన్లో ఉంచుకోవాలి**

**లక్ష్యసాధనలో వెనుకబడి ఉన్న పీహెచ్సీలకు షోకాజ్ నోటీసులు ఇవ్వండి:జిల్లా కలెక్టరు పి. ప్రశాంతి**

**రాజమహేంద్రవరం (సిటీ) నవంబర్ 27 సూర్య న్యూస్:** జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, జిల్లాలో ప్రభుత్వ హాస్పిటల్స్ సూపరింటెండెట్స్ తో నిర్వహించిన సమీక్ష సమావేశానికి






జిల్లా కలెక్టరు పి. ప్ర శాంతి అధ్యక్షతన జరిగింది. ఈ సంద ర్భంగా జిల్లాలో ప్రభుత్వ హాస్పటల్స్ పని తీరు, భవన నిర్మాణాలు, సదరన్ సర్టి ఫికెట్లు జారీ, ఎఫ్ ఆర్ యస్ అటెండెన్స్, తదితర 12 అంశాలపై మండలాలు వారీగా సమీక్షించారు. అనంతరం మాట్లాడుతూ వైద్య అధికారులతో కలెక్టర్ పి.ప్రశాంతి సమీక్షిస్తూ లక్ష్యసాధనలో వెనుకబడి ఉన్న ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలను గుర్తించి వారికి షో కజ్ నోటీసులు ఇవ్వాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఆదేశించారు. నిరుపేదలు,మధ్యతరగతి కుటుంబాలు ఆర్థికంగా, సంతోషంగా జీవించాలని రాష్ట్ర ప్రభుత్వం విద్యా, వైద్యానికి అత్యంత ప్రాధాన్యతను ఇస్తుందన్నారు. ప్రభుత్వ హాస్పిటల్స్ లో స్నేహ పూర్వకమైన వైద్య సేవలు అందించి ప్రజల మన్ననలు పొందాలన్నారు. ప్రాథమిక, ఏరియా, జిల్లా ప్రధాన ఆసుపత్రులలో ఓపి సేవలు, ల్యాబ్ టెస్ట్ లు, ఐ పి సేవలు సామర్థ్యాన్ని పెంచాలన్నారు. ఎన్ సి డి సిడి 3.0 సర్వే ప్రగతి పై సమీక్షించారు. ఆర్ సి హెచ్ పోర్టల్ లో నమోదు అయిన గర్భిణీలు, పిల్లలు సంఖ్య ను మెరుగు పర్చాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.కె. వెంకటేశ్వరరావు, గవర్నమెంట్ హాస్పటల్ సూపరింటెండెంట్ డా.సూర్యప్రభ, డి సి హెచ్ ఎస్ అధికారి డా. పద్మశ్రీరాణి, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డా. ఎన్.వసుంధర వైద్యాధికారులు, ప్రోగ్రాం ఆఫీసర్స్,జిల్లా వైద్యఆరోగ్య శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టిడిపి నేత జన్మదిన వేడుకలు

**గోరంట్ల నవంబర్ 27 సూర్య న్యూస్** మండల తెలుగుదేశం పార్టీ నాయకుడు నిమ్మల యువశేఖర్ జన్మదిన వేడుకలను బుధవారం స్వగృహంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానుల మధ్య ఘనంగా నిర్వహించారు. సత్యపాయి జిల్లా టిడిపి కార్యదర్శి దేవ నరశింహావ్ప, మండల ప్రధాన కార్యదర్శి అశ్వర్థ రెడ్డి, భీమనేని వృషభదేవుడు




తదితరులు గజమాల వేసి, శాలువతో ఘనంగా సత్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికీ తినిపించి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నిమ్మల యువశేఖర్ మాట్లాడుతూ.. తన జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని టిడిపి, జన సేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పెద్ద ఎత్తున తరలి వచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలపడం సంతోషంగా ఉందని వెల్లడించారు. వీరందరికీ ఏమిచ్చినా రుణం తీరదని, తనపై చాటిన అభిమానం ఎనలేదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుబ్బారెడ్డి, శ్రీనివాసులు, పులేరు శ్రీనివాసులు,ఉమర్ ఖాన్, ఫిరోజ్ బాషా, చాందు, భరత్ కుమార్, రాజా, మణిశేఖర్ రెడ్డి, మాజి ఎంపిటిసి మునిస్వామి, రామాంజినేయరెడ్డి, నరశింహులు, రవీంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెదేపా సభ్యత్వాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోండి

**ముఖ్యమంత్రి చంద్రబాబు తోనే గ్రామాభివృద్ధి సాధ్యం - వైకుంఠం శివప్రసాద్,జ్యోతి దంపతులు**

**కర్నూలు బ్యూరో నవంబర్ 27 సూర్య న్యూస్:** రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెదేపా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెదేపా రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్, వైకుంఠం జ్యోతి దంపతులు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం వారు



మీడియాతో మాట్లాడుతూ కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గంలోని కారు మండలాలలో తాము సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ముమ్మరంగా చేపట్టినట్లు పేర్కొన్నారు. అలాగే సభ్యత్వ నమోదు ద్వారా ప్రతి ఒక్కరూ పార్టీ కార్యకలాపాల నందు పాల్గొనటానికి మరియు ఇతర లబ్ధికి అర్హులు అవుతారని వారు పేర్కొన్నారు. అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తోనే రాష్ట్ర అభివృద్ధితో పాటు గ్రామ అభివృద్ధి కూడా సాధ్యమని, గతంలో రాష్ట్ర అభివృద్ధి కుంటుపడిందని, అలాంటి రాష్ట్రానికి చంద్రబాబు సారథ్యంలో అభివృద్ధికి పునాదులు వేయటం ఎంతో గర్వించదగ్గ విషయమని అన్నారు. అంతేకాకుండా సభ్యత్వ నమోదును తమ అభిమానులు నియోజకవర్గంలో ఎంతో కీలకంగా భావిస్తూ, కార్యక్రమాన్ని చేపట్టారని సభ్యత కార్యక్రమంతో తెదేపా కార్యకర్తలు అభిమానులకు దురదృష్టవశాత్తు ఏదైనా ప్రమాదం జరిగితే 5 లక్షల రూపాయలు బీమా ఉంటుందని, అలాగే సహజ మరణానికి సైతం రెండు లక్షల రూపాయలు పార్టీ సహాయ సహకారం అందిస్తోందని, కార్యకర్త మరణిస్తే మట్టి ఖర్చులు ఇతర ఖర్చులకు గాను పదివేల రూపాయల ఆర్థిక సహాయం కూడా పార్టీ చేస్తుందని అన్నారు. కావున కార్యకర్తలు అభిమానులు నాయకులు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఒక బాధ్యతగా చేపట్టి పెద్ద సంఖ్యలో సభ్యత్వాన్ని చేయించాలని వారు కార్యకర్తలు నాయకులకు సూచించారు.

**వైకుంఠం ప్రసాద్,జ్యోతి దంపతులను కలిసిన గుమ్మనూరు నారాయణ..** అనంతపురం జిల్లా గుంతకల్లు నియోజకవర్గం గుత్తి మండల తెదేపాబాధ్యులు గుమ్మనూరు నారాయణ బుధవారం తెదేపా రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి వైకుంఠం ప్రసాద్,జ్యోతి దంపతులను శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం గుమ్మనూరు నారాయణ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీతోనే రాయలసీమ జిల్లాల అభివృద్ధి సాధ్యమని ఎందుకు పార్టీలకతీతంగా రాయలసీమ అభివృద్ధి కోసం అందరూ అడుగులు వేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వైకుంఠం ప్రసాద్ అభిమానులు,తెదేపా కార్యకర్తలు, బిజెపి జనసేన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.